
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

20-4-84
180 పైసలు




ACC. NO.
CL. NO. ....
LANGUAGE ....
DATE:




మీ పళ్ల మీద
చిగుళ్ల పట్టు
సడలనివ్వకండి!
కేవలం ఫోర్‌హెన్స్ మాత్రమే
చిగుళ్లను గట్టి పర్చగల ప్రత్యేక అస్ట్రింజంట్ కల్గివున్నది.
చిగళ్లు గట్టిగా వుంటే
పళ్లు ఎక్కువ కాలం నిలుస్తాయి.
1
2
3
అమెరికాదేశపు ప్రఖ్యాత దంత వైద్యుడు డా. ఆర్.జె.
ఫోర్ హెన్ తాను తయారుచేసిన టూత్‌పేస్టులో ఒక
ప్రత్యేక అస్ట్రింజంట్ చేర్చాడు.
1. ఇది నేరుగా చిగుళ్ల మీద పనిచేసి, వాటిని బిగుతు
చేసే ఒక విశిష్ట పదార్థము.
2. చిగుళ్లను బలపర్చి, పళ్ల మీద వాటికి మంచి పట్టునిస్తుంది.
3. ఇలా మీ పళ్లకు దృఢమైన ఆధారం,
దీర్ఘ ఆయుస్సు ఇస్తుంది.
అస్ట్రింజంట్ కల్గినది.
Forhan's
for the GUMS
The toothpaste created by a dentist
ఫోర్‌హెన్స్ — ఇది పళ్ల డాక్టరు సృష్టించిన టూత్ పేస్టు.

339F 234


స్వాతి
సపరివార పత్రిక
ఇంటిపన్లు చేసే అమ్మకి కమ్మని కథలు
నేనూ నా దేశం అనే నాన్నకి దేశం బాగోగులు
హక్కులకోసం పోరాడే అన్నయ్యకి సామాజికస్పృహకల
రచనలు ఉద్యోగంచేసే వదినకి సమాజంలో స్త్రీ ప్రగతి
STOP
కాలేజీలో చదివే అక్కయ్యకి ప్రేమకథలు చంటికి వినోదం
తో పాటు విజ్ఞానం తాతకీ, బామ్మకీ సేదతీర్చే
రచనలు ఇలా భిన్నాభిరుచులుగల వారందర్నీ ఒకే ఒకపత్రిక
సంతృప్తి పరచగలదా? సంతృప్తి పరచాలన్నదే మా ధ్యేయం
అందుకు స్వాతి సపరివారపత్రికే సమాధానం
పాఠకులకు నవరసాల నైవేద్యం!
స్వాతి సపరివారపత్రికకే సాధ్యం!!

పురుషాహంకారమే కారణం!



23–3–84 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో డాక్టర్ ఎన్. అశోక్‌కుమార్‌గారు వ్రాసిన భార్యని హింసించటం మానసిక జాడ్యమా? అన్న వ్యాసం చదివిన తరువాత వున్న నిజం రాయాలని పించింది. అశోక్‌కుమార్‌గారు మానసిక వైద్యులు కాబట్టి మానసిక జాడ్యంవల్ల భార్యను హింసించడమేగాని స్వతహాగా కాదని ఉంటారు. కానీ అనాదిగా భార్యని హింసించే మనస్థత్వం మగవారిలో జీర్ణించుకుపోయిందనేది ముమ్మాటికి నిజం. మహిళలు అన్ని రంగాలలో ముందుకు దూకుతున్నా భర్త విషయం వచ్చేసరికి వెనుకడుగే వేస్తున్నారు. అది మగవారిలోవున్న పురుషాహంకారంవల్లనే జరుగుతున్నది. నేను చూసినంత వరకు మగవారిలో నూటికి తొంభై శాతం ఇలాంటివారే. వీరందరికి మానసిక జాడ్యమే నంటారా డాక్టరుగారు? మాదక ద్రవ్యాలు తీసుకునే వారిలో వారికి ఎదురు చెప్తే వస్తుంది గాని లేకపోతే ఎంతో మంచిగా వుంటారు. అన్నీ తెలిసిన భార్య చదువుకున్నదైతే, చదువుకున్నావు నీకు గర్వం ఎక్కువని, చదువు లేనివారైతే చదువు సంధ్య లేదు నీకు సంస్కారం ఏం తెలుస్తుందని, అందమైనదైతే అందంగా వున్నానని నీకు పొగరని, అందవిహీనమయితే కురూపికి అంత అహంకారం పనికిరాదని — ఇలా ఏదో ఒక వంకన ప్రతి మగవాడు భార్యను హింసిస్తూనే వుంటాడు మగవారైన డాక్టర్ అశోక్‌కుమార్‌గారికి కూడా ఈ హింసించటం కాస్త అనుభవ పూర్వకంగానే రాసినట్లు కనిపిస్తున్నది అసలు భార్య భర్త హింసకు గురి కావటానికి కారణం అతనిని ప్రాణప్రదంగా ప్రేమించటం.

డాక్టరుగారు చెప్పినట్లు నూటికి ఇద్దరికో ముగ్గురికో ఈ మానసిక జాడ్యం అనే జబ్బు ఉంటుంది నేను కాదనను. దానికి తప్పకుండా డాక్టర్ని సంప్రదించి ఆయన సలహా ప్రకారం నడుచుకోవాల్సిందే భార్యలు. నూటికి తొంభై శాతం మాత్రం పురుషులు తమ పురుషాహంకారంతోనే భార్యలను హింసించి వినోదం చూస్తుంటారు. ఇది చదివినతరువాత అయినా పురుషులు తమ అహంకారాన్ని తగ్గించుకుని భార్యని మానవత్వంగల మషిగా గుర్తిస్తే ఎంతోమంది భార్యల కన్నుల్లో కాంతి రేఖలు చూడవచ్చు.

ఆర్. రుక్మిణీరామకృష్ణ, సత్తెనపల్లి.

మరి వాళ్ల సంగతేమిటి ?

23–3–84 తేదీ సంచికలో భార్యని హింసించటం గురించి రాశారు కాని భర్తలను హింసించే భార్యలు కూడా ఉన్నారు. మరి వాళ్ల సంగతేమిటి ?

1916 వ సంవత్సరంలోనే అమెరికాలో రాగింగ్ ఉన్నట్లు అవటపల్లి నారాయణరావుగారి వ్యాసమును బట్టి తెలుస్తున్నది ఇప్పుడు అది మన దేశంలో బాగా వెర్రితలలు వేసింది. ఏదైనా మొదట్లోనే తుంచటం అవసరం.

కొండిపర్తి, హైదరాబాద్.

న్యూఢిల్లీ లేఖ

శ్రీ జయదుబాషీగారి "న్యూఢిల్లీలేఖ" నిజాన్ని నిర్భయంగా కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు దేశాల అసలు రూపాలను బట్టబయలు చేస్తోంది. 16–3–84 పత్రికలో "పేద దేశాలలో ఒకటైన భారతదేశం వందలు కోట్లు ఖర్చుచేసి అంతర్జాతీయ సమావేశాలు, ఫైవ్‌స్టార్‌హోటల్స్, ఆసియాడ్ కార్యక్రమాలు నిర్వహిస్తూవుంటుంది. ఇలాంటి దేశం భూగోళం మీద ఇంకొకటి లేదేమో!" అన్నారు మంచి వ్యాఖ్య!

చెన్నాడి మహేశ్వరరెడ్డి, ఆలత్తూరు.

ముదావహం

మన పత్రికలో ఈమధ్య కాలంలో మీరు తెచ్చిన మార్పులు ఎంతో ముదావహం! ముఖ్యంగా — దర్శనీయమైన — పవిత్ర క్షేత్రాలు గురించిన వివరాలు–చిత్రాలతోబాటు అందిస్తున్న ఆంధ్ర సచిత్ర వారపత్రిక నిర్వాహకులకు కృతజ్ఞతలు సరాగమాల — నిజంగా పాఠకులకు "సరాగమాల"లు అనడంలో సందేహంలేదు. డా॥ జయ్‌దుబాషీగారి–"న్యూఢిల్లీ లేఖ" జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలకు — వ్యక్తితత్వాలకు అద్దంపడుతుంది. "వ్యక్తిగతం" తాజా సమాచార వేదిక. ఇక వీటన్నిటికి తోడు సరికొత్త సైన్స్ సీరియల్ ఒకటి ప్రవేశపెడితే బావుంటుంది. అన్నట్టు — మన పాఠకులు అన్ని తరగతులవారూ ఉంటారు గనుక — మంచి బొమ్మల సీరియల్ కూడా అవుసరమని తలుస్తాను!

"ఎవరీ కలువబాల"...?

— ఎంతకాలమీ నిరీక్షణ ??

శ్రీగౌతవ్, మొద్దులగూడెం. ★

త్వరలో ప్రారంభం!

కొత్త సీరియల్ నవలలు

ఉదయ సంధ్య

రచన:

మంథా వెంకటరమణారావు

స్వప్న భంగం

రచన:

డాక్టర్ ముదిగొండ శివప్రసాద్

కొత్త శీర్షిక!

అద్భుత వ్యక్తులు

రచన:

ప్రొ॥ బి. వి. పట్టాభిరామ్

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు .

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

[1938–1972]

శుక్రవారం · 20–4–'84

శ్రీ రక్తాక్షినామ సం. చైత్ర బ. పంచమి

సంపుటము 76 : సంచిక 32

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల రు. 1-80

ఆరు మాసాల చందా రు. 46-80

పోస్ట్‌లో ఏడాదిచందా రు. 101-40

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం. విజయవాడ-520 003.

విషయానుక్రమణిక

ముఖచిత్రం :

హిందీనటి పద్మినీ కొల్హాపురీ


(ఫొటో : పి. రవిచందర్)

కథలు :

సీరియల్ నవలలు :

వ్యాసాలు, శీర్షికలు :

లోకం పోకడ - ఊమెన్



న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాసి

వెంకటరామన్, నరసింహారావు, ముఖర్జీలకి పట్టిన గతి


వాస్తవాన్ని తప్పించుకుని మాటలాడటం ఎందుకు? అసలు జరుగుతున్నదేమిటంటే, మనదేశం ప్రగతి క్రమంగా తగ్గిపోతోంది. ఎప్పుడో అప్పుడు ఆగిపోతుంది. ఇటు రాష్ట్రాలలో కాని అటు కేంద్రంలోకాని చెప్పుకోతగిన ప్రభుత్వంలేదు. ప్రధానమంత్రి ఆదేశాలకి పాలవుంగా విలువలేదు. ఉంటే ఆమె అనుచరుడు అంతూలే ఇంత హడావిడి చెయ్యగలిగేవాడా ? ఆ హడావిడి కొంత న్యాయస్థానాల లోనే జరిగింది. పార్లమెంటులో ఉత్సాహం అంటూ లేదు. మొన్న బడ్జెట్ చర్చలు జరుగుతున్నప్పుడు అక్కడ 30 మంది సభ్యులకి మించిలేరు. తక్కువ రోజులలో 10 మంది ఉంటారేమో ! పరిపాలనా యంత్రంగానికి చెందిన ఉన్నతోద్యోగులు నిరుత్సాహపడిపోయి పని చెయ్యటమే మానివేశారు. ఫోన్‌లు మోగవు, కుర్చీలు కాళీగా ఉంటాయి. ఎవరయినా ఢిల్లీ మీదకి నడిచివచ్చి దాడిచేసినా గెలుస్తారు. అంత పనీ జరుగుతుందేమో కూడా !

ఇంతలో దేశం కొంచెం కొంచెంగా నేను నేరస్తులుగా వర్ణించేవాళ్ల చేతులలోకి వెళ్లిపోతోంది. అధికారంలో ఉన్న పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులలో సగం మందికి పయిగా తమ నియోజకవర్గాలలో రౌడీల సహాయంతో గెలిచారు, అని ఎవరో ఒకసారి అన్నారు. కాంగ్రెస్ రాజకీయాలలో రౌడీతనం ఎప్పుడూ ఉన్నదే కాని ప్రస్తుతం ఇది పయికి తేలిపోవటంతో రౌడీలే పార్టీలు ఏలుతున్నారు. అంతూలే, గుండూరావు, మొయిలీ, ఇబ్రహీం లాంటివాళ్లు ఎందరో ఉంటారు. ఈమధ్యనే అంతూలే తనని రక్షించవలసిందిగా ఆమెని కోరాడు. అప్పుడు శ్రీమతి గాంధి తన సలహాదారులలో ప్రధాన మయిన ముగ్గురితో సమాలోచనలు జరిపారు. వీరెవరు ? ప్రణబ్ ముఖర్జీ, పి. వి. నరసింహారావు, ఆర్. వెంకటరామన్‌లు. ముగ్గురూ కేంద్ర మంత్రులే. ఈ ముగ్గురూ అవినీతి నిరోధక చట్టాన్ని మార్చమని ఆమెకు సలహా ఇచ్చారు. బొంబాయిలో హెచ్. ఎమ్. సీర్వాయి లాంటి న్యాయశాస్త్ర నిపుణులు మార్పులు చెల్లవన్నారు. అవి కోర్టులలో నిలవలేవని వాళ్లు హెచ్చరించారు. అయినా ఈ పెద్దలు పట్టించుకోలేదు. వారిలో కనీసం ఇద్దరు అంతూలేకి ఆప్తులు.

అంతూలే కష్టాలు 1981 లోనే ప్రారంభం అయ్యాయి. అప్పటిలో ఆయనకోసం బొంబాయికి విమానంలో ఎగిరి వెళ్లినవారు పి. వి. నరసింహారావు. ఆయన శ్రీమతి గాంధీ తరఫున బొంబాయి వెళ్లి, "అంతూలే నా స్నేహితుడు" అని ప్రకటించారు. మన ఆర్థిక మంత్రి ప్రణబ్‌ముఖర్జీ కూడా చాలాసారులే "అంతూలే నా ఆప్త మిత్రుడు" అని ప్రకటించారు. ఈయనకి అంతూలే మాత్రమేకాదు స్వరాజ్‌పాల్ కూడా ఆప్తమిత్రుడే. పాపం వెంకటరామన్ సంగతి తలుచుకుంటే విచారంగా ఉంటుంది. అంతూలే వ్యవహారం పార్లమెంటులో ప్రస్తావించబడినప్పుడు ఈయన ద్వారానే శ్రీమతి గాంధీ పార్లమెంటు సభ్యుల కళ్లు కప్పారు. పార్లమెంటు బయట కొన్ని మాటలని "అబద్ధాలు"గా వర్ణిస్తారు. ఇలాంటి మాటలనే వెంకటరామన్ చెప్పినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. ఈ ముగ్గురు పెద్దమనుషులూ రక్షణ, ఆర్థిక, విదేశ వ్యవహారాల శాఖలని నిర్వహిస్తారు. ఇలాంటివాళ్లు తడుముకోకుండా శ్రీమతి గాంధీకి చట్టాన్ని మార్చమని సలహా ఇచ్చారు. చట్టాన్ని మారుస్తామన్నవాళ్లు ఇలా గంటలలో తమ నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఇంత జరిగిన తరువాత వాళ్లు ఏ మాత్రం ఆత్మాభిమానం ఉన్నా రాజీనామాచేసి ఉండాలి. రాజీనామా చెయ్యలేదుకదా, ముగ్గురూ తమకేమీ జరగనట్లు ప్రవర్తిస్తున్నారు. ప్రణబ్‌ముఖర్జీకి బడ్జెట్‌అని గురించి తెలిసింది చాలా తక్కువ. కాని ఆయన పార్లమెంటులో తను తయారు చేసిన బడ్జెట్‌ని సమర్థిస్తూ మాటలాడుతారు. మన మంత్రులకి ఆత్మాభిమానమూలేదు, సిగ్గూ లేదు. ఇంకో దేశంలో అయితే అంతూలే వ్యవహారం పెద్ద సంచలనాన్ని తీసుకువచ్చేది, కొందరి తలలు ఎగిరిపోయేవి. ప్రధానమంత్రిగా ఉన్నవారికే ముప్పు వచ్చేది. ఇక్కడో ? మానమర్యాదలని కోల్పోయిన ప్రభుత్వం కొనసాగుతోంది. ఇది ఎటువంటి ప్రభుత్వం ? "5 — చుక్కల ప్రభుత్వం" అంటారు ప్రధానమంత్రి. ఈ 5 — చుక్కల ప్రభుత్వాన్ని నడిపే రాజకీయ వాదులు ఎవరూ ? "సున్నా చుక్కల" రాజకీయ వాదులు.

అంతూలే, గుండురావుల లాంటి వాళ్ల సంగతి సరేకాని నరసింహారావు, ప్రణబ్‌ముఖర్జీ, వెంకటరామన్‌లు ఎందుకు ఇలాగ ప్రవర్తిస్తున్నారు ? శ్రీమతి గాంధీ మంత్రివర్గంలో చేరే ముందు ముఖర్జీ ఒక కలకత్తా కాలేజిలో అధ్యాపకుడుగా ఉండేవారు. ఒక కాలేజిలో పని చేసిన మనిషి ఏది నేర్చుకోగలిగినా ఏది నేర్చుకోలేకపోయినా ఒకటి మాత్రం నేర్చుకోగలిగి ఉండాలి— ఇది తప్పు, అది ఒప్పు అన్న సంగతి. లేదా ఇది మంచి, అది చెడు అన్న సంగతి. నరసింహారావు బహుభాషావేత్తగా, పండితుడుగా పేరు పొందినవారు. సంస్కారం కల మనిషి అంటారు. వెంకటరామన్ అయితే కామరాజు దగ్గిర పని చేసినవారు. ఆడంబరం లేని ఆ మహానుభావుడి మంచి గుణాలలో కొన్ని అయినా ఈయనకి అబ్బి ఉండాలి కదా! ఇలాంటి వాళ్లు

ఆర్. వెంకట్రామన్



పి. వి. నరసింహారావు



ప్రణబ్ ముఖర్జీ



శ్రీమతి గాంధీ మంత్రివర్గంలో ఎందుకు ఉన్నారు? వాళ్ళకి స్వాతంత్ర్యం అంటూ లేదు కదా? కొత్తఢిల్లీలోని రౌడీముఠా చేతులలో కీలు బొమ్మలు కదా వీళ్ళు?

రక్షణశాఖకి వెంకటరామన్ దిష్టిబొమ్మ లాంటివారు. నరసింహారావు సంగతి తలుచుకుంటే జాలివేస్తుంది. ఆయన ఏవో సమావేశాలకి హాజరు కావటానికి భూగోళం అంతా ప్రయాణాలు చేస్తూ ఉంటారు కాని పెత్తనం అంతా ఇంకెవరిదో. ఆ ఎవరో ఆయనకంటే చాలా తక్కువ స్థాయి కలవారు. ఆర్థికమంత్రి శాఖకి అధ్యక్షత వహించేవారు ప్రణబ్‌ముఖర్జీ అనిపించవచ్చు కాని ఇది మిథ్య. విదేశాలలో నివసించే భారతీయుల వ్యవహారాలని నిర్వహించేది మరొకరు — ఆయనొకరు "సింహాసనానికి చాలా దగ్గర"వారు, అసలు దేశంలోనే నివసించనివారు. తమకి గౌరవమే లేనప్పుడు ఈ ముగ్గురూ ఎందుకు సమర్థించరానిదానిని సమర్థిస్తారు? వెంకటరామన్, రావులు అంతూలేని సమర్థిస్తారు; ప్రణబ్ స్వరాక్‌పాల్‌ని సమర్థిస్తారు రేపు వాళ్ళని భింద్రాన్‌వాలేని సమర్థించమంటే అంతపనీ చేస్తారు. ఊరికేకాదు, సంతోషంగా చేస్తారు.

ఇలాంటి డొల్లమనుషులు ఇంత పెద్ద పదవులలో కూర్చుంటున్నారంటే ఏమనుకోవాలి? మనం ఏమి పాపం చేశామని మనకి ఈ శిక్ష? వెంకటరామన్ హాయిగా రిటయిరయి, ఇంటికి వెళ్లిపోయి ఎందుకు గౌరవంగా జీవించలేరు? నరసింహారావు హైదరాబాదు వెళ్లిపోయి చక్కగా ఉర్దూ, మరాటీ నవలల అనువాదాలలో ఎందుకు నిమగ్నులు కారాదు? ఇలాంటి పని ఆయన బాగా చెయ్యగలరు కదా? ఇప్పుడు కొత్త ఢిల్లీలో ఆయన చేస్తున్న పని ఇంత గౌరవం కలది కాదు కదా?


వాళ్లని అని లాభం లేదు. ఆధికారం మంచిది కాదు. అది మనుషుల్ని చెడగొట్టగలదు అధికారం లేమి అసలే మంచిది కాదు. అది ఇంకా చెడగొట్టగలదు. వీళ్ళంతా సరుకులేని వ్యక్తులు. అన్ని పదవులూ పోతే వాళ్ళకి విలువ ఉండదు. వాళ్ళు ఆ పదవుల నుంచి తప్పుకుంటే ఒక కుక్క కూడా మొరగదు. అందుకనే దొరికింది వదులుకోవటానికి ఇష్టపడరు వాళ్ళు. ప్రధానమంత్రి ముందు నుంచొని చెప్పినచోట సంతకాలు పెట్టమంటే కిక్కురుమనకుండా సంతకాలుపెడతారు. అంతూలేని రక్షించాలండీ ప్రధానమంత్రిగారూ? అలాగే! చట్టాన్ని మార్చండి! స్వరాక్‌పాల్ కోట్లని రక్షించాలండీ? ఓ, తప్పకుండా ఒక ఆర్డినెన్సుని జారీ చెయ్యండి! మీ ఇష్టం. ఏదయినా చేసుకోండి— నా కుర్చీ, నా బల్ల నాకు ఉండనివ్వండి! గౌరవం, సిగ్గు, నిజాయితీ, శీలం గురించి ఆలోచించకండి! నేనొక తొత్తుని, చెప్పినట్లు చేస్తాను! జయ్‌హింద్! ★

అదే తాతలనాటి గల్లీ

— నిఖిలేశ్వర్

పాముల్లా మెలికలు తిరిగే
అవే తాతల కాలంనాటి ఈ గల్లీలు
ఎవ్వరినీ నడవమని తమవైపు లాగవు
రోజువారి బతుకే నడిపించి
ప్రతి మూలలో ఊపిరి పీలుస్తున్న
నగ్న జీవితం వైపు కళ్ళు తెరవమంటుంది.
ముప్పైఏళ్ల తర్వాత
సైకిలు పైడిల్‌పై కాళ్ళు
ఆ ఇరుకు సందుల్లోకి తోయగానే
నా చిన్ననాటి స్మృతులు దులిపిన
గడచిపోయిన దినాల దుమ్ము వెంబడి
ఆ బహాదూర్ యార్‌జంగ్ పక్క సందుల్లో
దీపాల్లా తేలాడుతున్న
నయా సంపన్నుల మేడలవైపు
ఆశ్చర్యంగా చూస్తున్నప్పుడు ...!
అవే గొనెసంచుల పర్దాలు
మరకలుపడి చిరిగి
వేలాడుతూనే వున్నాయి ఇప్పటికీ
తరతరాల జ్ఞాపకాల మార్గాలపై ...
ఈనాటికీ విరిగిన ఎముకల్ని
సరిచేస్తూ మాలీష్ చేస్తున్న రజాక్ భాయి,
పాత బెంచిపై కూచుని
మరగిన ఎర్రని చాయ్ తాగి
ఖంగు ఖంగుమని దగ్గుతున్న ముసలితనం
ఎండిపోయిన నాన్‌రొట్టెముక్కలను
పగిలిపోయిన కలల అద్దాల షోకేసుల్లో
అలంకరించి అలసిపోయిన బేకరీ అబ్దుల్లా
మసీదు చుట్టూ సూర్యుడి కిరణాల్లో
మెరిసే మాంసం — కూరగాయల ప్రాణం
లోపల ప్రార్థనామందిరంలో
అరబ్బీతో సర్కసు చేస్తున్న చిన్నపిల్లలు
అవే సైకిళ్ళు అద్దెకిచ్చే దుకాణాలు
విరిగిన కుర్చీలున్న చాయ్ హోటళ్ళు
కొవ్వొత్తి వెలుగులో కుడుతున్న దర్జీ
దారిద్ర్యం — పెరిగిన ధరల
సహజీవనంతో ఇమడలేక
అధికార రాజకీయాల్లో
మనిషి చెక్కిన పురాతన కట్టడాల్లో
మత దాహాన్ని తీర్చే నిమిత్తం
ఈ ఇరుకు సందుల్లో తప్పిపోయింది
అలసటలేని సామాన్యుడి జీవితం!

రమ్యమైన రామ్‌టేక్



రామమందిర ముఖద్వారము

నాగపూర్‌కు ఈశాన్యంగా 50 కి. మీ. దూరంలో 'రామ్‌టేక్' అనే పుణ్యక్షేత్రం ఉంది. దీనిని మొదట 'రామకీ టేకడీ' అనేవారు. 'టేకడి' అంటే 'కొండ' అని అర్థం. కాలగతిలో అది 'రామ్‌టేక్'గా మారిపోయింది. దీనినే పురాణాల్లో, కావ్యాల్లో 'రామగిరి' అని సంబోధించటం జరిగింది.

రామగిరి దాదాపు 6 కి. మీ. పొడవు, 3 కి. మీ. వెడల్పు, వేయి అడుగుల ఎత్తున పర్చుకున్న తొమ్మిది పర్వతముల సమూహము. వానిపై మధ్యన ఒక సరోవరము. చుట్టూరా రమణీయ ప్రకృతి మహాకవి కాళిదాసు తన విప్రలంభ శృంగారాన్ని కమనీయ కావ్యం, మేఘసందేశము ద్వార సరళ హృదయులకు రసభరితంగా అందించిన ప్రదేశమే 'రామగిరి,

రామగిరిపై విహరించే పర్యాటకులు చుట్టూ నేలపై దాదాపు పాతిక సరోవరాలు దర్శిస్తారు. మేఘమాలికలు అన్ని ఋతువులలో ఏదో ఒక వైపున చిత్ర విచిత్ర రూపములతో తేలియాడుతూ ఆహ్లాదాన్ని కలిగిస్తాయి.

ఆషాఢస్య ప్రథమ దివసే
మేఘ మాశ్లిష్టసానుం
వప్రక్రీడా పరిణత
గజ ప్రేక్షణీయం దదర్శ.


అంటూ ఆషాఢమాస మేఘములను వర్ణిస్తాడు కవి కాళిదాసు.

రామగిరిపై అగస్త్య మహర్షి తపస్సు చేస్తుండేవాడు. వనవాస సమయమున సీతా లక్ష్మణ సమేతంగా శ్రీరాముడు అక్కడకు వస్తాడు. తన పర్యటనలో శ్రీరాముడు అనేక మహర్షులకు దర్శన మివ్వటం ఒక రహస్యం. అంతేకాదు—

'తపస్వినాం రణే శత్రూన్ హంతు మిచ్ఛామి రాక్షసాన్' అని ప్రతిజ్ఞ చేస్తాడు.

అంబరీషుడు రామగిరిలోనే తపస్సుచేసినట్లు ఆధారాలున్నాయి. శంబుకమహర్షి యిక్కడే శ్రీరాముని ద్వార ముక్తిపొంది శివలింగ రూపములో 'ధూమ్రేశ్వర్' నామముతో పూజింపబడుతున్నాడు.

ఉజ్జయినీ ప్రభువైన రెండవ చంద్రగుప్తుడు. తన కుమార్తె ప్రభావతిని విదర్భ రాజు అయిన రుద్రసేనునకిచ్చి వివాహం జరిపిస్తాడు. కొంతకాలం తర్వాత రుద్రసేనుడు చనిపోగా, కుమారుడైన దివాకరుడు పిన్నవాడైన



లక్ష్మణస్వామి మందిరము
ఎడమవైపు సూర్యభగవానుడు

కారణాన ప్రభావతి శాసనాధికారం చేపడుతుంది. ఆ సమయంలో చంద్రగుప్తుడు మహాకవి కాళిదాసుని ప్రభావతి రాజ్యపాలన సౌలభ్యార్థం రామగిరికి పంపిస్తాడు.

రామగిరిపై శ్రీరాముడు వీరాసనములో కూర్చున్న తావున సీతారామ మందిరము వెలిసింది. దానిని ఆనుకొని లక్ష్మణుడు నిలుచున్న స్థానమున లక్ష్మణస్వామి మందిరం నిర్మించబడింది. రామ మందిరమునకు దక్షిణంగా సీతాదేవి స్నానము చేసిన 'సీతాకుండ్' ఉంది.

ఇక్కడ ఉత్తర, దక్షిణ భారత శిల్ప సమన్వయం కానవస్తుంది. సున్నము, సిమెంటు లాంటివిలేకుండ శిలలతోనే నిర్మించిన దేవాలయం యిది. 17, 18 శతాబ్దులలో నాగపూర్‌కు చెందిన భోన్స్లే రాజులు రామగిరి ఆలయాన్ని సైన్య స్థావరంగా చేసుకొని కొన్ని మరమ్మతులు చేయించారు. దేవాలయ ప్రాకారం, కోటరక్షణకు నిర్మించిన ప్రాకారాన్నిపోలివుంటుంది. భోన్స్లేలు ముస్లిముల దాడి నుండి కూడ మందిరాన్ని కాపాడగలిగారు.

భారత ప్రభుత్వం రామగిరిపై 1973లో కాళిదాసు స్మారక స్థూపం నిర్మించింది. అందులో కాళిదాసు కావ్యాలను స్ఫురింపచేసే వర్ణచిత్రాలు యాత్రికులలో భావోద్దీప్తిని రసోపేతంగా కలుగజేస్తాయి.

కాళిదాసు స్థూపానికి తూర్పున వివిధ వృక్షజాతులతో పరివేష్టితమైన సతత శీతల స్ఫటికజలపూర్ణ సరోవరము ఉంది. అక్కడ ప్రాచీన కాలంలో అనేక మహర్షుల ఆశ్రమాలు ఉండేవి. ఈనాడు వివిధ దేవీదేవుల మందిరాలు ఉన్నవి. ఈ సరోవరాన్నే కాళిదాసు—

రామ్‌టేక్‌పై సరోవరము



యక్షశ్చక్రే జనక తనయా
స్నాన పుణ్యోదకేషు ।
స్నిగ్ధ చ్ఛాయా తరుషు వసతిం
రామ గిర్యాశ్రమేషు ॥

అని వర్ణిస్తాడు.

సరోవరానికి తూర్పున 'రామసాగర్' జలాశయముంది. మహారాష్ట్ర ప్రభుత్వం రెండు కొండల మధ్య ఒక ఆనకట్ట నిర్మించి రైతులకు నీటిపారుదల వసతి కల్పించింది. 'రామసాగర్' ఈనాడు ఒక విశేష విహార స్థలము.

రామగిరిపై టేకు, సీతాఫల, రేగు, జామ, జాన, మామిడి, నేరేడు, నిమ్మ, నారింజ, విప్ప, బిల్వ, తినికె మున్నగు వృక్షజాతులు; వానిపై సుమధుర కిలకిలారావములతో యాత్రీకులను పలుకరించే వివిధ పక్షిజాతులు కానవస్తాయి.



కాళిదాసు స్మారక స్థూపం

స్నిగ్ధపత్రా యథా వృక్షా
యథా శాంత మృగద్విజాః,
ఆశ్రమో నాతిదూరస్థో
మహర్షే ర్భావితాత్మనః॥

అంటూ వాల్మీకి వర్ణించిన అగస్త్యాశ్రమము ఈనాటికీమనకుస్ఫురిస్తుంది.కొండంత వానరాలు [కొండముచ్చులు] ఇక్కడ విరివిగా ఉండి యాత్రీకులకు చాలా సన్నిహితంగ వస్తావి.

నాగపూర్ నుండి రామ్‌టేక్‌కు రైలు, బస్సు సౌకర్యం ఉంది. రెండు గంటల ప్రయాణం.

ధార్మిక, పౌరాణిక, ఐతిహాసిక, భావాత్మక సంగమ తీర్థం 'రామ్‌టేక్!'

ఫోటోలు, వ్యాసం :

— కేప్టెన్ షేక్ మౌలాలీ ★

నివేదన!

మధురమోహన రూపము
మంద్ర మరంద మందహాసము
మనోహరము అనుభూతి !
మధుగానము ఎదరీతి !

ప్రవిమల ప్రశాంతమౌ
ప్రభాతావేశ ఆంతర్య రసవాహినిలో
అవిరళ అనంతరాగ మాధురీ
సౌందర్య నికషోపల రాకుటిలో
జాలువారినవి కన్నీటి ముత్యాలు
ప్రభూ ! నీ పదమంజీరాల
అరవిరిసిన పారిజాతంపు కెంపులు !
బరువెక్కినవి వేడి ఆవిరుల ఊపిరులు
దేవదేవా ! నీ ముద్దులదేవేరుల
పయ్యెదపొంగుల మురిపాల సొబగులు !
మాటరాని క్షణము
నెనపుకురాదు నీ చరణము
గుటకలు మింగే కాలము
ఆరడిచేసే మౌనము
నీవు నడిపే గారడి !
నన్ను ఉక్కిరిబిక్కిరిచేసే ఉరవడి .
కర్పూరహారతి లేదు
నారకేళి సమర్పించ సమ్మతి రాలేదు
అర్చన అభిషేకము అర్థంకాదు
ముడుపులు నిలువుదోపిళ్లు అసలు
గుర్తుకురావు
చిన్మయమో తన్మయమో చిద్విలాసమో !
విస్మయమో సంశయమో విచిత్రాభినివేశమో!

నేనన్నది నిజమని నాలో భ్రమ
నీవిదేనన్నది అనుకోని విభ్రమ
నేనుకాని నేను నీలో ఉన్నాను
నీవుకాని నీవు నాలో ఉన్నావు
ఏది వాస్తవమో
ఏది అన్నతమో
ఏది పరమార్థమో
ఏది అంతరార్థమో


ఏది శాశ్వతమో
ఏది సమ్మతమో
ఏమీ తెలియని పసితనము !
ఏమిటో ఎందుకో చెప్పలేని నీ పసితనము !

ఈ లోకము నీవు
ఈ కాలము నీవు
జీవము నీవు
నిర్జీవము నీవు
సత్వము నీవు
తత్త్వము నీవు
సత్యము నీవు
సర్వమూ నీవు
నాలా నా జాతి భవితలా చిరంజీవిలా నీవు !
అక్షరమై అద్భుతమై అనంతమై
నిత్యసంజీవిలా నీవు !

ఎంతమందో
ఎన్ని పిలుపులో
ఎన్నెన్ని కానుకలో
ఎంతకాలమో
ఇంకెన్ని వేడుకలో
క్షణము క్షణము తీరని కోరికలో
సప్తగిరులు దాటి
నెమ్మది నీదరిచేరి
శిరసువంచి
మనసు ముంచి
గోవిందా ! యని మ్రొక్కెడి మనుషులగని
ముకుందా ! యని ముచ్చటపడు నీదు
భక్తుల జూచి
తరగని నీ సంపద గణించి గణించి
చెక్కుచెదరని నీ చిరునగవును వీక్షించి
వీక్షించి
అచ్చెరువున నీ చిత్తరువున
మాసిపోని మెరుగునై నిలవాలని !
అటు ఇటు నిలిచిన నీ చెలుల
చెంగలువల చెలువతనమై నేను ఆదమరచాలని!

మూఢమో
పరమభక్తి ప్రభావమో
జ్ఞానమో
అర్థంలేని అవివేకమో
తెలియదుకాని
తెలిసిరాలేదు కాని
చదువు సంపద ఇవ్వలేనిది
అందం సౌందర్యం అమర్చలేనిది
తల్లీ తండ్రీ గురువులు నేర్పనిది
ఇష్టసఖి సైతం అందించలేనిది
ముగ్ధమైనది
రాగస్నిగ్ధమైనది
దుగ్ధమై పొంగి పారలేది
సిద్ధించిన యోగమై ఆవరించేది
అనుభవమై అలరించేది
ఆత్మగానమై అతిశయించేది
ఆదినారాయణమై అనునయించేది
అపురూపమై అపూర్వమై ఆత్మీయమై
లాలించేది
భూరమాదయితా నీ సన్నిధానం !
నిన్ను తలచుకొనే ప్రతిక్షణం ఇదే సమాధానం!

—డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు



కోచెరను

బి.పి. కరుణాకర

వీధి మొదట్లో ఆగి ఉన్న జీప్ ప్రక్కనే మోటారు బయిక్ ఆపాను. బయిక్ దిగి స్టాండు వేశాను. జీపులోంచి హెడ్‌కానిస్టేబుల్ పెంచలయ్య దిగి నా దగ్గిరకు వచ్చాడు.

"కళ్యాణ మండపం ఎక్కడ ఉందో కనుకున్నారా ?" అడిగాను.

కనుక్కున్నట్టు పెంచలయ్య తలూపి, "వీధి చివర ఉంది సార్" అన్నాడు.

"జీపులో ఎవరెవరు ఉన్నారు ?" అడిగాను.

"లారెన్స్, సుబ్బారావు, మూర్తి, ఉన్నారు."

"పెళ్లి ఎన్నిగంటలకట ?"

"పన్నెండింటికి"

"కళ్యాణ మండపంలోకి మనవాళ్ల నెవరి నయినా పంపించకపోయావా ?"

"జి. కె. ని పంపించాను జి. కె మఫ్టీలో ఉన్నాడు..."

"అక్కడ ఎంతమంది ఉంటారు ?"

"మీరు వచ్చేముందే మండపం వయిపు వెళ్లానండి. అక్కడ ముప్ఫయి మంది కన్న ఎక్కువ ఉండరు" అన్నాడు.

లారెన్స్, సుబ్బారావు, మూర్తి జీప్ దిగి నా దగ్గిరగావచ్చి నిలబడ్డారు

"మీరంతా ఇక్కడే ఉండండి, నేను కళ్యాణ మండపంలోకి వెళ్తాను అక్కడ మన పని ఏ ఇబ్బంది లేకుండా అయిపోతే సరి లేకుంటే విజిల్ ఊదుతాను మీరు వెంటనే వచ్చేయండి" అన్నాను

"సరేసార్" అన్నాడు పెంచలయ్య

వీధి దీపపు వెలుతురులో చేతి గడియారం వంక చూసుకున్నాను. పదకొండూ ఇరవయి అయిదయింది జేబులోంచి సిగరెట్టు తీసి వెలిగించాను అగ్గిపెట్టె సిగరెట్ పెట్టె జేబులో పెట్టుకుని కళ్యాణ మండపం వయిపు నడవ సాగాను. ఇంకో ముప్ఫయి అయిదు నిమిషాలలో వెంకట్రావు అనే అతను తన సహోద్యోగి అయిన రాధను పెళ్లి చేసుకోబోతున్నాడు. నేను ఇక్కడ చేయవలసిన పని ఏమిటంటే ఈ పెళ్ళి జరగి కుండా చూడాలి నిజానికి నాకు ఇది సుతారము ఇష్టంలేని పని చేయక తప్పదు. ఇది మా అసిస్టెంట్ కమీషనర్ నాకు అప్ప చెప్పాడు. ఆయన తత్వం నాకు బాగా తెలుసు. ఆయనకు




వాడాంమేం దిగుమతిచేసిన 6-12 కొసల్ని-మా టూత్ బ్రష్‌లోని ఆ కొసలు తాకిన ప్రతిసారీ మీ చిగుళ్ళకూ పళ్ళకూ యిక ఆరోగ్య చికిత్స

మాయాలు కొసలైతే, మీ చిగుళ్ళను గాయపరుస్తాయి. మి పళ్ళ తాలూకు జీవిత కాలాన్ని తగ్గించేస్తాయి.
అందుకే మరి ఒజెట్ సూపర్ డీలక్స్ టూత్ బ్రష్‌ను తయారు చేసేందుకోసం కేవలం దిగుమతిచేసిన 6-12 కొసలనే వాడతాం.
అంటే, ప్రపంచమంతటా సున్నితమైన. నాణ్యతగల టూత్ బ్రష్‌లను తయారుచేసే వారు వాడే వాటినే వాడతాం మరి.


ఒజెట్ టూత్ బ్రష్ కొసలు తాకిన ప్రతిసారీ, అవి మీ చిగుళ్ళను మర్దనచేసి, వాటిని ఆరోగ్యవంతంగా, దృఢంగా తీర్చిదిద్దుతాయి.
ఆరోగ్యవంతమైన చిగుళ్ళంటే, దృఢమైన గట్టిపళ్ళన్నమాట.
ఒజెట్ కేవలం టూత్ బ్రష్ మాత్రమేకాదు- అది మీ చిగుళ్ళూ, పళ్ళూ-వీటి ఆరోగ్య చికిత్స.

ఇది **వోల్టాస్** ఉత్పాదన.



ముట్టుకు చూడండిక. ఆ అనుభవం పొందండిక. నొక్కి చూడండిక. అలా వొదిలెయండిక. చూడండిక. ఆ టూత్ బ్రష్ కొసలు యిక నెలల తరబడి ఎలా పనిచేస్తాయో ముచ్చటగా.

ఒజెట్ సూపర్ డీలక్స్ పళ్ళకీ, చిగుళ్ళకీ పూర్తిగా పనికొచ్చే బ్రష్



SPEER 88/83 TEL

పయినుండి వత్తిడి వస్తే తప్ప ఇటువంటి పనులకు నన్ను నియమించడు. స్వతహాగా ఆయన మంచి మనిషి. వత్తిడి ఎక్కడి నుండి వచ్చిందో నాకు అర్థం కాలేదు.

చల్లటి గాలిలో నడుచుకుంటూ వచ్చి కళ్యాణ మంటపం ముందు ఆగాను. వీధి దీపపు వెలుతురు మసకగా ఉంది. బయట గోడవారగా రెండు స్కూటర్లు, నాలుగయిదు సయికిళ్లు ఉన్నాయి. గోడమీదుగా లోపలికి చూశాను. లోపల రంగు దీపాలు లేవు. జనం కూడా ఆట్టే లేరు. చివరంటూ కాలిన సిగరెట్‌ను క్రిందపడేసి బూటు కాలితో నొక్కి లోపలకు నడిచాను.

నా రాకతో సందడి రెండు నిమిషాలపాటు ఆశ్చర్యంతో ఆగింది. పెళ్లికొడుకు, పెళ్లి కూతురు పెళ్లిపీటలమీద కూర్చుని ఉన్నారు. వాళ్లముందు బ్రాహ్మణుడు కూర్చుని ఉన్నాడు. నలుగురు అయిదుగురు ఆడవాళ్లు, పదిహేనూ ఇరవయిమంది మగవాళ్లు ఉన్నారు. వాళ్లు కూర్చున్న చోటుకు నడిచాను. నా గుండె వేగంగా కొట్టుకునే చప్పుడు వినిపిస్తోంది నాకు. పెళ్లికూతురు ముఖంలోకి చూశాను. చామన ఛాయలో చక్కగా ఉంది. ఆమెకు ఇరవయి అయిదు సంవత్సరాయింటాయేమో ఎర్రపూలున్న తెల్లటి పట్టు చీరలో నాజూకుగా ఉంది. బుగ్గన చిన్న నల్లటి మచ్చ ఉంది. ఆమె మెడవంక చూశాను. మెడలో ఒంటిపేట గొలుసు మటుకు ఉంది. మంగళసూత్ర ధారణ ఇంకా జరుగలేదు. నా చూపులు పెళ్లికొడుకు మీదకు జరిపాను. అతను ఎర్రగా ఉన్నాడు. అంత లావూకాదు; సన్నమూ కాదు. మనిషి అందగాడేమీకాదు గాని ఆకర్షణీయంగా ఉన్నాడు. నా రాక వలనేమో అతని ముఖంలో కళ మటుమాయమయి భయం చోటుచేసుకుంది. అతని చేతుల్లో మంగళ సూత్రం ఉంది. చటుక్కున పెళ్లి కూతురు వయిపు తిరిగి, "మీ పేరేకదూ రాధ ?" అడిగాను.

ఆమె ఏదో అనబోయింది కాని అనలేదు. తలూపింది మనిషి నిబ్బరంగా ఉంది.

"ఈ పెళ్లి జరగటానికి వీల్లేదు" గట్టిగా అన్నాను. నా గొంతు నాకే కొత్తగా ధ్వనించింది.

బ్రాహ్మణుడు లేచి కొద్ది దూరంలో చిన్న స్థంభం దగ్గిరకు వెళ్లాడు. మండపంలో గాలి స్థంభించిపోయింది.

కొద్ది క్షణాలు నిశ్శబ్దాన్ని కదిలిస్తూ "ఎందుకు వీల్లేదు ?" నా అంత గట్టిగా అడిగింది రాధ. ఆమె పెదాలు వణుకుతున్నాయి. కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి.

"అవంతే. వీల్లేదు అంటే వీల్లేదు." అన్నాను. నాకు ఆర్గ్యుమెంట్స్ చేయటం చాతకాదు. నా మాట బలహీనంగా ఉన్నప్పుడు అరిచినట్లు మాట్లాడటం నాకు అలవాటు. అలా మాట్లాడటంవలన ఉపయోగాలు లేకపోలేదు. అయితే ఇక్కడ పయిమాట గట్టిగా అన్నానో లేదో ఎవరో నా కాళ్లమీద పడ్డారు. ఈ సంఘటన నేను ఊహించలేదు. ఆశ్చర్య పోతూ నా కాళ్లు తన రెండు చేతులతో పట్టుకున్న ఆవిడవంక చూశాను. ఆవిడకు యాభయి అయిదు సంవత్సరాల వయసు ఉంటుందేమో ఎర్రగా, పొట్టిగా లావుగా ఉంది. ముందు ఆవిడ పెళ్లికొడుకు తాలూకు మనిషి అయి ఉంటుందనుకున్నాను. "బాబూ, ఇనస్పెక్టరు బాబూ ! నీకు తల్లిలాటిదాన్ని, నీ కాళ్లు పట్టుకుని అడుగుతున్నాను. బాబూ ! ఈ పెళ్లి జరగనీయి. అమ్మాయి, అబ్బాయి ఇద్దరూ ఇష్టపడే పెళ్లి చేసుకుంటున్నారు. నువ్వు దయచేసి అడ్డురాకు బాబూ" అంటూ ఏడుస్తూ వేడుకోసాగింది.

కొద్ది క్షణాలపాటు ఏంచేయాలో నాకు తోచలేదు. తేరుకుని కాళ్లు వెనక్కి లాక్కున్నాను. ముందుకు వంగి ఆమె చేతులు తప్పిస్తూ, "లెండమ్మా, తప్పు." అన్నాను.

నా కోరిక

మానవులకు కలకాలం
మధుమాసం కూర్చనా
వలపు తలపు దొంతులను
మనసులలో పేర్చనా

తెలవెన్నెల సాగరాన్ని
చెలువమ్మున చిలికి చిలికి
మానవులకు కలకాలం
వలపు సుధను పంచనా

మలయానిల కైవలిసే
చలదభంగ భంగమ్ముల
మానవులకు కలకాలం
వలపుమునక లొసగనా

మల్లెపూల సౌరభాల
వెల్లివిరియ చల్లి చల్లి
మానవులకు కలకాలం
వలపుమత్తు పెంచనా

పుంస్కోకిల స్వరంతోడ
మరిపించే గళంతోడ
సరిగ మదని సనని దపమ
గరిస సరిగ నాలపించి
మానవులకు కలకాలం
వసంతాన్ని పాడనా
వలపుగీతి కొసరి కొసరి
కలకాలం పాడనా.

— కె. వెంకట శివయ్య

ఆవిడ లేచి కూర్చుంది. ఆవిడ కళ్లు ఎర్రగా నీళ్లతో నిండి ఉన్నాయి.

"మీరు పెళ్లికొడుకుకు ఏమవుతారు ?" అడిగాను.

"ఏమీకాను. పెళ్లికొడుకు ఇల్లుగలావిడను. ఈ ఇద్దరికీ ఒకరంటే మరొకరికి ఎంత ఇష్టమో నీకు ఎలా చెప్పాలో నాకు అర్థం కావటం లేదు" అని రెండు చేతులు జోడించి, "నువ్వీ పెళ్లికి దయచేసి అడ్డం రాకు బాబూ" అంది.

ఆవిడ మాటలకు నా మనసు కరిగిన మాట అబద్ధం కాదు గాని నేను రవంత మెతకబడేసరికి ఇదే అదననుకుని పెళ్లికొడుకు రాధ మెడలో తాళి కట్టేసరికి నాకు పిచ్చెక్కిపోయింది. నా కళ్ల ముందే ఆమె మెడలో తాళికట్టబడిందన్న సంగతి మా ఎ. సి. పి కి తెలిస్తే నన్ను ఎలా రాచిరంపాన పెడతారో నేను ఊహించగలను పిచ్చి ఆవేశంతో ఆమె మెడలో చేయిపెట్టి పసుపుతాడు అందు కున్నాను. నా చేయి వణుకుతోంది. ఒక్క గుంజు గుంజాను. తాడు ఊడి వచ్చింది. పెళ్లికొడుకు నా చేయి పట్టుకుని నన్ను వారించబోయాడు. ఒక్క నెట్టు నెట్టాను. అతను వెనక్కిపడ్డాడు. రాధ పీట మీంచి లేచి ఏడవటం మొదలెట్టేసరికి జి. కె. ముందుకు వచ్చి పెళ్లికొడుకును పట్టు కున్నాడు. జేబులోంచి ఈల తీసి రెండుసార్లు గట్టిగా ఊదాను. పోలీసులు బిలబిలమంటూ లోపలికి ప్రవేశించారు.


పోలీసులను చూడగానే ఒక్కొక్కరే నెమ్మదిగా జారుకోసాగారు. కొద్దిసేపటికి ఆయిదారుగురు తప్ప మండపం లోంచి అందరూ తప్పుకున్నారు. మా బలగం రంగంలో దిగాక నాకు ఎక్కడ లేని ధయిర్యం వచ్చింది. పెళ్లి కొడుకు లేచి నుంచున్నాడు.

"మీ ఇద్దరూ నాతోపాటు పోలీస్‌స్టేషన్‌కు రావాలి" అన్నాను.

రాధ తల అడ్డంగా ఆడించి "దిసీజ్ టూ మచ్. మాడండి మీరు ఇంత అన్యాయం చేయటం మంచిది కాదు. నేను మయినర్‌ని కాను. ఇద్దరం ఇష్టపడే పెళ్లి చేసు కుంటున్నాం..." అంది ఏడుస్తూ.

రాధ ముఖంలోకి చూడటానికి నాకు ధయిర్యం చాలలేదు "నన్ను క్షమించండి. మీరు చెప్పదల్చుకున్నది ఏదయినా ఉంటే వచ్చి పోలీస్ స్టేషన్‌లో మా ఎ. సి. పి. గారు ఉంటారు ... ఆయనకు చెప్పుకోండి..." అని ఆమె జవాబు కయినా ఎదురు చూడకుండా వెనక్కి తిరిగి జి. కె వంక చూసి, "వీళ్లను స్టేషన్‌కు తీసుకురండి" అని బయటకు నడిచాను.

బయటకు వచ్చాక తాళిబొట్టు తాడు జేబులో వేసుకున్నాను. రుమాలు తీసి ముఖం తుడుచుకున్నాను. సిగరెట్ వెలిగించాను. నెమ్మదిగా నడుచుకుంటూ మోటారు సయికిలు దగ్గిరకి వచ్చి నిలబడ్డాను. కొద్దిసేపటికి



మావాళ్ళ నలుగురయిదుగురిని మండపం నుండి బయటకు తీసుకువచ్చారు. వాళ్ళ జీప్ వయిపు వస్తోంటే వాళ్ళను స్టేషన్‌కు తీసుకు రమ్మని డ్రయివర్‌తో చెప్పి మోటారు సయికిలు ఎక్కి స్టార్ట్ చేశాను. సయికిలు ఒక్క కుదుపుతో ముందుకు కదిలింది.

పోలీస్ స్టేషన్ చేరుకుని టీ తెప్పించుకుని తాగాక సిగరెట్ వెలిగించి అలా కూర్చున్నానో లేదో జీప్ వచ్చి స్టేషన్ ముందు ఆగింది. ముందుకు వంగి కిటికీలోంచి బయటకు చూశాను. జీప్‌లోంచి ముందు రాధ దిగింది. ఆమె వెనుక మరో ఇద్దరు పెద్దమనుషులు. ఒక మధ్య వయస్కురాలు దిగారు. వెంకట్రావు రాలేదు.

వాళ్ళు నా గదిలోకి అడుగిడగానే వాళ్ళను కూర్చోమని చెప్పాను. రాధతో వచ్చిన వాళ్ళు కూర్చున్నారు. కాని ఆమె వెంటనే కూర్చోలేదు

"దయచేసి కూర్చోండి. ఆయన ఎందుకు రాలేదు?" అడిగాను.

"ఆయనెవరు ?" అంది రాధ కోపంగా. ఆమె కళ్ళు ఎర్రగా లావుగా ఉన్నాయి.

"ముందు మీరు కూర్చోండి" సౌమ్యంగా అన్నాను.

కూర్చుంది. ముందుకు వంగి రుమాలుతో కళ్ళు ఒత్తుకుంటూ "నన్ను ఇక్కడకు ఎందుకు పిలిపించారు ?" అడిగింది.

"మీరు వెంకట్రావుగారితో పెళ్ళి కాలేదని రాసివ్వండి" అని ఒక కాయితం, బాల్‌పెన్ ఆమె ముందుకునెట్టాను.

"షిట్. నాకు పెళ్ళి అయింది. మీ కళ్ళ ముందే నా పెళ్ళి జరిగింది. కాదా ?"

నేను జవాబు చెప్పలేదు. సిగరెట్‌ను ఏష్‌ట్రే మీద పెట్టాను.

"మీ ఎ. సి. పి. గారు ఉన్నారా?" అడిగింది.

"లేరు."

"ఆయన వచ్చేవరకు మేము ఇక్కడ ఉండాలా ?"

"ఆయన రారు."

"మీరు మా మాటలు వినటం లేదు. ఆయనతో నేను చెప్పుకోవలసింది చాలా ఉంది."

నేను సన్నగా నవ్వి "ఆయనా నాకు మల్లె నిస్సహాయుడు. అంతే. మీరు కాయితంరాసి ఇచ్చి ఈ ముగ్గురిచేత సాక్ష్యాల సంతకం చేయించాక వెళ్ళిపోవచ్చు."

రాధ కొద్ది క్షణాలు మవునంగా ఉండి, "ఈ కాయితంతో మీరేం చేస్తారు ?" అడిగింది.

"మాకు కావాలి."

"మీరు మనుషులు కాదు, రాళ్ళు... నాకు ఒక్క విషయం చెప్పండి. నా పెళ్ళి ఆపించమని మీకు ఎక్కడ నుండి ఆదేశాలు వచ్చాయి ?"

"నాకు తెలియదు"

"మమ్మల్ని విడదీయటం మీకు అన్యాయంగా అవుపించటంలేదూ... ? చెప్పండి! దీనికంతటికీ కారణం మా పెద్దనాన్న నరసింగరావు అని నాకు తెలుసు. నేను మిమ్మల్ని, మీ పరివారాన్ని కోర్టుకు లాగకపోతే నా పేరు రాధ కాదు. గుర్తుంచుకోండి. నన్ను ఇంత హయిరాన పెడుతున్నందుకు నా ఉసురు మీకు తగలక పోదు..." అని తెల్లకాయితం అందుకుని నేను కోరిన విధంగా రాసి సంతకం పెట్టింది. సాక్ష్యులు సంతకాలు చేశారు. ఆమె లేచి వెనక్కి తిరిగింది.

"మాట" అన్నాను.

ఆగింది.

"మీ తాళిబొట్టు తాడు తీసుకువెళ్ళండి" ఆమెకు అందించాను.

ఆమె తీసుకోలేదు "మీ ఎ. సి. పి. చేత నరసింగరావు మెడలో వేయించండి" అని చరచరా బయటకు నడిచింది. ఆమె కూడా వచ్చిన మనుషులు ఆమెను అనుసరించారు. జడివాన కురిసి వెలిసినట్లయింది. తేలికగా ఊపిరి పీల్చుకున్నాను.

అరగంట తర్వాత ఎ. సి. పి. గారి నుండి ఫోను వచ్చింది. జరిగినదంతా చెప్పాక "నువ్వు రేపటి నుండి సెలవులో వెళ్ళిపోతున్నావు. అర్థమయింది కదూ ? సెలవుల్లో నీకు ప్రమోషన్ ఆర్డర్స్ వస్తాయి. నీకు కరీంనగర్ ఇష్టమే కదూ" అన్నాడు.

నాకు ప్రమోషన్ మీద మా ఊరు బదిలీ అవటం ఆశ్చర్యం కలిగించలేదు. ఇందులో ఎవరో చేసిన మెహర్బానీ ఏమీలేదు. ఎప్పుడో రావలసిన ప్రమోషన్ నాకు ఇప్పుడిస్తున్నారు. ఆయనకు ఆ విషయం తెలుసు. నా ప్రమోషన్‌కూ రాధ పెళ్ళికీ ముడి కాకతాళీయం తప్ప ఏమీ కాదు.

ఫోను పెట్టేయబోతూ "నరసింగరావుగారు ఎవరు సార్ ?" అడిగాను.

ఆయన వెంటనే జవాబు చెప్పలేదు. రెండు క్షణాల నిశ్శబ్దం తర్వాత "నాకు తెలియదు" అన్నాడు నాకు ఆయన మాట నమ్మబుద్ధి కాలేదు.

కరీంనగర్‌లో మూడు సంవత్సరాలు పని చేశాక మళ్ళీ హైదరాబాదుకు బదిలీ అయింది. కొత్త స్టేషన్‌లో కుదుటపడ్డాక ఒక సాయంత్రం అయిదు గంటలప్పుడు పడవలాటి కారు మా స్టేషన్ ముందు ఆగింది. కారులోంచి ఒడ్డూ పొడుగూ ఉన్న ఖరీదయిన మనిషి దిగాడు. అతనికి ముప్ఫయి సంవత్సరాలుంటాయి. అతని వెనక దిగిన రాధను చూసి నేను ఆశ్చర్యపడిన మాట అబద్ధం కాదు. వాళ్ళిద్దరూ లోపలికి వచ్చారు. అతను తనను తను పరిచయం చేసుకుని రాధను తన భార్యగా పరిచయం చేశాడు. కూర్చోమన్నాను. కూర్చున్నారు. ఆమె నన్ను గుర్తుపట్టినట్లులేదు.

"మేము ఎయిర్ పోర్టుకు వెళ్తూ పెట్రోలు పోయించుకోవటానికి ఈ వీధి చివర్లో ఉన్న పెట్రోలు బంక్ దగ్గిర ఆగాము. నేను దిగి పెట్రోలు పోయించుకుంటుండగా ఎవరో ఒకతను నా భార్య దగ్గిరకు వచ్చి మెడలోని



డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

బి.వి.ఆర్. – భిలాయ్

నా వయస్సు 42 సంవత్సరములు. 10 సంవత్సరముల క్రితం ఫామిలి ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్నాను. సుమారు ఏడు సంవత్సరములనుండి నడుము, తుంటి భాగములో చాలా నెప్పిగా వుంటోంది డాక్టర్లు ఎక్సరేలు, మైలోగ్రాం ఎక్సరేలు తీయించి చూచినారు. అందులో ఎస్. ఎ. డి. అని వున్నది. మందులు వాడినా నెప్పి తగ్గలేదు. ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్‌కి ఈ నడుమునెప్పికి ఏ మైనా సంబంధం వున్నదా? ఈ నెప్పి తగ్గాలంటే ఏమి చెయ్యాలి?

★ ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్‌కీ నడుము నెప్పికీ సంబంధంలేదు. ఈ నెప్పి తగ్గటానికి పైపూతగా రూబ్నిసాల్ ఆయింట్‌మెంట్ వాడండి. మాత్రల వాడకంవల్ల శరీరానికి ఇతర రోగాలను సంక్రమింపజేయటం జరుగుతుంది. పైగా వాటివల్ల తాత్కాలిక ఉపశమనంమాత్రమే లభిస్తుంది. ఆడవారిలో ఒక వయస్సు దాటిన తర్వాత నడుము నెప్పి రావటం – ఒక విధంగా సహజమే!

ఆర్. వి. ఆర్. – అసుపాక

మా తాతగారికి రక్తపుపోటు జబ్బు వున్నదని డాక్టరుగారు చెప్పారు. మోకాలు వాచి వున్నది. నడుచుటకు చాలా బాధగా వున్నది. అప్పుడప్పుడూ గుండెల్లో పోటు వస్తుందట. రక్తపుపోటుకి మందులు వాడుతున్నాము.

★ రక్తపుపోటు ఉన్నవారు, వారి రక్తపు ప్రమాణాన్ని అదుపులో ఉంచుకోవటం చాలా అవసరం. అలాగే మూత్రపరీక్ష చేయించుకోవటం కూడా అవసరమే! వయస్సు మీరిన వారిలో ఆస్టియో ఆర్త్రైటిస్ వల్ల కీళ్ల వావులు రావటం సహజమే! వాటికి మందులు వైద్యుల సలహా మేరకు వాడుతూ ఉండాలి.

గుండెలో పోటు వచ్చినప్పుడు వైద్యులదగ్గర పరీక్షింప చేసుకోవాలి. వారి సలహా ననుసరించి ఇ. సి. జి. మొదలయిన టెస్టులు చేయించవలసి వుంటుంది.

ఎమ్. ఎన్. ఆర్. – బెంగుళూరు

మలములో నులిపురుగులు నివారణకై మీ సలహా మేరకు 'వైపరజిన్ సిట్రేట్' రెండు బాటిల్స్ 15 రోజులపాటు రోజు రాత్రి రెండు టీస్పూనులు వాడినాను. తాత్కాలికముగా ఉపశమనము పొందినాను. మరల రెండు నెలల పిదప ప్రారంభమయినవి. శాశ్వత నివారణకు సలహా కోరుతున్నాను. వ్యక్తిగత అలవాట్లలో మార్పులు అవసరం అన్నారు. టీ, కాఫీ, సిగరెట్లు అలవాట్లున్నవి. యివి కారణమయి వుండ వచ్చునా? ఇవి మానుకొనవలెనా?

★ మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవటం, మలవిసర్జన సమయంలో పాదరక్షలు వాడటం గోళ్లను కత్తిరించటం, కాయగూరలను బాగా కడిగి వాడటం ఇవి కడుపులో పురుగులు రాకుండా చూసుకోతగిన ముందు జాగ్రత్తలు.

ఒకే కుటుంబంలో కొందరు సభ్యులకి ఈ పురుగులు ఉన్నప్పుడు అందరూ ఒకేసారి పై మందుని వాడటం అవసరం. టీ, కాఫీ, సిగరెట్లు వల్ల ఈ పురుగులు రావు. వీటిని మానటం ఆరోగ్య దృష్ట్యా మంచిదే!

కె.వి.ఆర్. – మాచర్ల

మా స్నేహితుడికి వాతావరణం చల్లగా వున్నప్పుడు తలనెప్పి వస్తుంది. దీనికి కారణం ఏమిటి?

★ ఇది ఒక విధమైన అలర్జీ. అలా జరగటానికి ప్రత్యేక కారణం అంటూ చెప్పలేము. హిస్టమిన్ అనే పదార్థం విడుదల అవటం ఒక కారణంగా కొందరు చెప్పటం జరుగుతుంది.

రూమ్ హీటర్లు వాడటం, ఉలెన్ దుస్తులు వాడటం మూలంగా కొంత ఉపశమనం పొందవచ్చును. ★

కో చె ర గు

మంగళసూత్రం లాక్కుని పారిపోయాడు. అక్కడే మీ కానిస్టేబులు ఒకతను ఉంటే అతనికి చెప్పాను మీ కానిస్టేబులు, మరికొంత మంది దొంగ వెంట పడ్డారు మా మామ గారయిన నరసింగరావుగారి పేరు మీరు వినే ఉంటారు. ఆయన్ని రిసీవ్ చేసుకోవటానికి ఇప్పుడు వెళ్తున్నాము. గంట తర్వాత మళ్లీ వచ్చి మీ ఫార్మాలిటీస్ పూర్తి చేస్తాము. చూడండి! కంప్లెయింట్ కూడా అప్పుడే రాసిస్తాను. వుయ్ ఆర్ ఇన్ ఎ హర్రీ టు గో'' అని నిలబడ్డాడు. రాధకూడా లేచి నిలబడింది.

వాళ్లు వెళ్లిపోయిన పావుగంట తర్వాత కానిస్టేబుల్ రహమాన్ మంగళసూత్రం దొంగిలించిన మనిషిని స్టేషన్‌కు తీసుకువచ్చాడు. వెంకట్రావును గుర్తుపట్టటానికి నాకు సమయం పట్టింది. అతను చాలా మారిపోయాడు. గుడ్డలు మాసిపోయి ఉన్నాయి. గడ్డం పెరిగి ఉంది. కళ్లు లోతుకుపోయి మనిషి సన్నగా ఉన్నాడు. రెహమాన్‌ను బయటకు పంపించి వెంకట్రావును కూర్చోమని చెప్పాను. వెంకట్రావు బెరుకుగా కూర్చున్నాడు. ముందుకు వంగి సిగరెట్‌పెట్టె అతని ముందుకునెట్టి ''సిగరెట్ తీసుకోండి'' అన్నాను.

''థాంక్స్ నేను సిగరెట్లు తాగను.'' అన్నాడు

సిగరెట్‌పెట్టెలోంచి సిగరెట్ తీసి వెలిగించాను. వెంకట్రావును ఎన్నో ప్రశ్నలు వేద్దామనిపిస్తోంది. కానీ అతని పరిస్థితి చూశాక అతని నుండి సంతృప్తికరమయిన జవాబులు దొరుకుతాయని అనిపించలేదు. అయినా చివరకు ''ఇందాక రాధ, ఆమె భర్త శ్రీహరి ఇక్కడకు వచ్చారు'' అన్నాను

వెంకట్రావు తల పయికెత్తి నా కళ్లల్లోకి సూటిగా చూశాడు. కుడిచేతితో జుట్టు సవరించుకుని, ''రాధ ఎవరు?'' అని అడిగి చటుక్కున తల తిప్పుకుని కిటికీలోంచి బయటకు చూడసాగాడు. అతని కళ్లల్లో తిరుగుతున్న నీరు నేను చూడటం అతనికి ఇష్టంలేదనుకుంటాను.

అరగంట తర్వాత ఎయిర్‌పోర్ట్ నుండి రాధ ఫోను చేసింది.

''దొంగ దొరికాడు. మీ సొమ్ముకూడా దొరికింది. ఎయిర్‌పోర్ట్‌నుండి మీరు ఇంటికి వెళ్తూ కలక్ట్ చేసుకోండి.'' అంటుంటే నా మాటలకు అడ్డు తగులుతూ ''నాకో సహాయం చేసిపెట్టండి.'' అంది

''చెప్పండి.''

''ఇప్పుడు వెంకట్రావు ఎక్కడ వున్నాడు?''

''నా ఎదురుగా కూర్చుని ఉన్నాడు.''

''మేము మీ స్టేషన్‌కు వచ్చేలోగా వెంకట్రావును వదిలిపెట్టేయండి. ప్లీజ్.. అతను మా పెద్దనాన్న కంటబడితే ఎంత గొడవ అవుతుందో నేను ఊహించగలను'' రెండు క్షణాల నిశ్శబ్దం తర్వాత ఫోను కట్ అయింది. ★

అల్సర్‌లకి చిట్కా!

పొట్టలో అల్సరు శరీరం పొందే అలసట వల్లను, శ్రమవల్లనూ కూడా ఏర్పడుతుందట. ఆల్కహాలు, బాగా వేయించిన పదార్థాలు తినడం వలనా, కూడా అల్సర్ ఏర్పడుతుందట. విశ్రాంతి మనశ్శాంతి అనే రెండూ అల్సర్లు తగ్గడానికి చాలా అవసరమని వైద్యవేత్త లంటున్నారట.

కొండచిలువ తిండి!


కొండచిలువ అతి పెద్దది ఎనిమిది మీటర్ల పొడవుంటుందట. ఇది చిన్నసైజు లేడిని అతి సునాయాసంగా గుటకాయస్వాహా చేయగలదట. పట్టుబడితే కొంచెం కష్టంమీద ఆవును కూడా లాక్కుని తంటాలుపడి, చెట్టుకు చుట్టుకు అరగించుకుంటుందట.

ప్రధాని తాళం చెవుల గల్లంతు!

బ్రిటిష్ ప్రధాని నివాసపు తాళాలు ఎవరో ఎత్తుకుపోయారట. ప్రధాని కూతురు మిస్ కరోక జర్నలిస్టట. ఆమె చేతి సంచిలోని తాళాలను ఆ చేతి సంచితోపాటు ఎవరో ఎత్తుకు పోయారట. ఇది చాలా దారుణ అన్యాయమని అధికారులన్నారట. దొంగకి యింగితమెందులకు.

సిటీబస్సుల్లో దొంగ టిక్కట్లు!

రోమ్ నగరంలోని సిటీబస్సులో ప్రయాణం చేసేటపుడు యిచ్చే టిక్కట్లను వో గాంగు దొంగతనంగా అచ్చువేసి, కండక్టర్ల సహాయంతో చలామణి చేస్తోందట. దీనివల్ల బస్సు టిక్కట్లు ఖరీదు పెంచినా ఆదాయం ఐసుముక్కలా కరిగి తక్కువైపోతోందని అధికారులు కుయ్యో మంటున్నారట ప్రతి అయిదు టిక్కట్లకూ వో దొంగ టిక్కట్లు చలామణి అవుతోందని అంచనాలు వేసినా, ఇంతవరకూ ఆ గ్యాంగును పట్టుకోలేకపోయారచటి పోలీసులు





నష్టానికి ముగ్గురి బలి!

ఆత్తూరు [తమిళనాడు] కు చెందిన ఇళంగోవన్ అనే ఆతను, తన భార్య సావిత్రిని, ఇరవై రోజుల పసిగుడ్డు గారినీ తీసుకుని, సేలంలో వున్న తన మామగారింటికి వచ్చి డాబా మీద రాత్రి పడుకున్నారట. తెల్లవారింతసేపటికి దిగిరాబోయేసరికి మామగారు పైకెళ్ళి చూస్తే ముగ్గురూ చచ్చివున్నారట. తన బంగారు నగల షాపులో తీరని నష్టవచ్చిందనీ, తాను బంగారం పట్టినా బూడిదవుతూ వచ్చిందనీ ఆ ఇళంగోవన్ రాసిన వో వుత్తరంలో వున్నదట. ఆతని పెద్ద కూతురు పదేళ్ళ మాలిని తాతగారితో వుండడం వల్ల ఆ రోజే వచ్చిన తలిదండ్రులతో రాత్రి పడుకునే వరకూ ఖబుర్లు చెప్పి, ఆనక తాత పక్కన పడుకుందట. లేకపోతే ఆ పిల్లనూ చంపేసుండేవాడట.

పోలీసుకి వ్యతిరేకంగా ప్రదర్శనలు!

మార్చి 10వ తేదీన వుదయం ఏడున్నరకు బెంగుళూరు శివాజీనగర్ ప్రాంతంలో నివసించే సయ్యద్ ఉమర్ అనే 25 ఏళ్ళ వ్యక్తిని వో ముగ్గురు పోలీసులొచ్చి స్టేషనుకు రమ్మని తీసుకు వెళ్ళారట. ఆనక సాయంత్రం అయిదున్నరకు పోలీస్టేషనునుంచి వో కానిస్టేబులు ఉమర్ ఇంటికివెళ్ళి ఆతని తండ్రి సయ్యద్ జాఫర్‌తో మీ అబ్బాయి విక్టోరియా ఆసుపత్రిలో చని పోయాడు అని చెప్పాడట. పోలీసు కథనం ప్రకారం ఉమర్ గుండెపోటుతో బాధపడేసరి కాసుపత్రికి తీసుకువెళ్తే అక్కడ చనిపోయా డనిట. కానీ ఉమర్ శరీరంమీద కవుకుదెబ్బ లున్నాయనీ, ఆతను పోలీసులచేతులో దారుణంగా తన్నులుతిని, చనిపోయాడనీ జనం పెట్రేగిపోయి బెంగుళూరులో ప్రదర్శనలూ, ఆర్భాటాలూ చేశారు – పోలీసులు కాల్పులూ చేశారు.

ఆశ్రమంలో అతివ అపహరణ!

హుబ్లి [కర్నాటకం]లోని సిద్ధార్థ మఠం లోకి మొన్న 4వ తేదీ [మార్చి] పట్టపగలు కొందరు దోపిడి దారులు జొరపడి, లోనివారిని హడలకొట్టి ఆ ఆశ్రమంలోని వొకామెను, ఆమెతోపాటు కొంత నగా నట్రా కూడా ఎత్తుకు పోతూపోతూ, శీఘ్రంగా పోడానిగ్గాను ఆశ్రమం కారు తస్కరించి అందులో పారిపోయారట.

అరగింపుకు ముందు ఆరాధన!

అలనాటి ప్రఖ్యాత రాజకీయవేత్త ఆలివర్ క్రామ్‌వెల్ రోజూ భోజనానికి ముందు భగవంతుణ్ణి తలుచుకుని భగవంతుడా కొంత మందికి తిండీ వుండి, తింటే అరగదు, మరి కొంతమందికి తిండే వుండదు. నాకు రెంటినీ ప్రసాదించావు. నీకు సదా కృతజ్ఞుడను అని నమస్కరించి ఆనకే తినేవాడట.



కులవృత్తికి స్వస్తి చెప్పిన దేవదాసీలు!

కర్నాటక రాష్ట్రం దేవదాసి కుటుంబాలలోని యువతులు తమ కులవృత్తికి స్వస్తి చెప్పి, వివాహం చేసుకోడానికి కర్నాటక ప్రభుత్వం సహాయం చేస్తోందట. బళ్ళారి, రాయచూరు జిల్లాలలోని గ్రామాలకు చెందిన వో యాభైమంది దేవదాసీలు మొన్న వుమ్మడిగా వివాహాలు చేసుకున్నారట. ఈ వివాహాలకు ప్రభుత్వం లక్షా యాభైమూడువేల రూపాయలు ఖర్చు చేసిందట.

స్కూలు పిల్లల ప్రపంచ జ్ఞానం!

వెస్ట్ బెర్లిన్ స్కూళ్ళలో చదివే పిల్లల ప్రపంచ జ్ఞానం పరీక్షించాలని ప్రభుత్వం వో సర్వే చేసిందట. అందులోని ప్రశ్నలలోని వో ప్రశ్న చావు అనేది ఎలా వస్తుంది అనిట. ఈ ప్రశ్నకు ''చావు హత్యవల్ల వస్తుంది. మర్డర్; ఢుమిల్; ఢుమిల్; అంతే అని పిల్లలంతా ముక్త కంఠంతో చెప్పినట్టు చెప్పారట. దీనిక్కారణం సినిమాలూ, టెలివిజనులు, వాటిలో ఎప్పుడూ క్రయిమ్ సినిమాలే కారణమని ఆ సర్వే నివేదించిందిట. ★

ఈ రాగానికదే తాళం

చక్కిలం విజయలక్ష్మి

9

మరునాడు ఉదయమే ప్రయాణమై పుట్టింటికి వెళ్ళిపోయింది పద్మిని.

*   *   *

క్రికెట్ మేచెస్‌కు బొంబాయి వెళ్ళిన మన్‌మోహన్ ఆ రోజే తిరిగి వచ్చాడు రాగానే స్నానం చేసి ప్రయాణ బడలిక తీర్చుకుని ఫ్రెష్‌గా తయారై బయటకు వెళ్ళడానికి క్రిందికి దిగి వచ్చాడు. అతనింకా మెట్లమధ్య వుండగానే హాల్లోని ఫోన్ మ్రోగింది.

చకచకా మెట్లు దిగివచ్చి రిసీవర్ చేతిలోకి తీసుకున్నాడు.

పద్మిని తండ్రిగారు చేసిన ట్రంకాల్ అది. మన్‌మోహన్ స్వరం వినగానే ఆయన అన్నాడు "ఏమిటయ్యా అల్లుడూ ఇది! ప్లాస్టిక్ పువ్వు కోసం పారిజాతాన్ని పారవేసుకోవటం ఏమైనా తెలివైన పనేనా? అమ్మాయి ఎంత బాధ పడ్తే ఇలా అర్ధాంతరంగా వచ్చేస్తుంది! నీకూ, మీ వాళ్ళకూ అంత ఇష్టమైతే నెమ్మదిగా నచ్చ చెప్పుకోవాలి గానీ ఇంటి కోడల్నీ, నిండు గర్భవతినీ అవమానించి పంపిస్తారా! ఇదేమైనా న్యాయమా?

మన్‌మోహన్‌కేమీ అర్థం కాలేదు.

"మీ రనేదేమిటో నాకేమీ అర్థం కావటం లేదు మామగారూ. దయచేసి వివరంగా చెప్పండి" అన్నాడు.

"బాగుంది అల్లుడూ. కథంతా నడిపి ఇప్పుడు నాకేమీ తెలీదంటే నమ్మమంటావా? ఏదో మీ కుటుంబానికి కోడలయింది కాబట్టి, మీ కుటుంబం మీద వున్న అభిమానంతో జయంతి లాంటి దిక్కూ, మొక్కూ, చదువూ సంస్కారం లేని పిల్ల తన మరిదికి జీవిత భాగస్వామి అవుతుందంటే మనసొప్పక తన అసమ్మతి తెలిపినంత మాత్రాన."

ఇక వినలేదు మన్‌మోహన్. రిసీవర్ దబ్బున క్రెడిల్ చేసి "అమ్మా అమ్మా" అంటూ కేకలేస్తూ తల్లిగదివైపు పరుగెత్తాడు.

*   *   *

జరిగిన విషయాలు తెలిసి విజయ గర్వంతో కాన్పు అయిన నెల లోపలే తిరిగి వచ్చింది పద్మిని.

పద్మిని చూపుల్ని తట్టుకోవటం ఈసారి మరీ కష్టంగా వుంది జయంతికి. ఇదివరకు గతి

(గత సంచిక తరువాయి)

లేక తమ ఇంట్లో పడివున్న మనిషిలా చూసేది. ఇప్పుడు 'అమ్మ ని దురాశ కాలిపోనూ! ఎంతటి జాణవు! అయినా ఏమయిందిలే! నీ లాంటి కుక్కకు సింహాసనం అబ్బుతుందా నీవు కోరినంత మాత్రాన' అన్న భావం ఆ చూపుల నిండా నిండి వుంటుంది.

జయంతికి ఈ పరిస్థితి ప్రాణ సంకటంగా తయారయింది. అనుకున్నది ఒకటి. అయినది మరొకటి. మరిప్పుడు తనిక్కడ వుండాలా? ఇక్కడుండిన వుద్దేశం నెరవేరనప్పుడు ఇంకా వుండటం మొండిగా పడి వుండటమే అవుతుంది. మరి వెళ్ళిపోవాలా? అనుకున్నది జరగకపోయి నంత మాత్రాన వెంటనే వెళ్ళిపోవటం తన ఆగ్రహంగా, అసహనంగా భావించబడుతుందేమో!

జయంతి ఎటూ తేల్చుకోలేకపోయింది.

10

గీత పుట్టినరోజు సందర్భంగా ఏవో వస్తువులు కొనడానికి గీత, జయంతి షాపింగ్‌కు బయలుదేరారు. చీకటి పడటానికి ఇంకా చాలా సమయం వుండటంవల్ల నెమ్మదిగా నడుస్తూనే వచ్చారు.

జరిగినకథ—3: ప్రముఖ ఇండస్ట్రియలిస్ట్ రఘునాథరావుగారు జయంతిని తన ఇంటికి తీసుకొనివచ్చి, భార్య సుమిత్రకు పరిచయం చేస్తారు. ఆమె జయంతిని గుర్తిస్తుంది. తరువాత ఇంటిలోని సభ్యులకు ఒక్కొక్కరికి జయంతిని పరిచయం చేస్తారు. జయంతి మరునాడు ఒక్కొక్కరి గది పరిశీలిస్తూ మన్‌మోహన్ గదిలో అతని ఫోటోను చూస్తుంది. వారం రోజుల్లో ఆ ఇంటికి పరిసరాలకి అలవాటు పడుతుంది జయంతి. జయంతిని కొత్త వంటమనిషి అన్నందుకు మన్‌మోహన్‌ను గట్టిగా కోప్పడుతుంది సుమిత్రమ్మ. గీత, జయంతి స్నేహంగా ఉండటం పద్మినికి నచ్చదు. పద్మిని తండ్రి తన తమ్ముడి కూతురుని మన్‌మోహన్‌కు చేసుకొమ్మని రఘునాథరావుగారిని అడుగగా ఆయన మనూకి జయంతితో సంబంధం స్థిరపడినట్లు చెపుతారు. ఈ మాట విని పద్మిని జయంతి విషయం తేల్చిచెప్పమని భర్తని నిలదీస్తుంది.

హఠాత్తుగా అడిగింది గీత "జయంతీ, నీవింత అందంగా వున్నావు కదా? మనూ అన్నయ్య ఎందుకు వద్దన్నాడంటావ్?"

ఈ ప్రసక్తి గీత ఇలా తీసుకురావటం జయంతికి ఎంత [illegible]ం నచ్చలేదు. కానీ 'ఆ ప్రసక్తి తేకు' అని ఆ విషయంలో తనకేదో నిరాశ కలిగినట్లు బయటపడటం కూడా జయంతి కిష్టంలేదు అందుకే ఆ విషయంలో తనకు పెద్ద ఆసక్తి లేదన్నట్లుగా రోడ్డు కిరుప్రక్కలా వున్న షాపుల్లోకి దీక్షగా చూస్తూ "వివాహానికి అందం ఒక్కటే ఆలంబన కాదు" అంది.

"అందం విషయం పక్కనుంచు. అన్నయ్య అసంతృప్తి పడటానికి నీలో లోటేమీ లేదు కదా?" అంది గీత.

"ఎందుకు లేదు? మీ అన్నయ్య అమితంగా ఇష్టపడే క్రికెట్ గురించి నాకేమీ తెలియదు. అంతేకాదు. చదువులో, సంస్కారంలో, ఆస్తిలో. అంతస్తులో దేనిలోనూ సాటిరాను" చిరునవ్వు నవ్వింది జయంతి.

"అయితే నేనొకటి అడుగుతాను. ఏమీ అనుకోవు కదా?"

"ఊహూ. అడుగు" కుతూహలంగా చూసింది జయంతి.

"దేనిలోనూ సాటిరానని అంటున్నావు కదా! మరి ఎలా ముందుకు వచ్చావు? ఇప్పుడు చూడు ఎంత బాధ!" సిన్సియర్‌గా బాధ పడ్తూ అంది గీత.

"ముందుగా చివరి విషయం చెప్పనీ. నీవన్నట్లు నాకేమీ బాధలేదు. ఎందుకంటే మీ మనూ అన్నయ్యను నేనేమీ ప్రేమించలేదు. అతనే కావాలని తహతహ లాడిపోలేదు. మామయ్య తీసుకువస్తే వచ్చాను. ఇక సాటిరాని విషయం అంటావా? చదువు, సంస్కారం, ఆస్తి, అంతస్తు— ఇలాంటివి వివాహానికి ఎంత ప్రతిబంధకాలవుతాయో ఒక్కోసారి ఇలాంటి ఏ శక్తి వివాహానికి అడ్డంకి కాలేదు. ఆ వుద్దేశంతోనే నేనిక్కడికి వచ్చాను. అంటే మీ మనూ అన్నయ్యకు నా విషయం పూర్తిగా తెలుసనీ, అతనికి ఇష్టమేననీ భావించి వచ్చాను. అతనికి నా విషయం గురించి ఏమీ తెలీదనీ, నేనంటే ఆసక్తి లేదనీ ఇప్పుడు తెలిసింది. మీ మనూ అన్నయ్య మంచి పనే చేశాడు. మొహమాటంతో ఇష్టంలేని విషయాన్ని ఇష్టమున్నట్లుగా నటించటమంత మూర్ఖత్వం మరొటి లేదు. ఈ విషయంలో మీ అన్నయ్య నాకెంతో నచ్చాడు"

''నాకు మాత్రం నచ్చలేదు'' పెదిమ విరుస్తూ అంది గీత.

''ఏం ?'' గీత వైపు చూస్తూ అంది జయంతి.

''ఆస్తి, అంతస్తు పక్కనుంచు. ఎక్కువగా చదువుకోలేదని చెబుతావు గానీ నీకు తెలిసిన విషయాలు పెద్దన్నయ్యకు కూడా తెలియవని పిస్తుంది. ఇక సంస్కారమంటావా ? నిన్ను చూశాకే సంస్కారానికి అర్థం తెలిసింది నాకు. నిజంగా నేను మగాణ్ణి అయివుంటే నేనే నిన్ను పెళ్ళాడి వుందును'' కిలకిల నవ్వింది గీత.

జయంతి కూడా నవ్వుతూ '' కొంటె '' అంది.

అంతలో వాళ్ళ పక్కన ఓ కారు వచ్చి ఆగింది. కార్లోకి చూసిన గీత ''వదినా'' అంటూ సంతోషంగా కేకపెట్టింది.

''షాపింగా ?'' జయంతిని ఓరగా చూస్తూ అడిగింది పద్మని.

ఔనన్నట్లుగా తల వూపింది గీత.

''నడుచుకుంటూ రావటం ఎందుకు ? నాకు చెప్తే ఇద్దరం వచ్చేవాళ్లం కదా ? రా, కారెక్కు'' చిరాగ్గా అంటూ డోర్ తెరిచి పట్టుకుంది పద్మని.

గీత కారెక్కి పద్మని వైపు జరుగుతూ ''రా జయంతీ'' అంది.

జయంతి తన కారు ఎక్కడం ఇష్టంలేని దానిలా ''మనమే దిగుదాం పద. ఎటూ షాపింగ్ చేసుకోవాలిగా.'' అంటూ కాస్త దూరంలో కారు పార్క్ చేసి దిగింది పద్మని.

ముగ్గురూ బట్టల షాపుల కేసి నడిచారు.

పద్మని, గీత కావలసిన బట్టలు తీసుకున్నారు. గీత జయంతినీ తీసుకొమ్మందిగానీ జయంతి మౌనంగా తిరస్కరించింది.

బట్టలన్నీ అట్టపెట్టెల్లో ప్యాక్ చేస్తున్నారు. అంతలో గీత ఆ షాపు పక్కనున్న ఫ్యాన్సీ షాపులో వేనిటీ బ్యాగులు చూసి వద్దామని వెళ్లింది. పద్మని షాపు కౌంటర్‌లో డబ్బులిస్తూ ''జయంతీ, ఈ పెట్టెలు తీసుకో'' అంది.

షాపతను ''మా కుర్రాడు తెస్తాడులెండమ్మా'' అన్నాడు వినయంగా.

''ఫరవాలేదు. థేంక్స్'' అంది పద్మని.

సందిట్లో పట్టనన్ని పెట్టెలు అతికష్టం మీద పేర్చుకుని పద్మని వెనక బయలుదేరింది జయంతి. బయటకు రాగానే జయంతిని చూసిన గీత ''అరె ! నీవు తెస్తున్నావేమిటి ! సర్లే, నాకూ రెండివ్వు'' అంది.

''మనం బ్యాగ్స్ చూద్దాం. జయంతీ ఆ ప్యాకెట్లు తీసికెళ్లి కార్లో పెట్టు'' అంది పద్మని.

అప్పుడే ట్యుటోరియల్ కాలేజీ నుండి అటువైపుగా వస్తూన్న హరి కళ్లలో పడింది ఆ దృశ్యమంతా. ఒక చివరగా సైకిల్ ఆపుకుని మౌనంగా చూడసాగాడు. పద్మనిపై అతనికి పట్టరాని కోపం వచ్చింది.

ప్యాకెట్లు కార్లో పెట్టి మళ్లీ గీత వాళ్ల దగ్గరకు వచ్చింది జయంతి. అంతలో పద్మని మంచి ఖరీదైన బ్యాగ్ సెలెక్ట్ చేసి వుంచింది. జయంతి రాగానే చూపుతూ ''ఈ బ్యాగ్ బాగుంది కదూ? గీత బర్త్‌డేకు నా ప్రజంటేషన్. అన్నట్లు నీవేమీ ఇవ్వవా ?'' అంది అతి సాధారణంగా అన్నట్లుగా.

పద్మని వూహించినట్లుగా జయంతి ముఖం మాడిపోలేదు చిన్నగా నవ్వుతూ ''ఇస్తాను'' అంది.

''మరయితే తీసుకో'' అంది పద్మని.


''తీసుకున్నాను. ఇంట్లో వుంది.''


''అమ్మదొంగా ! నాకు చెప్పనేలేదు'' అంది గీత.

నవ్వి వూరుకుంది జయంతి.

ముగ్గురూ మళ్లీ కారుకేసి నడిచారు.

పద్మని స్టీరింగ్ ముందు కూర్చుని ఇంజన్





'సాహిత్యంలో — సంప్రదాయం — ప్రగతి' గ్రంథాన్ని కాకాని పౌర గ్రంథాలయం విజయవాడలో ఇటీవల ఆవిష్కరించిన సందర్భంగా ప్రసంగిస్తున్న శ్రీ ఎమ్. కాశీవిశ్వేశ్వరరావు ప్రిన్సిపాల్, సిద్ధార్థ కళాశాల (ఆవిష్కర్త). శ్రీయుతులు కొల్లూరి కోటేశ్వరరావు, కోపూరు వెంకటసుబ్బారావు, టి. ఎల్. కాంతారావు, వి. రాఘవాచారి, డాక్టర్ సి. నారాయణరెడ్డి, ఇంద్రగంటి శ్రీకాంత్‌శర్మగార్లని చిత్రంలో చూడవచ్చు.

స్టార్ట్ చేసింది. గీత అటువైపునుండి వచ్చి కారెక్కి జయంతి కోసం స్థలం వదులుతూ పద్మిని వైపు జరిగింది. ఇంతలో హఠాత్తుగా కారు కదిలింది. గీత "జయంతి, జయంతి వదినా" అని కంగారుగా అంటూండగానే కారు ముందుకు దూసుకుపోయింది!

నిశ్చేష్టురాలై నిలబడిపోయింది జయంతి.

వీళ్లవైపే చూస్తూ నిలబడ్డ హరి కూడా క్షణంలో జరిగిపోయిన దానికి తెల్లబోయాడు. తెల్లగా పాలిపోయిన ముఖంతో చేష్టలుడిగి నిలబడి పోయిన జయంతిని చూస్తే అతనికి జాలివేసింది.

దగ్గరకు వచ్చి నిలబడిన హరిని చూసి వులికిపడింది జయంతి.

"ఇక్కడ నిలబడ్డావేం జయంతీ ?" అని అడిగాడు హరి.

ఒక్కక్షణం తడబడి చెప్పింది జయంతి "గీత, నేను షాపింగుకు వచ్చాము. ఈ రష్‌లో... విడిపోయాము."

భారంగా నిట్టూర్చాడు హరి.

"ఇంటికి వెళ్దామా ?" అన్నాడు.

గీత కోసం చూద్దామని అనలేదు జయంతి. హరి పిల్చిన టాక్సీలో మౌనంగా ఎక్కికూర్చుంది. ఇంటికి వచ్చేదాకా హరి ఏమీ మాట్లాడలేదు. టాక్సీ దిగబోతూ అన్నాడు "పద్మిని తరఫున నేను క్షమాపణ అడుగుతున్నాను జయంతీ. దయచేసి క్షమించు."

నిర్విణ్ణురాలయింది జయంతి.

11

రాత్రి ఆలస్యంగా గదిలోకి వచ్చాడు హరి. తగూ పెట్టుకోవడానికి తయారుగా వున్నట్లుగా మంచం నడి మధ్యన కాళ్లకు చేతులు చుట్టి కూర్చుని వుంది పద్మిని.

ఈ రాగానికదే తాళం

పెదిమల మీదికి నవ్వు తెచ్చుకుంటూ అడిగాడు "ఇంకా నిద్రపోలేదా ?"

"ఏం ? నిద్రపోయి వుండాలనే ఇంత ఆలస్యంగా వచ్చారా ?"

"దిద్దవలసిన పేపర్లు చాలా వున్నాయి. నీకు నిద్రాభంగమని నా గదిలోనే వుండి పోయాను" కూజాలోని నీళ్లు వంపుకుంటూ అన్నాడు హరి.

వ్యంగ్యంగా నవ్వింది పద్మిని.

"భార్య నిద్రపోయేదాకా శబ్దం చేయకుండా దూరంగా వుండిపోవడమే కాబోలు భర్త బాధ్యత,"

చురుగ్గా చూశాడు హరి.

"భర్త బాధ్యతేమిటో గుర్తు చేయవలసినంత అర్భకుణ్ణి కాను కానీ పడగ్గదిలోకి వచ్చిన భర్తను చూసి పరవశించిపోయే మామూలు భార్యవు కాదుకదా నీవు,"

"రసికత్వం లేని మగాణ్ణి చూసి భార్య అయితేమాత్రమేం, పరవశించాలనిఎక్కడుంది?" ఈసడింపుగా అంది పద్మిని.

చెర్నాకోల దెబ్బతిన్న వాడిలా నివ్వెర పోయాడు హరి. అతని అహం దెబ్బతింది.

"ఎంత రసికత్వం వున్నవాడైనా గొంగళి పురుగుతో సరసమాడడు" అన్నాడు.

అపర కాళిలా లేచింది పద్మిని.

"ఏమిటీ! నేను గొంగళి పురుగునా! అందుకే కాబోలు ఆ సీతాకోకచిలుకను టాక్సీలో ఎక్కించుకుని తిప్పుతున్నారు."

హరి ముఖంలోకి రక్తం పొంగి వచ్చింది. కళ్లు నిప్పుల్లా ఎర్రబారాయి. పిడికిళ్లు బిగుసుకున్నాయి. కానీ అతి బలవంతంమీద ఆవేశాన్ని అణచుకున్నాడు.

"చూడూ, నీలో సంస్కారం ఎటూలేదు. కనీసం సభ్యతగా మాట్లాడ్డమైనా నేర్చుకో" అన్నాడు మెల్లగా.

"భర్త తప్పులు చేస్తూ వుంటే నోరు మూసుకుని పడి వుండటమేనా మీరు చెప్పే సభ్యతకు అర్థం ?"

"తప్పొప్పులకు అర్థం కూడా తెలీని నీతో మాట్లాడ్డం శుద్ధ దండగ." మంచంమీద వాలిపోయి కళ్లమీద చేయి అన్చుకున్నాడు హరి.

"అర్థాంతరంగా మౌనం వహిస్తే తప్పు ఒప్పయిపోదు. ముందిది చెప్పండి. ఆ జయంతిని టాక్సీలో ఎక్కించుకు రావడంలో మీ వుద్దేశం?"

కళ్ళమీది నుండి చేయి తీసి పద్మినీకేసి తీవ్రంగా చూశాడు హరి.

"కొత్త అమ్మాయిని నీవు నడిరోడ్డు మీద వదిలి రావడంలో వున్న వుద్దేశం ..."

హరి మాటలు పూర్తి కానేలేదు. "ఏం ? అది చెప్పిందా నేను వదిలి వచ్చానని ? అది చెప్పగానే మీరు నమ్మారా ?"

భార్యకేసి అసహ్యంగా చూశాడు హరి. విసురుగా మంచంమీంచి లేచి, జోళ్లు వేసుకుని గుమ్మం వైపు నడిచాడు. గుమ్మం దాటబోతూ వెనుదిరిగి అన్నాడు "నీవు చూసుకుని చూసుకుని మురిసిపోయే సంపద లేకపోవచ్చు గానీ నీ చుట్టు పక్కల ఎక్కడాలేని సంస్కారం అనేది ఆ అమ్మాయిలో పుష్కలంగా వుంది. ఇంతవరకూ జయంతని నీవు వదిలి వచ్చిన విషయం నిన్నెందుకు అడగలేదో తెలుసా ? ఆ అమ్మాయి సంస్కారానికి తలవంచి. నా భార్యకు సంస్కారం ఇలా మరీ బయట పడిపోతుందని వెరచి."

గుమ్మం దాటి వెళ్లిపోయాడు హరి.

* * *

ఆ రోజే గీత పుట్టినరోజు. అందరిలోకీ చిన్నది కావడం, ఒక్కతే ఆడపిల్ల కావడం, ఆ అమ్మాయి ఎలా పెరుగుతోందో అలా సంపారం పెరగడం— ఈ అన్ని కారణాల వల్ల కూతురి పుట్టినరోజు వేడుక కాస్త ఆడంబరంగానే జరుపుతారు రఘునాథరావుగారు.

ఆ రోజు కూడా యథావిధిగా చాలా మంది ఆహూతులు వచ్చారు. తోటలోనే అక్కడక్కడా కుర్చీలు, టేబుల్స్ వేసి డిన్నర్‌కు అరేంజ్ చేశారు. డిన్నర్ తీసుకుంటూనే లలిత సంగీతం, మిమిక్రీలాంటి ఏర్పాటు చేసిన కార్యక్రమాలు చూడ్డానికి అనువుగా తోటలోనే చిన్న డయాస్ అరేంజ్ చేశారు. ఇంటి ఎలివేషన్‌కు, చెట్లకు అలంకరించిన రంగురంగుల విద్యుద్దీపాలతో ఆ ప్రదేశమంతా పట్టపగలులా వుంది.

కార్యక్రమమంతా గీత స్నేహితులు, పద్మిని నిర్వహిస్తున్నారు. అతిథులు వచ్చేవరకు అన్ని పనులూ చూసుకున్న జయంతి ఆ తర్వాత ఓ మూలగా వెళ్లి కూర్చుంది. డయాస్ మీది కార్యక్రమంలో వేలు పెట్టే సాహసం చేయలేదు. ఎందుకంటే అక్కడ పద్మిని వుంది. అతిథుల్ని

ఆహ్వానించే పని తీసుకున్న సుమిత్రమ్మ, రఘునాధ రావు గార్లు వాళ్ళతో పాటే వచ్చి కుర్చీల్లో ఆశీనులయ్యారు.

గీత బర్త్‌డే కేక్ కట్‌చేయడం ముగిసింది. ఇక జరుగబోయే కార్యక్రమం కోసం స్టేజి క్లియర్ చేయవలసి వుంది. అందుకని గీత లేవబోగా పద్మిని వారించి మైక్ ముందుకు వచ్చి నిలబడింది.

న్యూస్‌పేపర్‌తో వీలైనంత అందంగా ప్యాక్ చేసిన చిన్న ప్యాకెట్ పట్టుకుని ఓ మూలగా వున్న కుర్చీలో ఒదిగి కూర్చున్న జయంతిని పద్మిని చాలా సేపటిగా గమనిస్తూనే వుంది. ఎవరూ లేకుండా చూసి దాన్ని గీత చేతిలో పెట్టాలని జయంతి వుద్దేశం. అయితే ఆ బహుమతేమిటో నలుగురిలో బయటపెట్టి జయంతి చిన్నబోయేలా చేయాలని పద్మినిలో ఓ క్రూరమైన ఆలోచన మొలకెత్తింది. ఆమెకు తెలుసు అదేదో చవకరకపు వస్తువై వుంటుందని.

మైక్ ముందు నిలబడ్డ పద్మిని జయంతి వైపు చూస్తూ "ఇప్పుడు జయంతి ఓ అపురూపమైన బహుమతిని గీతకు అందజేస్తుంది" అంది.

పద్మిని ఏది చెబుతుందా అని శ్రద్ధగా వింటున్న జయంతి వులికిపడింది. చేతిలోని పాకెట్ మీద వేళ్ళు బిగుసుకున్నాయి. ఇదేదో ముందుగానే అనుకున్న కార్యక్రమంలా అందరూ ఆసక్తిగా చూడసాగారు.

జయంతికి లేవక తప్పిందికాదు.

సామాన్యమైన దుస్తుల్లో, భుజాల నిండుగా పైట కప్పుకుని, బాపూ బొమ్మలా స్టేజీ మీదకు నడచివస్తున్న జయంతిని, ఆమె చేతిలోని ప్యాకెట్‌ను అందరూ విచిత్రంగా చూస్తూ వుండిపోయారు.

డయాస్ మీదకు వచ్చిన జయంతి శుభాకాంక్షలతో ప్యాకెట్‌ను గీత కందజేసింది. గీత చిరునవ్వుతో థేంక్స్ చెప్పింది. పద్మిని అంతటితో వూరుకోలేదు. గీత చేతిలోని ప్యాకెట్‌ను అందుకుని ఆహూతులకేసి చూస్తూ "ఇప్పుడు మీరీ బహుమతిని తిలకించవచ్చు" అంటూ ప్యాకింగ్ వూడదీసింది.

అందులోని వస్తువును చూడగానే అతిధు లందరూ హర్షధ్వానాలు చేయడం, పద్మిని ముఖం వెలవెలబోవడం చూసిన హరి లోలోపల నవ్వు కోకుండా వుండలేకపోయాడు.

జయంతి తనతోపాటు తన పాత ట్రంకు పెట్టెలో తెచ్చుకున్న మూడు కోతుల బొమ్మ అది.

డబ్బుతో తప్ప వస్తువును విలువ కట్టలేని ఈ ఖరీదైన అతిధులకు తన అభిరుచి నచ్చటం, ప్రశంసా పూర్వకంగా హర్షధ్వానాలు చేయటం చూసి జయంతి ఆశ్చర్యపోయింది. గీతకు తను విలువైన బహుమతే ఇచ్చాననే తృప్తి కలిగింది.

పద్మిని నివ్వెరపాటులోంచి క్షణంలో తేరుకుంది. ఈ ఓటమిని అంగీకరించటానికి ఆమె మనసు సుతరామూ అంగీకరించటం లేదు. అతిధుల ఆనందాన్ని తానూ పంచుకుంటూన్నట్లుగా ముఖానికి చిరునవ్వు పులుముకుని తిరిగి అంది "ఈ అపురూపమైన కానుక అందజేసిన జయంతే జరుగబోయే కార్యక్రమాలను తన తీయని పాటతో ప్రారంభిస్తుంది." అంటూనే గీత చేయి అందుకుని గబగబా డయాస్ దిగి అతిధుల్లోకి వెళ్ళిపోయింది.

జరిగిన దానిని జయంతి స్థాణువే అయింది. ఎందుకీ పద్మినికి తనమీద ఇంత ద్వేషం! ఆమెకు తాను చేసిన ద్రోహం ఏమిటి? ఆమె సుఖ సంతోషాలకు తానే విధంగా అడ్డంకి అవుతోంది! నిర్వేదంగా నవ్వుకుంది జయంతి.

మౌనంగా, నిస్తేజంగా నిలబడిపోయిన జయంతిని చూసి పద్మిని మనసు ఆనందంతో గర్వంతో నాట్యం చేసింది.

తనకు తెలుసు. ఈ జయంతికి, ఈ పల్లెటూరి గబ్బిలాయికి పాడటం రాదు. ఏవో లల్లాయి పదాలు వచ్చినా ఇంతమంది నాగరికుల మధ్య మైక్ ముందు నిలబడి అస్సలు పాడలేదు.

బెదురు చూపులతో, తడబడే అడుగులతో వరుగున స్టేజి దిగి రాబోయే జయంతి కోసం ఎదురు చూస్తోంది పద్మిని.

అయితే ఆమె దురాశ అనే మంటలమీద నీళ్లని పోస్తూ తీయని ఆలాపన గాలిలో తేలివచ్చి పద్మిని కర్ణపుటాలను సోకింది. పద్మినికి మూర్ఛ వచ్చినంత పనయింది.

వెన్నెల, పువ్వులు, పరిమళం, పిల్లతెమ్మెరలు విరబోసుకున్న ఆ కమ్మని రాత్రి అప్పుడే మేలుకుని, తన సోయగానికి తగిన స్వరాన్ని స్వర్గం నుంచి తెచ్చుకుని ఆలపిస్తూన్నట్లుగా తీగలు సాగ సాగింది గానం.


ఆ ఘోరాన్ని భరించలేని దానిలా చప్పున లేచి ఇంట్లోకి పారిపోయింది పద్మిని.

12

సాయంకాలం జయంతి వంట గదిలో వుండగా సుమిత్రమ్మ నుండి పిలుపు వచ్చింది. జయంతి హాల్లోకి వచ్చేసరికి సుమిత్రమ్మతో పాటు మరో నూతన వ్యక్తి కూర్చుని వున్నాడు. జయంతిని చూడగానే "రా రా. ఈయన ఎవరో తెలుసా? రామబ్రహ్మంగారు. మా జయంతి" అంది సుమిత్రమ్మ.

జయంతి నమస్కారం చేసింది. రామబ్రహ్మంగారు "నమస్కారం. కూర్చోమ్మా" అన్నారు.

సుమిత్రమ్మ జయంతిని తన పక్కన కూర్చోబెట్టుకుంది.



ధర్మపథం — బులుసు వేంకటరమణయ్య



సుఖజీవనం

ప్రతి మనిషీ సుఖంగా జీవించాలనే కోరుకుంటాడు. కొందరు తమకు ధనం బాగా వుంటే సుఖంగా జీవించగలమని భావిస్తారు. ధనం లేనివారు అనుకునే మాట యిది. రోగంతో బాధ పడేవారు ఆరోగ్యం వుంటే జీవితం బాగా గడిచిపోతుందని అనుకుంటారు. 'ఏది వున్నా లేకపోయినా మంచి సంతానం వుంటే చాలునని కొందరి అభిప్రాయం. ఈ విధంగా సుఖజీవనానికి విభిన్నాలయిన సాధనాలు వేర్వేరు వ్యక్తులకు తోస్తూ వుంటాయి. కాని ధనం వున్న మాత్రాన సుఖంగా జీవితం సాగిపోగలదనీ, దృఢంగా వున్న మాత్రానగాని, సంతానం వల్లగాని జీవనం సాఫీగా సాగిపోతుందనిగాని చెప్పలేము. సంసారంలో అనేక చిక్కుల వల్ల బాధ కలుగుతుంది. ఒకప్పుడు సంతోషమూ కలుగుతుంది. ఏదీ స్థిరంగా ఉండదు. ''చక్రవత్పరివర్తంతే దుఃఖాని చ సుఖాని చ'' అని ప్రసిద్ధి. కష్టసుఖాలు రెండూ చక్రంలోని రేకులవలె తిరుగుతూనే ఉంటాయి. కష్టం కలిగినప్పుడు సుఖాలు, సుఖాలు కలిగినప్పుడు కష్టాలు మరిచిపోతాము. ఇది మానవులకు సహజం.

ఒక ప్రసిద్ధ కవి నిర్విచారంగా ఉన్న కాలంలో తన కుటుంబం, కుటుంబ సభ్యులు మంచి స్థితిలో వున్నారనీ, తనకేలోటూ లేదని పద్యాలు చెప్పకోవడం, కొంత కాలంలో పుత్ర వియోగం కలిగినందున తీరని దుఃఖంతో రాళ్లు కరిగేటట్లు పరితాపంతో పద్యాలు చెప్పడం నేనెరుగుదును. లౌకిక జీవితంలో అనేక సంఘటనలు మంచి చెడ్డలకు సంబంధించినవి జరుగుతూనే ఉంటాయి. తన జీవితం కేవలం సుఖమయమనిగాని, లేదా కేవలం దుఃఖమయమని గాని చెప్పడం కుదరదు. అందువల్ల ''ఏది సుఖ జీవనం ?'' అనే ప్రశ్నకు సమాధానం చెప్పడం అసాధ్యం గానే తోస్తుంది.

అయితే — మనోధైర్యం ఉన్నప్పుడు ఈ సమస్యకు పరిష్కారం లేకపోలేదని తోస్తుంది. ''దుఃఖేష్వను ద్విగ్నమనాః సుఖేషు విగత స్పృహః'' అన్నట్లు — కష్టాలు సంభవించినప్పుడు కలతపాటు లేకుండా ఉండడం, సుఖాలు కలిగేటప్పుడు ''నాకేమి ?'' అని ఆనందించడం లేకుండా తాత్కాలికాలయిన యీ సుఖదుఃఖాలను సమానంగా చూడడమే దీనికి పరిష్కారం. ఇలా ఉండడం సులభ సాధ్యం కాకపోవచ్చును. కాని తగినంత కృషి చేసినట్లయితే సాధ్యం కాగలదు. మనస్సును కొంతవరకూ అదుపులో పెట్టుకొన్న యెడల కృషి సఫలమవుతుంది. ఇలా చేయగలవారి జీవితం సుఖంగా గడిచిపోతుంది. ఆయా సమయములందు కలిగెడి సుఖములకు పొంగిపోయి, దుఃఖములకు క్రుంగిపోయిన యెడల మానవుల జీవితము సుఖముగా కొనసాగ లేదు. ★

''ఇదిగో, నీవు శ్రద్ధగా నేర్చుకున్నావంటే త్వరలోనే మాస్టారు తనంతటే దాన్ని చేస్తారు'' అంది.

జయంతి అయోమయంగా చూసింది.

''ఏదమ్మా, ఓ కీర్తన పాడు'' అన్నారు రామబ్రహ్మంగారు.

జయంతి మౌనంగా తల వంచుకుంది.

''సిగ్గుపడితే ఎలా ?'' అని, రామబ్రహ్మంగారివైపు తిరిగి ''ఆ రోజు ఎంత చక్కగా పాడిందనుకున్నారు ! అందరూ ముగ్ధులైపోయారంటే నమ్మండి. జయంతి కింత తీయని గొంతు వుందని నా కప్పటివరకు తెలీదు. ఆ తీయదనానికి తోడు సంగీత జ్ఞానంకూడా వుంటే సరస్వతే అనిపించుకుంటుంది'' అంది సుమిత్రమ్మ.

జయంతికి అర్థమైంది.

''ఇదివరకు కొంతవరకు నేర్చుకున్నావన్నావుగా. మిగిలింది మాస్టారి దగ్గర నేర్చుకో. ఈ రోజు మంచి రోజంటున్నారు, మాస్టారు. ఈపూటే ప్రారంభించవచ్చు. మాస్టారు, పూజకు ఏమేం సామాగ్రి కావాలంటారు ?'' ఉత్సాహంగా అంది సుమిత్రమ్మ.

ఈ రాగానికదే తాళం

జయంతి గాభరా పడిపోయింది. నసిగినట్లుగా అంది, ''అత్తయ్యా... ''

''ఏం ?''

''నా కిష్టంలేదు అత్తయ్యా.''

శ్రోతలిద్దరూ తెల్లబోయారు.

కసిరినట్లుగా వెంటనే అంది సుమిత్రమ్మ ''ఏం ? ఎందుకు ? ఎందుకేమిటి ?''

మౌనం వహించింది జయంతి.

''సంగీతం అంటే ఇష్టం లేనివాళ్లు వుంటారా ? ముఖ్యంగా కొంత పరిజ్ఞానం వున్నవాళ్లు ! వేరే ఏదైనా కారణమో, ఇబ్బందో వుందా అమ్మా?'' అన్నారు రామబ్రహ్మంగారు.

సంగీతం అంటే ఇష్టంలేదని చెప్పి, ఆయన అభిప్రాయాన్ని, సంగీతాన్నీ కూడా అవమానించాలని అనిపించలేదు జయంతికి. పైగా సంగీతం అంటే తనకు ప్రాణం.

''సంగీతం అంటే ఇష్టమేనండీ. కానీ ... ఇప్పుడు నేర్చుకోవాలని లేదు'' అంది తల వంచుకుని.

''ఇప్పుడు ఇష్టం లేకపోవడానికి నీకు ఇప్పుడు తల మునగా పనులేమున్నాయి ? నీకు ఇష్టమైనప్పుడు మంచి మాస్టారు దొరకడం కష్టం. ఇప్పుడే నేర్చుకో'' అంది సుమిత్రమ్మ.

మళ్లీ మౌనాన్ని ఆశ్రయించింది జయంతి.

''పోనీలెండమ్మా. నిదానంగానే ఆలోచించుకోనీ. తొందరేముంది ? ఇలాంటి విషయాలు మనస్ఫూర్తిగా ప్రారంభించాలి. బలవంతం బ్రాహ్మణ్యం పనికిరాదు.'' అన్నారు రామబ్రహ్మంగారు

కృతజ్ఞతగా చూసింది జయంతి.

ఇది గమనించిన సుమిత్రమ్మ బరువుగా నిట్టూర్చింది. ఆమె కాశ్చర్యంగా వుంటుంది. జయంతి పెద్దలంటే భయభక్తులతో, వినయంతో మెలగుతుంది. అయినా ఇష్టానిష్టాల విషయానికి వచ్చినప్పుడు చాలా ఖచ్చితంగా వుంటుంది. ఏదో రకంగా తన అయిష్టాన్ని వెల్లడిస్తుంది.

''సర్లెండి మాస్టారూ. మీకు మళ్లీ కబురు చేస్తాను'' అంది.

రామబ్రహ్మంగారు శలవు తీసుకుని వెళ్లిపోయారు.

(ఇంకా ఉంది)

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దిన పత్రిక
పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీ ఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు,
గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్,
హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.

ఆంధ్రప్రదేశ్

పారిశ్రామిక రంగంలో అపూర్వ ప్రగతి

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ ఎన్. టి. రామారావుగారి నాయకత్వాన నూతన ప్రభుత్వం ఆవిష్కరించిన 1983 జనవరి నుండి పారిశ్రామికరంగంలో మున్నెన్నడూ లేనంతగా రికార్డుస్థాయిలో అభివృద్ధి జరుగుతోంది.

పారిశ్రామిక ప్రగతి :

★ 1983 జనవరినుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ 2,950 యూనిట్లకు రూ. 68 కోట్ల మేరకు ఆర్థిక సహాయాన్ని అందజేసింది.

★ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ రూ. 197 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందజేయడం ద్వారా 55 కోట్ల కొత్త పథకాలు ప్రారంభించేందుకు దోహదం చేసింది.

★ రూ. 59.40 కోట్ల పెట్టుబడితో 6,428 మందికి ఉపాధి కల్పించేందుకు వీలు కల్పించే 32 మధ్య తరహా, పెద్ద తరహా పరిశ్రమలు స్థాపించారు.

★ రాష్ట్రంలో 4,178 చిన్నతరహా పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించాయి.

★ కాకినాడలో నాగార్జున ఎరువుల కర్మాగారం, మంగళగిరిలో టైర్ల కర్మాగారం ఆంధ్రప్రదేశ్ హెవీ ఇంజనీరింగ్ మెషినరీ లిమిటెడ్ సంస్థల నిర్మాణం పనులు శీఘ్రగతిని జరుగుతున్నాయి

చేతి వృత్తులవారికి సహాయం :


★ 2,080 మంది చేతి వృత్తులవారికి ప్రత్యక్షంగాను, 6,240 మందికి పరోక్షంగాను ఉపాధి కల్పించేందుకు వీలుగా 104 నూతన చేతివృత్తుల సముదాయాలు ప్రారంభించారు.

★ 4,860 మంది చేతి వృత్తులవారికి సహాయం అందజేశారు. 8,081 మందికి వివిధ వృత్తులలో శిక్షణ ఇచ్చారు.

★ గ్రామోదయ పథకం క్రింద స్వయం ఉపాధి పథకాలు చేపట్టేందుకు 20,805 మందిని ఎంపిక చేశారు.

పారిశ్రామిక రంగంలో నూతనాధ్యాయాలు సృష్టించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.

DIPR No. 4/PDL/Advt/C4/84 సమాచార, పౌర సంబంధ శాఖ, హైదరాబాదు.



స్నిగ్ధంగా, స్వచ్ఛంగా, మనోహరంగా కన్పిస్తున్నాయి చూపువేటు దూరంలో విశ్వవిద్యాలయ భవనాలు.

కాంతిని కుప్పబోసి రూపాలుదిద్ది తీర్చినట్లు, కౌముదీ నదిలో ముంచి తేర్చినట్లు, పాల మీగడతో వెల్లవేసినట్లు వెలిగిపోతున్నాయి ఆ భవనాల చతురస్రాకార శిఖరాలు. చల్లని ఉదయపు గాలి. ప్రశాంత వాతావరణం. పచ్చని తివాచీలా పరుచుకొన్న పరిసరం. చిగురాకుల చిరునవ్వులు; సూర్యకిరణాల నులివెచ్చని స్పర్శకు వివశత్వం చెందుతూన్న పువ్వులు.

ఆ పచ్చగడ్డి పరకలపై 'మార్నింగ్ వాక్'లో చకచకా నడుస్తూ ప్రొఫెసర్ చంద్రకాంత్. ఆయన నడకను అందుకోటానికి దాదాపు పరుగెత్తినట్లుగా నడుస్తూ ప్రొఫెసర్ శ్యామల :

"అబ్బ ... కొంచెం నెమ్మదిగా నడవ రాదూ..." బేలగా అంది శ్యామల.

"వేగంగా నడిస్తేనే, చేస్తున్న పనికొక అర్థం, సార్థకత్వం" అంటూ, నిలబడి శ్యామల వైపు చూశారు ప్రొఫెసర్ చంద్రకాంత్. ఆ చూపులో రాగభావనతో నిండిన వాత్సల్యం, స్మృతి పరిమళాలను వెదజల్లే కరుణభావం.

ఆమె గుండెలు ఉచ్ఛ్వాస నిశ్వాసలతో ఎగసిపడుతున్నాయి. కళ్ళల్లో తారట్లాడే అలసత్వం.

"ఈ చిన్ని శ్రమకే తట్టుకోలేని శిరీష పుష్పం మా శ్యామలమ్మ; అహ, ప్రొఫెసర్ శామలమ్మ" స్వరతరంగాలు ప్రవహించిన చంద్రకాంత్ మాటల మేళవింపుతో, శ్యామల హృదయం రాగరంజితమైంది కన్నుల్లో అపూర్వమైన వెలుగు. చంద్రకాంత్ ఒక సిమెంట్ బెంచీని కర్చీఫ్‌తో శుభ్రపరిచి కూర్చొన్నాడు. ప్రేమతరంగాలపై తేలియాడుతూ వచ్చే అనంత కరుణామయిలా వచ్చి చంద్రకాంత్‌కు అభిముఖంగా మరో సిమెంట్ బెంచీమీద కూర్చొంది శ్యామల. తపస్సు ఫలించి వరస్వీకారం జరిగినట్లు, జన్మాది అన్వేషణకు తగ్గ ఫలితం సాక్షాత్కరించినట్లు, మనోజ్ఞంగా, నిర్మోహంగా ఉందామె మనస్సు. ఒక్కక్షణం ప్రొఫెసర్ చంద్రకాంత్ వైపు తేరిపార జూసింది శ్యామల. ఆయనలో కాలం తెచ్చిన మార్పు ఆశ్చర్యం కలిగించినా, ఆమెలోనూ ఏదో అనుభూతి శాలుకు అందమైన కలవరం" మిగుల పండిన విజ్ఞాన రేఖలతో హృద్యంగా వెలిగిపోతున్న నుదురు వయో ధర్మ పరిణామానికి ప్రతిరూపంగా తలపై అక్కడక్కడ పాయలు పాయలుగా నెరిసిన జుట్టు; రెండు చెంపలపైనా తెల్లబడ్డ వెంట్రుకలు, పూర్ణత్వంతో వెలిగిపోయే మనసు; పరిశోధనా సమాధిలో ముద్రాంకితుడైనట్లు ఆ వదనంలో తల్లీనత, ప్రజ్వలత; తలపండిన అనుభవం తాలూకు ప్రశాంత గంభీరత"

"మొత్తానికి చంద్రకాంత్‌ని బలంగానే ఆకట్టుకొంది కాలం" అనుకొన్న శ్యామల మనసు క్షణకాలం శృతి తప్పినట్లు కలవరపడింది. ఆయన సాన్నిధ్యంలో తానేదో యోగ సమాధిలో లీనమై ధన్యమైనట్లు, స్ఫూర్తితో ఉద్వేగం పొందీ క్రమేపీ నిశ్చల ప్రశాంతతలోకి, నిశ్శబ్దం

లోకి, జన్మ జన్మల నుండీ వెన్నాడుతూ వచ్చే అమృతమూర్తి దర్శనంలో లోతుల్లోకి వొదిగి పోతున్నట్లు అన్పించసాగింది శ్యామలకు

''శ్యామలా...,శాస్త్రిగారికి విమ్మళించిందా? రాత్రి వద్దామనుకొన్నాను. కాన్ఫరెన్స్ నుండి వచ్చేప్పటికే బాగా పొద్దుపోయింది'' శ్యామల కన్నుల్లో చిరుకోపం అందించిన అలక తాలూకు ఛాయలు పెదాలు వత్తిపట్టి చంద్రకాంత్ వైపు చూసింది.

''అరెరె ... ఈ తెలుగింటి ముద్దబంతికి ఇంతలోనే కినుక ఏమిటో?'' ఆత్మీయత, ఆప్యాయత అంతర రూపం ధరించాయి చంద్రకాంత్ పలుకుల్లో.

''ఎంత రాత్రైనా నిన్ను చూడందే నేను నిద్రపోనని నీకు తెలియదా? నాన్న గూడా ఎన్ని సార్లు జ్ఞాపకం చేశారో; జ్ఞాపకం చేసినప్పుడల్లా నీ క్వార్టర్స్‌కు రావటం, నిరాశతో వెనుదిరిగి రావటం ... '' శ్యామల మాటల్లో లీలగా నిష్ఠూరం; నిరాశతో నిండిన అలజడి.

సర్దుమణిగి కరిగిపోయిన ఏవో తీపికలలు తిరిగి ఊపిరి నింపుకొని కళ్ళముందు తారట్లాడి నట్లైంది చంద్రకాంత్‌కు. ఆ సంతోషంలోనే అన్నాడు.

''శ్యామలమ్మ ప్రొఫెసర్ గారికి రాత్రి ''వాకింగ్ ఎక్సర్‌సైజ్'' బాగా అయిందన్న మాట.''

''నీకు హాస్యంగానే ఉంటుంది. నీ ఆలోచనల్లోనే లీనమైపోయిన నా మనసుపడ్డ ఆర్తి, ఆవేదన నీకేం తెల్సు'' ఆమె మాటల్లోని విషాద స్పందన చిందించిన నిట్టూర్పులసవ్వడి సూటిగా చంద్రకాంత్ హృదయాన్ని తాకింది.

''సారీ'' అంటూ శ్యామలవైపు ఆరాధనగా చూశాడు; ఆ అనుభూతి అతని కెంతో అద్భుత మనిపించింది. వికసించిన పువ్వు మళ్ళీ పొదలోకి దొరలుకున్నట్లు, తేజస్వంతమైన ఆమె ముఖం ముకుళించుకుపోయింది. ఆ కళ్లల్లో చెలరేగే నల్లని మబ్బునీడలు.

ఈ తుఫాను ఈ భక్తుణ్ణి మన్నించమని నా ప్రియదేవతను మనసారా వేడుకుంటున్నాను'' రెండు అరచేతులు ఏకం చేసి దీనంగా మొఖం పెట్టి అభినయించిన చంద్రకాంత్‌ను చూసి ఫక్కున నవ్వింది శ్యామల. ఆమెకు ఈ స్థితి పారవశ్యాన్ని కల్గించింది. ఈ రాగ మురళీ రవళులు కాలం స్పృశించ లేనంతగా ఆరోహణం చెంద చిరంజీవులై ఉన్నాయన్న విషయం ఆమె గుండెను మధురిమం జేసింది.

''ఆ... అట్లా ఉండాలి. దెన్ యూ ఆర్ ఏ నైస్ గర్ల్''

''గరల్... నేనా? ఆంగ్ల ప్రొఫెసర్‌గారికి వయోధర్మాలు వంటపట్ట లేదులా ఉంది''

''అదేనోయి... మంచి అమ్మాయివి అని... అరెరె...అమ్మాయీ అని అనగూడదులా ఉంది, మరి ఏ విధంగా శబ్ద ప్రయోగం చేయాలో నీవే చెప్పాలి; తెలుగు ప్రొఫెసర్‌వి గదా''


''నేను అమ్మాయినేమిటే; అమ్మమ్మ వయసొస్తుంటే...'' అంటున్న శ్యామల గొంతులో ఎన్నెన్ని వాయులీనపు మధుర నాదాలో!

''మరి నాకు తాతయ్య కళలొస్తున్నాయా? నోనో... నేనొప్పుకోను — అప్పుడే మూలకు నెట్టి నోరు నొక్కి కూర్చోబెడితే; ఈ ఘటం అవిశ్రాంతిగా. కాలంతో పోటీపడి పరుగెత్త వలసిందే. లేదా; కాలాన్నే స్తంభింపజేస్తాను ఏమనుకొన్నావో చంద్రకాంత్ అంటే'' మురిపెంగా అంటున్న చంద్రకాంత్ కళ్ళల్లోకి చూస్తూ ఉండిపోయింది శ్యామల. ఆమె మనసులో వెన్నెలమ్మ ముస్తాబవుతోంది. ఆమె కళ్ళల్లో అనంతకోటి నక్షత్రాల చిరుచిరు ప్రభల ప్రతిరూపాలు. ఆమె నరాల్లో సవ్వడి జేసే మమతానురాగ లలిత స్వరాలు.

''ఈ మనిషి ఆనాడూ ఇంతే..., అనురాగానికీ. ఆత్మీయతకు సజీవ వ్యాఖ్యలా ..., శ్యామలా; ఈ సృష్టిలో ప్రేమ అపూర్వమైంది అమూల్యమైంది. ప్రేమింపబడటం మహనీయమైన వరం. ఇహ ఆరాధింపబడడమనేది...... దానికి వ్యాఖ్యానం చేసే శక్తి నాలో లేదు. ఈ మనిషిలో ఎంతటి ఆప్యాయత; ఎంతటి స్నేహ మాధుర్యం కిరీటం పెట్టుకొంది. ఈ స్నేహ పరిమళం తన బ్రతుకులో ఎన్నెన్ని మందారాలు పూయించింది; ఎన్నెన్ని ముద్దు ముచ్చట్లకు పందిళ్ళు వేసింది! వయసు పలవరింతలు లేని వలపు కలవరింతలు వేసికొన్న పందిళ్ళు అవి. ఈ మనిషి అంతరంగంలో స్థావరం ఏర్పర్చుకోటానికి ఆ స్త్రీకి ఎన్నో వరాలు, అర్హతలు కావాలి'' రాగార్ద్రమైన భావాలతో శ్యామల గుండెలు ఊగిసలాడాయి. ''ఈ అదృష్టం అందరికీ అందదు'' తనలో తను అనుకొంటున్నట్లుగా శ్యామల. ప్రశాంతమైన పరిసరాల్ని తదేకంగా చూస్తూ ఉన్న చంద్రకాంత్ దృష్టి యథాలాపంగా శ్యామల వైపుకు మళ్ళింది. ఆ చూపు కొన్ని క్షణాలు అట్లాగే నిల్చిపోయింది. ఒకనాటి అమాయకత్వం, స్నిగ్ధత్వం, ముగ్ధత్వం, ప్రౌఢత్వం ఈ అవస్థలన్నింటినీ దాటిన వయోధర్మ మార్పులు ఆమెలోనూ పొడ చూపినై. కళ్ళ కింది కాంతులు తరిగిపోయి, నలుపు, నీలం రంగు కలగిలిపిన లోయలు; నల్లని మబ్బు గుండెల్లో స్థిరంగా ఉండిపోయిన మెరుపు తీగల్లా, కాలపు కత్తి వాతెర దెబ్బల్ని తెలియజేస్తూ ఆమె తలలో వెండి వెంట్రుకలు. ఆమె వయసూ జీవిత పరిమాణపు ఉత్తరార్ధంలోకి వెళ్ళిపోయినట్లు, సుకుమార దేహపు శోభలు అంతరించి వృద్ధాప్యఛాయలు పాటమరిస్తున్న శరీరం; ఎన్ని మార్పులు తేగలిగినా ఆ కళ్ళల్లోని పసిడి వెన్నెల తళుకులను స్పృశించటంలో వైఫల్యం చెందింది కాలం. ఎదలో లోతుల్లో నుండి ఆమె పట్ల ఆరాధనాభావం పొంగుకొచ్చింది. ఆ కుందనపు బొమ్మ వేపే మరింత ఆరాధనతో, ఆర్తితో చూశాడు చంద్రకాంత్. అణువణువూ అనురాగ చందనసుగంధపు పరిమళాల్లో మునిగి తేలినట్లు, అమర భావాల కోవెల గంటల గణగణ ధ్వనుల ఆత్మీయతా అలరింపులు, ఆశీస్సుల ప్రవాహంలో అలౌకిక దివ్యానుభూతిలో లీనమైనట్లు. ఏవేవో జన్మ వాసనల వెలికి తీతలో తాదాత్మ్యం పొందినట్లు, అద్భుత రీతిలో మౌన, ప్రశాంత ముద్రాంకితయై కూర్చుండిపోయిన శ్యామలను జూసి చంద్రకాంత్ కన్నుల్లో అపూర్వమైన వెలుగు.

''శ్యామూ...''

ఆ పిలుపులోని ఆర్ద్రతకు, అభయముద్రా దర్శనానికి ఉలిక్కిపడి చంద్రకాంత్ వైపు చూసింది శ్యామల. యోగ సమాధి నుండి మేల్కొని శంకరుణ్ణి చూసిన పార్వతీదేవి హృదయంలా, శ్యామల హృదయం గూడా యుగ యుగాల వియోగం నుండి బయటపడి తన ఇల



వేలుపుని చేరుకొన్నంత సంబరంతో నిండి పోయింది శ్యామల హృదయం ఇప్పుడు ఇల్లాలు భావానికి పవిత్రతలోగిలి

''వెళ్దామా శ్యామూ''

ఎత్తిపట్టిన శ్యామల ఎడమ చేయి చిటికిన వేలిని అందుకొన్నాడు చంద్రకాంత్, శ్యామల మురిపెంగా లేచి నిలబడింది ఇరువురూ వెను దిరిగారు సాంద్రతర వలపు ప్రసారానికి శరీరాల దూరం ఒక అభ్యంతరం కాదన్నట్లు ఒక గుండె లోని మమత, ఆత్మీయత మరో గుండెలోకి ప్రసారమైంది. నడుస్తూ అడిగాడు చంద్ర కాంత్,

''నాన్నగారికెట్లా ఉందో చెప్పలేదు''

''రాత్రి కొంతసేపు బాగానే నిద్ర బోయారు. ఈ పక్షవాతానికి కేరళలో మంచి ఆయుర్వేద వైద్యముందట''

''ఇంకేం, వచ్చే నెలారంభంలో నేనేట్లాగూ త్రివేంద్రం వెళ్తున్నాను. ముగ్గురం కలిసే వెళ్దాం'' శ్యామల కళ్ళల్లో అభివందన చిహ్నాలు. అ చిహ్నాల్లో జన్మజన్మల నుండీ తీగసాగిన బంధాల సప్తవర్ణరాగాలు ''సమన్వయం, ఎదలో లోతుల్నుండి చిమ్ముకొచ్చే స్పందన, రాగలాల సత్యం వీటికి ఆలంబనం దొర టమేకాదు, వీటినిసమంగా అర్థం చేసుకొని ప్రతిస్పందించేల సాహచర్యం లభించినప్పుడే స్త్రీ, పురుష జన్మలు సార్థక మయ్యేది, చరితార్థమయ్యేదీను'' చంద్రకాంత్ సన్నిధిని, ఆ సన్నిధిలోని ఆత్మబంధపు ఔన్న త్యాన్ని ఔదల, అభిషిక్తం చేసుకొన్న శ్యామల అంతరంగం పలికిన భావాలే ఇవి. ఇంటికి జేరిన శ్యామల మనసు పొరలనుండి జ్ఞాపకాల స్మృతులు పునరావృతమవుతున్నాయి.

* * *

ఆ రోజు 'బి.యే' స్పెషల్ తెలుగు విద్యార్థులకు రుక్మిణి కళ్యాణం పాఠం చెప్తున్నారు రామ శాస్త్రిగారు విద్యార్థుల్లో వింత ఉత్సాహం; ఏదో తెలియని ఉద్వేగం రామశాస్త్రిగారు పాఠంలో లీనమైనారు. పరవశంలో మూర్ధాభిషిక్తులవుతూ .., ''అమ్మా...రుక్మిణమ్మా.. ఎంత గడుసుదనం, తెంపరితనం చూపెట్టావు తల్లీ, నల్లనయ్య, మురళీ గోవిందుడు, ఆ వలపు వసంతాల రసరాజు రావటమే తడవు, పిలవటమే ఆలస్య మన్నట్లు రథమెక్కి వెళ్ళిపోయావు మబ్బుల మధ్య మెరుపు తీగెలా, అయినవారు, కళ్ళల్లో వత్తులు వెలిగించుకొని కనిపెంచినవారూ ఎవరూ గుర్తుకు రాలేదా తల్లీ'' భక్తిభావంతో రామ శాస్త్రిగారి హృదయం ఒక తీర్థపు మడుగే అయింది. మహాసాధ్వి రుక్మిణమ్మలోనూ ఇంత వలపు భావం, ఇంత తెగింపు, నమ్మశక్యంగావటం లేదు ఆయనకు

రామశాస్త్రిగారు సంస్కృతాంధ్ర భాషల్ని క్షుణ్ణంగా తరిచి తరిచి అధ్యయనం చేసిన పండితులు. బ్రహ్మవర్చస్సుతో వెలుగొందే వదనం మేలిమివన్నె ఛాయ; నుదుటిపై ఆ కొస నుండి ఈ కొస దాకా, వ్యాపించిన విభూతి త్రిరేఖలు, నొసట కుంకుమ, చూసేవారికి అబ్బురంతో పాటు, అంతరంగంలో నమ్రతను, గౌరవాన్ని కలిగిస్తాయి. అల్లరికి అలవాటుపడి, ఆకతాయిగా తిరిగే విద్యార్థులు గూడా ఆయన క్లాసులో కిమ్మనరు. ఆయన మధురమైన బోధన, విద్యార్థులకు జ్ఞానామృతభాండం అందించినట్లే ఉంటుంది. ఈ రుక్మిణీ కళ్యాణం వాళ్ళకు మరీ రసభరితంగా ఉంది

శ్యామల గూడా తండ్రి చెప్తున్న పాఠంలో లీనమై ఉంది. ఆ లేత హృదయంలోనూ చిత్రమైన సందడి. యధాలాపంగా ప్రక్కకు మళ్ళిన శ్యామల దృష్టి ఒక్క క్షణం మంత్రించినట్లుగా నిల్చిపోయింది. సమ్మోహనకరాలైనా ఆ రెండు కళ్ళు... ఆ కళ్ళలోని ఆరాధన, అభ్యర్థన...తనను ఆకట్టుకోజూస్తున్న ఆ కళ్ళలోని వెలుగురేఖలు... తొట్రుపడింది శ్యామల. భయం, బిడియం, ఆశ్చర్యం, అబ్బురం, గగుర్పాటు...ఆమెచూపులు నేలకు వాలిపోయాయి. పగడపు మొగ్గల్లాటి పెదాలు అల్లల్లాడినై; కనురెప్పల తాడనలో శృతి జారింది. తలవంచుకొనే అసంకల్పితంగా తిరిగి అటువైపు చూసింది. శ్యామల ఎదలో వెన్నెల

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక ఇప్పటికి ఇంచుమించు ఏడు దశాబ్దాలుగా తెలుగువారికి సేవ చేస్తోంది.

విజయవాడ, హైదరాబాద్‌ల నుండి వెలువడుచున్నది.

తాజా వార్తలు, పక్షపాతం లేని వ్యాఖ్యలకి ఆంధ్రపత్రిక పెట్టింది పేరు.

ఇవి కాక అన్ని రకాల అభిరుచులనీ సంతృప్తిపరచే ఇతర శీర్షికలు ఎన్నో మీరు ఆంధ్రపత్రికలో చదవగలరు !

★ మన సినిమాలు ★ డాక్టరు కబుర్లు ★ కలైడోస్కోపు కార్టూన్

★ దినవారఫలాలు ★ వల్లెసీమ ★ శ్రీకృష్ణ భాగవతం

★ ఇదివారీదృక్పథం ★ యుద్ధకాండ ★ వింత యథార్థం

★ ఇంకా — వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు ...

ఎప్పటికప్పుడు ఆంధ్రపత్రికలో సరికొత్త ఆకర్షణలు ప్రవేశపెడుతూనే ఉంటాము.

వెంటనే ఆంధ్రపత్రిక చందాదారుగా చేరండి !

పూసిన పులకరింత. మనసులో వన్నీటిచిలకరింతల పలువరింత. అతని చూపు తన శరీరంలోని ప్రతి అణువునూ స్పృశించి, లాలనతో పరామర్శించి, తిరిగి పరావర్తితమై అతన్నే చేరుతూంది. అతని కన్నుల్లో ఆనంతమైన వెలుగు. పెదాలపై దరహాస కాంతులు. హృదయవీణ తీవెలను ఎవరో సుతారంగా సవరించినట్లు, సప్త వర్ణాల హరివిల్లును మీటి సుస్వరాలు ఆలపించినట్లు ఆమె ఎదలోనూ గిలిగింతలు; పులకరింతలు; అబ్బ...ఎంతసేపూ ఆ చూపు...; ఎందుకో ఆ చూపు...; ఆమె చెక్కిళ్ళు కనకాంబరాలై. అంటుగోరింట పూతలై ... ఆమె తల వంచుకొన్నది. తండ్రి "రుక్మిణీ కళ్యాణం" పారం సాగిపోతూనె ఉంది.

ఆ రాత్రంతా ఆ చూపు ఆమెను వేటాడుతూనే ఉంది. ప్రేమ వాహినిలో వేడుక తీరా తన్ను ముంచెత్తుతూనేఉంది; ఆచూపులో ఎంత ఆకర్షణశక్తి... తపస్సు ఫలించినట్లు తనలో ఎంత తృప్తి... ఎందుకట్లా చూశాడు...అప్పుడే విరిసి విప్పారిన కమలంపై, రాగచంద్రికలు ప్రవహించినట్లు, వసంతంకోసం తపించి తపించి తల్లడిల్లిన కోకిల, ఆ వసంతాగమన పారవశ్యంలో పంచమ స్వరంలో పల్లవికి ప్రాణం పోసినట్లు, శూన్యంలో పూర్ణత నిండినట్లు ఏవో తెలియని వింతస్పందనలు అంతరంగాన్ని అల్లరి పెడుతూంటే ఒత్తిగిల పడుకొని గట్టిగా కళ్ళు మూసుకొంది శ్యామల.

క్లాసులో ఆ మరునాడు, ఆ మరోనాడు, ఆ తర్వాత ఆవే చూపులు; ప్రణయదేవతకు ఆత్మార్పణ చేసుకొంటున్నట్లున్న ఆ చూపులు తనను బలంగా తాకటంతో శ్యామలకు తత్తరపాటు కలిగేది. జన్మ తరించినట్లనిపించే మరేదో తృప్తి. ఆ చూపుల్లో ఎన్ని సందేశాలో; ఎన్ని రాగాత్మల ప్రణయ ప్రవాహాలో! ఆ చూపుల్లోనే తను అభిషిక్తురాలవుతున్నది. ఇట్లా ఒక మాసం గడిచింది. రెండోమాసంలో పరస్పర పలుకరింపులు; అనుగ్రహ సంస్పర్శనలు; అరమోసిన కన్నుల తన్మయావస్థలు.

"శ్యామలా నిన్ను ఆరాధిస్తున్నాను. నా జీవన ప్రాంగణంలోకి కరుణించి వచ్చిన దేవత పట్ల చూపే ఆరాధన ఇది."

"అబ్బ... ఆ గొంతులో ఎంత ఆర్తి, అర్థింపు; వలపు తరంగాల వింత తపన"

శ్యామల మనసులోని అనుభూతికి అక్షర రూపం ఇచ్చుకొంది.

"ఈ అర్చనకు, ఆరాధనకు ముగింపు అంటూ లేదు. మన వివాహం జరిగే మార్గం ఎట్లానూ లేదు. నీవైనా మీ నాన్నగారి మాట విని వేరెవ్వరినైనా కళ్యాణమాడు; నా మనసంతా నిండిపోయిన నీ తీపి స్మృతులు చాలు నాకు" స్నేహవాత్సల్యాల మధ్య కరిగిపోతూ చంద్రకాంత్ గుండెల్లో ఏవో చక్రాల కోణాలు రాపిడి పెడుతున్నట్లు, ఈ ప్రకృతిలోని కలకలధ్వనులన్నీ. కొరివిదయ్యాల్లా పరవళ్లు తొక్కుతూ అట్టహాసం చేస్తున్నట్లు, చుక్కలు రాలిపడుతున్నట్లు అన్పించింది శ్యామలకు.

"శ్యామూ ... నాకోసం నీ జీవితాన్ని శూన్యం చేసికోవద్దు..."

"నా పిచ్చి చంద్రా ..., ఈ నిరీక్షణ, నీకోసం నాకోసంగాదు; మనకోసం. ఏ భావనకైనా మనసే భూమిక; కళ్యాణం, తాళిబొట్టు, తలంబ్రాలు ఇవి స్త్రీ పురుషుల కలయికకు బాహికమైన ఉపచారాలు మాత్రమే; ఆ ఇద్దర్నీ జన్మజన్మలకూ కలిపి ఉంచే అంతస్సూత్ర బంధం మరొకటి ఉంది. అది — ఏడడుగుల మించిన ఆత్మీయతా బంధం. ఈ బంధానికి వివాహమే పరమావధి అని నే ననుకోను; ఈమన అనుబంధం, ఆప్యాయత. ఎన్ని జన్మల నుండి మనల్ని ఆశీర్వదిస్తూ వస్తున్నదో; ఈ బంధం కాలాన్నిదాటి, ఉదాత్తంగా, అతిలోకంగా ఉండిపోవాలన్నదే నా తపన, ఆరాటమూను; నీకోసం నీ పలుకు కోసం నా ప్రతి అణువూ తహతహలాడుతుంది; తపించిపోతుంది. నీ సమక్షంలోనే ఈ నా జీవితం గడిచిపోవాలన్నదే నా ఆశ."

సిగ్గుతో, వివశత్వంతో శ్యామల కళ్లు అరమోడ్పులైనాయి; ఆ స్వాప్నిక పాలనిదుర అనుభూతిలో ఆమె మనసుదీపకలికయై ఎన్నెన్ని ఆలయాలలో హారతిని వెలిగించి వచ్చిందో;

"శ్యామూ...పైచదువులకు నేనుదూరంగా వెళ్తే."

శ్యామల ఒక్క క్షణం చంద్రకాంత్ వైపు చూసింది.

"నా నుండి నీవు దూరంగా వెళ్లేదెట్లా? నా గుండె గుడిలోనే ఆశీర్వదిస్తూ ఉండి పోయావుగా."

"శ్యామూ ..." అమృత స్పర్శలై తాకిన శ్యామల మాటలకు అతని గుండెలోని వేదనా మబ్బులు చిలికలు పేలికలైపోయాయి. ఒక మహాద్భుతమైన కాంతి అతని ముందు తళుక్కుమంది. ఆ కాంతి స్థిరమై, నిశ్చలమై అతని మనసంతా నిండి, హృదయమంతా నిండి, ఒక సృష్టి దరహాసాన్ని, జీవన సత్యాన్ని తనకు చెప్పినట్లు అతని శరీరం రాగిభావంతో పరిమళ భరితమైంది. వెన్నెల తరగవంటి స్వచ్ఛమైన, వ్యామోహ రహితమైన ప్రేమ భావం అతన్ని హృద్యంగా స్పర్శించింది. "శ్యామూ ఈ మనుగడను ఎంత సార్థకం చేశావు" అంటున్న అతని కళ్ళు సంబరంతో వెలిగిపోయాయి.

ఆ రాత్రి రామశాస్త్రిగారు భాగవత పారాయణంలో లీనమై ఉన్నారు.

"నాన్నా"

"ఏమిటి తల్లీ ?"

తలొంచుకొని తన మనసులోని సంశయాన్ని ఎట్లా తెలియజెప్పాలో తెలియక తల్లడిల్లుతున్న శ్యామల అవస్థను ఆయన తృటిలోనే గ్రహించారు


"ఒకవేళ కృష్ణుడు రుక్మిణి కోరికను మన్నించక పోయినట్లైతే?" ఈహఠాత్ప్రశ్నకు రామశాస్త్రిగారు మొదట నివ్వెరబోయారు. ఆ తర్వాత తేరుకొని..." ఎందుకు మన్నించడమ్మా; రుక్మిణమ్మ తల్లికి మనసుంది. ఆ మనసు నిండా కృష్ణనామం; ఆమె మార్గం చూసుకొంది; అది కృష్ణధామం పైగా కృష్ణభగవానుడు లీలా మానుషుడు.

"మరి .. మరి ... రుక్మిణి చేసింది తప్పు కాదా; అట్లా పరపురుషునికి ప్రేమ లేఖలు వ్రాయవచ్చా?"

"తప్పని ఎవరన్నారమ్మా, స్వయంవరాలు ఆనాడు ఉన్నవే ఆమె వలచిందీ, పిలిచిందీ సాక్షాత్తూ భగవంతుణ్ణి."

"ఆనాడు తప్పు కానిది, ఈనాడెందుకు తప్పుగా భావిస్తారు నాన్నా ?"

"మూడు తల్లీ; ఈ ప్రేమలు, వివాహాలు ఆనాడూ ఉన్నాయి, ఈనాడూ ఉన్నాయి; విలువలు కోల్పోతున్న నేటిమనిషి వాటి ప్రాశస్త్యాన్ని



పవిత్రతను నవ్వులపాలుజేసి, రచ్చబండ స్థాయికి దిగజార్చాడు. అందుకే నేటి యువతీ యువకులు కేవలం పై ఆకర్షణలకు భ్రమపడి, లోబడి, చేరువై, సమన్వయం కుదరక, దూరమై, శాప గ్రస్తుల్లా జీవించాల్సి వస్తున్నది. కాలాన్నిబట్టే నమ్మా, నిబంధనలు; కట్టుబాట్లూను ''

ఏదో మంచు పర్వతం తన చుట్టూ వల యాకారంలో పెరుగుతూవస్తున్నట్లు విలవిల్లాడి పోయింది శ్యామల. తన మనసులోని తపనను తల్లికి చెప్పుకొని ఉపశమనం పొందుదామంటే అ తల్లిగూడా తనకు దూరమైంది స్వర్గం నుండైనా తనకు తప్పక పంపుతుంది ఆశీస్సులు.

''నాకంతా తెల్సు తల్లీ.''

తండ్రి మాటవిన్న శ్యామల గుండెలు దడదడలాడాయి.

''చంద్రకాంత్ గుణవంతుడు ఆదర్శ వంతుడు; పైగా ధనవంతుడు. మన కులం గాని అతన్ని, నువ్వే ఏ మందో మాకో పెట్టి వల్లో వేసుకొన్నావని, ఆడి పోసుకొంటారు. శాస్త్రాలను అడ్డుపెట్టుకొని నాటకమాడానని నన్నూ మాటతూలతారు. అన్ని ధర్మాలకు కరు వ్వాచిపోతున్న ఈ రోజుల్లోనూ మనం కాస్త నిర్భయంగా, నిబ్బరంగా జీవించగలుగుతున్నా మంటే అది మన పూర్వ జన్మ సుకృతమే అనుకోవాలి; మనసును సాంత్వన పరుచుకో తల్లీ''

వెక్కి వెక్కి వచ్చే ఏడుపును ఎంత ఆపు దామనుకొన్నా శ్యామలకు సాధ్యం కాలేదు. ఆమె కళ్ళు ధారాపాతంగా వర్షిస్తున్నాయి.

''ఆడపిల్లవు; కళ్యాణం కావలసిన దానివి; కన్నీరు కార్చకమ్మా''

లాలింపుగా శ్యామల తలని మురుతూ అన్నారు రామశాస్త్రిగారు. ఆ లాలింపులోనే మనసును కూడ గట్టుకుంది శ్యామల, ధైర్యాన్ని కూడ దీసుకొంది తాను...తాను .సాహసించాలి! తన బ్రతుకుకు ఏర్పడ్డ, చల్లనినీడను, అర్థాన్ని, గమ్యాన్ని పదిలపర్చుకోవాలి, లేదా జీవితం దుర్భర మవుతుంది. ఆనాడు రుక్మిణిదీ ఒక విధమైన తరుగుబాటే, తన ప్రాణానికి మంగళ సంధానంగా మరో ప్రాణాన్ని సామరస్యంతో శృతి కూర్చు కోవటంలో తప్పులేదు, తప్పని సరి, ప్రకృతీ, ధర్మం ఎప్పుడూ ఒకటే; ఆచారాలు, అలవాట్లు మారినంతమాత్రాన ప్రకృతి మవులిక ధర్మా లెందుకు మారాలి ? నాన్నది పాప భీతి కాదు, లోకభీతి, ఆలోచనలతో ఒక నిర్ణయానికొచ్చిన ఆమె మనసు తేలిక పడ్డది

''నాన్నా''

''అడుగు తల్లీ''

''నేను 'యం ఏ' చదువుతాను.

ఒక్క క్షణం శ్యామల వైపు చూశారు రామశాస్త్రిగారు. ఆమె మనోభావాల్ని అర్థం చేసుకొన్నారు

''అట్లాగేనమ్మా, 'బి.ఏ.'లో పరిచయ మైన ప్రాచీన, ఆధునిక మహాకవులు సృష్టించిన విస్తృత సాహిత్య పరనంతో నీ జీవితం ఉజ్వల మవుతుంది. ఆదర్శమవుతుంది.

''చాలు నాన్నా... ఈ దీవెన చాలు నాకు''

ఆ తర్వాత, శ్యామల, చంద్రకాంత్ ఒకే యూనివర్శిటీలో ''యం.ఏ'' చదివారు. వారి సబ్జక్ట్సు వేరైనా ఇరువురి ఆలోచనా సరళి, చింతనాధార ఒకటే; ఆశయాలూ ఒకటే, ఒకరిని విడిచి ఒకరు ఉండలేరన్నంతగా అనుబంధం అల్లుకుపోయింది వారి మధ్య. అతనిసాన్నిధ్యంలో ఆమె కళ్ళు కమలాలే అయ్యేవి, ఆమె గుండెల్లో సన్నాయి సందళ్ళుగా అతని పలుకులు. చంద్ర కాంతిని మోసిమోసి పరిమిళాలను వెదజల్లుతూ ఊగిసలాడే పారిజాత తరువులా శ్యామల తనువు అతని ఆత్మీయతలో తన్మయావస్థను పొందేది.

''శ్యామూ, మనకు కొన్ని ఆశలూ, ఆలో చనలేకాదు ఆదర్శాలు, ఆశయాలూ ఉన్నాయి. వాటిని తీర్చుకోటానికి జీవితాలను అంకితం చేసి కొందాం ఈ పవిత్ర యాగంలో ఒకరికొకరం



నేషనల్ బుక్ట్రస్టువారు ఇటీవల నవశిక్షితుల కోసం రచించిన పుస్తకాలకు ఢిల్లీలో అవార్డుల నిచ్చారు అందులో శ్రీమతి టి. శాంతాదేవి (హైదరాబాద్) రచించిన 'ప్రకృతితో చలగాటం' పుస్తకానికి ప్రథమ బహుమతిని విదేశీవ్యవహారాలమంత్రి శ్రీ పి. వి నరసింహారావు గారు అందచేస్తున్న దృశ్యం


సహకరించు కొందాం. కన్నుమూసి తెరిచేంతలో కాలం గడిచిపోతుంది'' చంద్రకాంత్ మాటలు ఆమెకు పూలజల్లులా అన్పించి పులకించిపోయింది ఇద్దరు యువతీ యువకుల సామీప్యంలో తన్నుకొచ్చే స్పందనలూ, అనుభూతులూ, ఆశలూ అవి శారీరక కలయికల తహతహకే పరిమితమనుకోటం అర్థం లేనిదన్పించింది శ్యామలకు. నిజమే; చంద్రకాంత్ చెప్పినట్లు కళ్ళు తెరిచేంతలోనే కాలం తరలిపోయింది అనుకొంది శ్యామల. ఇరువురూ డాక్టరేటు బిరుదులందుకొంటున్న సందర్భంలో; ఆ తర్వాత అదే యూనివర్సిటీలో ఇరువురూ అధ్యాపకులుగా ఉద్యోగాలు పొందారు. లెక్చరర్‌గా తనకన్నా ఒక రెండు నెలలు ముందే లెక్చరర్‌గా నియమింపబడ్డ చంద్రకాంత్ సన్నిధిలో ఉన్న శ్యామల కన్నుల్లో ఎన్నో మొక్కుబళ్ళు ప్రతిఫలించాయి. తన ఇలవేలుపు చంద్రకాంత్‌కు అర్పణ చేసుకోవ టానికి, ఆరు ఋతువుల్ని, పంచభూతాలను తన కన్నుల్లోనే దాచుకొన్న శ్యామల కంటిపాపలు సృష్టికి కొత్త అందాలు అందిస్తున్నట్లుగా వెలిగిపోయాయి.

''చంద్రా..., నేనెంత పుణ్యం చేసు కొన్నానో''

''నేనేనా, పాపం చేసుకొన్నది'' కొంటెగా, చిలిపిగా చంద్రకాంత్.

శ్యామల గంభీరంగా ఉండిపోయింది. చేతివాటు దూరంలో ఉన్న 'స్విమ్మింగ్‌పూల్' లో ఈతలేస్తున్న పిల్లల కేరింతల సవ్వడి, నీటి కలకలల శబ్దం రాపాడే చీర కుచ్చెళ్ళులా గాలి గాలి అలల మంద మంద ధ్వని,

''చంద్రా .. నీవూ నాలానే వివాహం చేసుకోకుండా ఉండిపోయావ్, నీ జీవితం గూడా ఏ అనుభూతి లేని శిలాసదృశంగా మారింది. ఇందుకు నేనేగా కారణం...'' శ్యామల గొంతు డగ్గుత్తిక అయింది; చెప్పలేని ఏదో క్షోభతో ఆమె హృదయం బరువెక్కింది.



శ్రీరస్తు - శ్రీ త్రిపురసుందరీ వరశివాభ్యాంనమః

ఆంధ్రపత్రిక





రక్తాక్షినామసంవత్సరపూర్ణశాస్త్రీయపంచాంగము



'దైవజ్ఞచిన్తామణి' శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తిశాస్త్రి,
'భాషాప్రవీణ' శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి సిద్ధాన్తి సోదరులచే గుణించబడినది

పూర్తి ఆఫ్‌సెట్ ముద్రణతో
వెలువడినది

ప్రతులకు స్థానిక ఆంధ్రపత్రిక ఏజెంటును సంప్రదించండి.
లేదా మా కార్యాలయానికి వ్రాయండి.

విడిప్రతి వెల: రూ. **4-00.** రిజిస్టర్డు బుక్ పోస్టు రు. **7-50**

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధినగరం, విజయవాడ - 3


''శ్యామూ... సృష్టిలో స్త్రీ పురుష సంబంధాలు కేవలం వివాహంతోనో, శారీరక బంధంతోనో పదిలంగా ఉంటాయనుకోవటం పొరపాటు. స్త్రీ, పురుషుల మధ్య సమన్వయం కుదరనప్పుడు, సహధర్మం కరువైనప్పుడు ఆ వివాహానికి అర్థం లేకపోగా; అదొక ట్రాజెడీ; నీవు నా ప్రక్కనుంటే నా హృదయం రాగ రంజితమవుతుంది; నీ సాన్నిధ్యంలో నా మనసు సప్తరాగాలతో సుస్వరాలను ఆలపిస్తుంది. నీలోనే గృహలక్ష్మిని, ప్రసన్నలక్ష్మిని చూసుకొనే వరం ఇచ్చి నీవే నన్ను కటాక్షించావు. మళ్ళీ మన మధ్య వేరే వ్యక్తి రాకూడదు; ఈ కోవెలలో ఆ వ్యక్తికి స్థానం దొరకదు'' ప్రేమ వాహినులు ముంచెత్తిన ప్రశాంత అంతరంగ ప్రణయార్చనతో నిండి ఉన్న చంద్రకాంత్, ఆ సమయంలో శ్యామలకు తన జన్మాంతర తపస్సుకు సాక్షాత్కరించిన దైవమూర్తిగానే తోచాడు'' నా జన్మ జన్మల ఆరాధ్యదేవతా; నీ కోసం ఈజీవితమంతా ముడుపు కట్టి, మరో జన్మకు నీ సాన్నిధ్యం కోసం ఈ ముడుపునే పవిత్రంగా పదిలపర్చుకొంటాను'' అనుకొన్న శ్యామల హృదయంలో కోటిజ్యోత్స్నసరిత్తులు సుప్రతిష్ఠలయ్యాయి,

రామశాస్త్రిగారు శ్యామలకు లెక్చరర్ పోస్టు వచ్చిన తొలినాళ్ళలోనే రిటైరయ్యారు. ఇహలోక బాధ్యతలు తీరిపోయిన పూర్ణమనిషి. ఆయన; శ్యామల తరువాతి ఇద్దరాడపిల్లల వివాహం ఉన్నంతలో ఏలోటూ లేకుండా జరిపించగలిగారు. తనకు ఆసరాగా, అండగా తండ్రిని ఒప్పించి తన వద్దకు తెచ్చుకొంది శ్యామల. ఒక విషయం గూర్చిన, వేదన. నైరాశ్యం రామశాస్త్రి గారిని క్రుంగదీస్తుండేవి; కొలిమిలా ఆయన మనసు క్షోభతో రగులుకుపోతుండేది. రుక్మిణమ్మ చేపట్టిన మార్గం పట్ల అంత పవిత్రత, పారవశ్య భావాలు ఏర్పడ్డ తనకు, అవే భావాలు తన కూతురు విషయంలో ఎందుకు పరాస్తమైనాయి! ఎందుకు అవరోధాలుగా కన్పించసాగాయి! తన కూతురు మనసారా మలుచుకోబోయిన మార్గానికి తానే అడ్డుకట్ట వేశానన్న భావం ఆయనను అదే పనిగా పట్టి పీడించసాగింది. ఎంతగా నెట్టివేసుకొందామన్న, ఎంతగా సరిపెట్టుకుపోదామన్నా సాధ్యపడని రీతిలో ఆ భావమే, ఆయనను సలపట పెట్టసాగింది. మానసికమైన ఈ వత్తిడి ఆయన శరీరాన్ని కృశింపజేయుటమేగాక, పక్షవాతానికి గురిజేసింది.

రెండున్నర దశాబ్దాల కాలం అనంతకాల వాహినిలో అంతర్భాగమైంది. చంద్రకాంత్, శ్యామలలు అవివాహితులుగానే ఉండిపోయారు ... శ్యామల ఆలోచనలు గతంలో నుండి విడివడి వర్తమాన తీరాన్ని చేరుకొన్నాయి

ఇప్పుడు ... రాగరంజితమయ్యే తొలిసంధ్యలోనూ, కెంజాయికాంతుల విన్యాస స్పర్శలందించే మలి సంధ్యలోనూ ప్రొఫెసర్ చంద్రకాంత్, ప్రొఫెసర్ శ్యామల ప్రకృతికి ప్రియమైన నేస్తాల్లా, ఆరు ఋతువులు అందించే జీవనానుభూతుల ప్రతిరూపాల్లా, అనురాగ హారతు లందించుకొంటూ సాగిపోయే మమతానుబంధ సంచారుల్లా ఇరువురూ కలసి, ''వాక్'' చేస్తారు; చర్చించుకొంటారు; ముచ్చటించుకొంటారు. యవ్వనం అందించే శారీరక అనుభూతులు, వయసులు ఆరాటపడే కోర్కెల పరవళ్ళు, ఎదలో ముగ్గుల ముద్రలువేసే కౌగిళ్ళు, ఆ అనుభవాలు, వాళ్ళకు లేకపోయినా, ఆ ఇరువురి హృదయాలు ఒకరినొకరు ఆరాధించుకొనే ధ్యానమందిరాలు. ఆ ధ్యానంలో ఎంతజ్వలన; ఆ ఆరాధనలో ఎన్నెన్ని వెన్నెల కాంతిలహరులు; ఎన్నెన్నిప్రేమవాహినులు; మనువులకు అతీతమైన మనసు అందించే మధురమైన ఈ వాహినీ ప్రవాహం స్వచ్ఛమైంది. సృష్టికి ప్రియమైనదీను;

ఆ ఇద్దరి పరస్పర వాత్సల్యం, ఆత్మీయత, అర్చన, అర్పణ భౌతికభావ పరిధులు దాటి, శారీరక కామనలు అంతర్ముఖమై, ఆత్మానంద ప్రణయ జగత్తులో మగ్నమై, పంచభూతాల నీడలో పదిలమై, అనంత నిర్మల నిశ్చల వ్యాప్తమైన వెన్నెలమ్మ ఒడిలో సంగమమైనాయి; సార్థకమైనాయి. ★



తలలు రెండూ కలిసినప్పుడు
పేలకు లభిస్తుంది కొత్త నివాసం

స్కూలు గాని, ఇల్లు గాని, థియేటరు గాని కావచ్చు
పేలు వ్యాపిచెందటానికి ఇదే అవకాశం.
లైసిల్ లో అల్కహాల్ లేదు
ఇతర పేల మందులవలే లైసిల్ ఇగిరిపోదు. ఇది మీ తల, జుట్టులో ఉండే తేమను, పోషణనిచ్చే ముఖ్యమైన నూనెలను లాగేసి జుట్టు పొడిగా, బిరుసుగా తయారయేలా చేయదు చుండ్రు పట్టనివ్వదు.
లైసిల్ ఆయుర్వేద పద్ధతిలో రూపొందించిన నూనెలు గలది
సువాసనచిందే లైసిల్ పేలనూ, ఈళ్ళనూ చంపివేసే పనేగాక తలకు, జుట్టుకూ పోషణను సమకూర్చి చుండ్రు పెరగకుండా చేస్తుంది.
ఎందరెందరో డాక్టర్లు లైసిల్ వాడమని సలహా ఇస్తారు.
సత్వరం సురక్షితం ఫలప్రదం



సుడిూనిల్స్
లైసిల్
సుగంధిత పేల సంహారిణి
గణేశ్ నగర్, చించ్‌వాడ్, పూనా-411 033
Expresso/SCI/80/TL

అపరేషను, ఇతర వైద్య చికిత్సలతో నిరాశచెందిన సోదర, సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవంతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు.
స్త్రీ. పురుష వంధ్యాదోష నివారణా నిపుణులు.
మీకు బేబి/బాబు కావాలా



వివరములు ఉచితం
పోస్టు ద్వారా చికిత్స గలదు.. ఈ మాస ములలో స్వయముగా సంప్రదించుటకు

— తెనాలి —
గురువారం
ఆదివారం
మధ్యాహ్నం.. గం 12-00 నుండి
సాయంత్రం. గం. 5-00 వరకు

— విజయవాడ —
మంగళవారం
బుధవారం
శనివారం
మధ్యాహ్నం. గం. 12-00 నుండి
సాయంత్రం. గం 5-00 వరకు

శ్రీనాగార్జున మూలికా కుటీరం
2 వ లైను. కేదారేశ్వరపేట
తెనాలి 522 202..
విజయవాడ. 520 003..

వెలుగు-నీడ

సీరియల్

ఇచ్ఛాపురపు రామచంద్రం

(గత సంచిక తరువాయి)

సింగనీరం అట్టుడికినట్లుడికిపోతోంది.

చంచల అంతర్ధానమైపోయిందన్న వార్త అతితొందరగా అక్కడ వ్యాపించింది.

ప్రొడ్యూసర్లూ డిస్ట్రిబ్యూటర్లూ లబోదిబో మంటున్నారు. వాళ్ళు చేసే ఫోన్ కాల్స్‌కి లెక్క ఉండడంలేదు. అదంతా చంచల మీద అభిమానం కాదనీ, తమ పెట్టుబడి గురించి ఆత్రతనీ లతికకీ తెలుసు.

మద్రాసు వొస్తూనే ఆమె చేసిన మొదటి పని టెలిఫోన్‌ని నిర్విరామంగా ఉపయోగించి చంచల ప్రొడ్యూసర్లనీ, డిస్ట్రిబ్యూటర్లనీ, డైరెక్టర్లనీ గెట్ టు గెదర్‌కి ఆహ్వానించడం. ఈ సమావేశాన్ని రహస్యంగానూ — రిపోర్టర్లకి తెలియకుండానూ ఉంచడం

ఆ రాత్రి

అందరూ వొచ్చారు . పాతిక ముప్ఫయి మంది పైగా పార్టీ ప్రారంభమైంది. విదేశీ మద్యం ప్రవహించసాగింది. ఖరీదైన తిండి సప్లై కాసాగింది.

సమయం చూసి... ప్రారంభించింది లతిక.

''ఫ్రెండ్స్ !''

ఒక్కసారి ఆ హాలు నిశ్శబ్దమైపోయింది. అందరి కళ్ళూ లతికవేపు తిరిగాయి.

''నా ఆహ్వానం మన్నించి మీరందరూ వొచ్చినందుకు మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. దీనినిబట్టి తెలుస్తూంది మీకు చంచల మీదుండే ఆదరమూ అభిమానమూ...''

''ఔను. కాని... చంచలెక్కడ?'' ఆత్రంగా ప్రశ్నించాయి ఐదారు కంఠాలు.

''మీ క్షేమం కోరే మీకు దూరమైంది. ఆమెకీ మధ్య తన సౌందర్యం క్షీణించిందేమో అన్న అనుమానం కలగసాగింది. దానికి తోడు ఎవరో ఎత్తిపొడిచారట కూడా. ఆమె — తన సౌందర్యానికి పట్టిన గ్రహణాన్నుంచి బయటపడి —ద్విగుణీకృత శోభతో మళ్ళీ కామెరా ముందుకి రావాలనీ, ఆమె అందాన్ని చూసి ప్రేక్షకులు వెర్రెక్కిపోయి కనకవర్షం కురిపించి—నిర్మాతలను కోటీశ్వరులుగా చేయాలనీ... తనెంత మహత్తర త్యాగానికి తలపడిందో చెప్పినా మీరు నమ్మలేరు.

పాలు, పళ్ళు, తేనె అంతే ఆహారం. విస్కీ వంటి నిషాపానీయాలు ముట్టుకుందుకు వీల్లేదు. ఘనపదార్థాలు తీసుకోరాదు. ఇంకా ఎన్నెన్ని కఠిన నియమాలో !

ఇవన్నీ ఆమె కోసమా ? ఉహూ... మీ అందరి లాభం కోసమూ. ఆమె యీ త్యాగాన్ని అందుకే చేస్తూంది.''

''ఎన్నాళ్ళీ వ్రతం ?''

''ఓ నెల.''

''నెల్లాళ్ళూ మేము గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోవాలా ?''

''మిగిలిన సీన్లన్నీ తీసుకుంటూంటారు. ఆమె రావడమేమిటి, రోజుకిరవైగంటలు పని చేసి మీ పిక్చర్లు పూర్తిచేస్తుంది.''

నిట్టూర్చారు వారు.

''అర్థం చేసుకోండి. ఆమె చేస్తున్నదంతా మీకోసమే ...''

ఇంకేమీ అనలేకపోయారు వాళ్ళు.

ఒకరిద్దరు— ''చంచల అడ్రసేమిటి ?'' అని అడిగారు. కాని లతిక గడుసుగా తప్పించుకుంది అటువంటి చిక్కు ప్రశ్నల నుంచి.

అటు చంచలకీ . యిటు రంగానికీ మధ్య మంచి వారధిలా సమర్థవంతంగా పని చేసింది లతిక. ఆమె అటూ యిటూ తిరుగుతూండేది.

జరిగిన కథ — 2 : ప్రఖ్యాత సినీతార చంచల దగ్గరకు తనూ నటినవుదామని వచ్చిన జానకి ఆశ నిరాశవుతుంది. చంచల షూటింగ్ చివరి షాట్‌లో పడిపోతుంది. చంచల తను గర్భవతినని తెలిసి నిర్ఘాంతపోతుంది. లతిక తన చాకచక్యంతో చంచల గర్భవతి అనే విషయం ఎవరికీ అనుమానం రాకుండా దాచగలుగుతుంది. డెలివరీకి వేరే ఊరికి రహస్యంగా ఆమెను తీసుకొని వెళుతుంది.

నెల గడిచాక ''చంచలేదీ ?'' అంటే ఏదో సాకు చెప్పి మరోనెల పొడిగించింది. ఎలాగైతేనేం నిర్మాతలు చంచల స్థానం మరొకరికిచ్చే వీలు లేకుండా పరిస్థితిని కాపాడుతూ వొచ్చింది.

చంచల నుంచి టెలిగ్రామ్ వొచ్చింది తక్షణం బయలుదేరి రమ్మని. లతిక అక్కడికి వెళ్ళింది. అప్పటికే— చంచల ప్రసవవేదన అనుభవిస్తూంది

రాత్రి పదిగంటలు దాటుతోంది.

చంచల బాధతో అరుస్తూంది.

మెలికలు తిరిగిపోతూంటే ఆయా, నర్సూ, ఆమెని పట్టుకుంటున్నారు. డాక్టరు పర్యవేక్షిస్తూంది

లతికకు ఆమెమీద జాలితో కళ్ళవెంట నీళ్ళు వొచ్చేస్తున్నాయి.

అతి సుకుమారీ . సుందరీ.. మహానటి అయిన చంచలకు కూడా యింతబాధ తప్పలేదు! ఆమెకు ఆశ్చర్యమూ బాధా కూడా కలుగుతున్నాయి.

డాక్టర్ ఇంజక్షనిచ్చింది చంచలకి. పది నిముషాల అనంతరం... పెద్ద కేక . హాస్పిటల్ అదిరిపోయేలా.

చంచలకి మగపిల్లవాడు పుట్టాడు.

లతికకు కళ్ళు ఆర్ద్రమయాయి.

సిస్టర్— బేబీని శుభ్రం చేసి . స్నానమూ అదీ చేయించి తెచ్చేసరికి— చంచల కూడా నీరసంగా కళ్ళు తెరిచింది లతిక ఆమెకు ఉపచారాలు చేస్తూంది.

సిస్టర్ చేతిలోంచి బాబు నందుకుని—ఆమెను బయటకు పంపేసి— ''చూడు చెల్లీ ! బాబు ఎంత బాగున్నాడో !. నీ బాబుకి నీ అందమంతా వొచ్చేసింది. అచ్చం నీ పోలికే. '' అంటూ బాబుని చంచల పక్కన పరుండబెట్ట బోయింది.

అంత నీరసంలోనూ— కఠినంగానూ బిగ్గరగానూ అరిచింది చంచల. ''వొద్దు. ఆ

వెలుగు - నీడ

పీడని... ఆ పిశాచాన్ని... నా పక్కన వొద్దు... నాకు వాడొద్దు.''

తెల్లబోయింది లతిక. ఆమె— నమ్మలేక పోతూంది చంచల వైఖరిని. పండంటి బాబు— ఆమెకు పీడలా పిశాచంలా అనిపిస్తున్నాడా ! ? చంచల—స్త్రీయేనా, లేక ... ?

''ఒక్కసారి బాబు ముఖం చూస్తే ... హృదయానికి హత్తుకోకుండా ఉండలేవు. నీ రక్త మాంసాల నుంచి పూచిన యీ చిన్ని పూవు ఎంత సుకుమారంగా అమాయకంగా ఉందనీ ! చెల్లీ, యీ సృష్టి చిన్న సృష్టి. నీ స్త్రీత్వానికి సాఫల్యం. గర్వకారణం. ఆనంద దాయకం.''

''నాకు చిరాకు తెప్పించకు నీ మాటలతో. వాడిని యిక్కడి నుంచి తీసుకుపో. నా కంట పడనివ్వకు. వాడు నన్నెన్ని యిడుములపాల్జేశాడు ! సృష్టిలేదు ముష్టిలేదు. వాడు నాకొద్దు నేను వాడిని కన్నానన్న అపఖ్యాతి నాకంట కూడదు. నామీద మచ్చ పడకూడదు. తీసుకుపో. నా కంటికి కనపడకుండా తీసుకుపో. వాడు నా ఎదుట పడ్డాడో ఏంచేస్తానో నాకే తెలియదు. నిర్దాక్షిణ్యంగా, రాక్షసిలా, పీక పిసికి కిటికీ అవతలకు విసిరేస్తానేమో.''

నిర్ఘాంతపోయింది లతిక.

ఆమె కంతా అయోమయంగా అనిపించింది ఓ క్షణంపాటు. పడుకున్న చంచల — పడుకున్న రాక్షసిలానే కనిపించింది.

చంచలకు స్త్రీ రూపమే ' స్త్రీ ఆంతర్యం లేదా ? కొంచెమయినా ప్ర లేకుండా ఎంత నిర్దయ ప్రదర్శి కొన్ని గంటలేనా వయసులేని తన కొడుకుమీద !

''సరే. తీసుకుపోతాను. కాని... మీ బాబుని ఒక్కసారి కళ్లారాచూచుకో. ఇది చాలా అవసరం. నీ మేలు కోరే చెబుతున్నాను. పీక పిసికేసే రాక్షసిలాగ కాదు, కన్న తల్లిలా ప్రేమగా ఒక్కసారి చూసుకో. అలాగే తీసుకు పోతాను—''

ఒక్కసారి తన సంతానం వేపు చూస్తే ఆమె మనసు కరిగి–మారిపోదూ ? ప్రసవవేదన, మద్రాసు వదలవలసి రావడం—యీ కారణాలుగా ఆమెకు కలిగిన కోపమంతా— అమాయకపు లేత ముఖం చూసేసరికి పటాపంచలై పోదూ ? ఒక్కసారి చూసేసరికి ఆమెలోని మాతృత్వం మేలుకోదూ ?

ఆమె — చూసింది.

ఒక్క క్షణం. రెప్పవేయకుండా.

''తీసుకు పో !''

లతిక ఆశలు అడియాస లయ్యాయి.

''కదలవేం ? చూశానుగా ? తీసుకుపో—''

లతిక— బాబు నెత్తుకుని వెళ్లిపోయిందా గదిలోంచి.

ఇంత చక్కని బాబుని అలా త్యజించేందు కామెకెలా నోరూ చేతులూ వొచ్చాయో అనుకుందామె, చివరిసారిగా.

పదిహేనురోజుల అనంతరం ...

మద్రాసు... చంచల నివాసంలో బ్రహ్మాండమైన విందు జరుగుతోంది. లతిక చాకచక్యం వల్లా, మాటకారితనం వల్లా... పరిశ్రమలోని ప్రముఖులందరూ ఆ విందుకు రప్పించబడ్డారు.

విదేశీ విస్కీ ఏరులై పారుతూంది.

ఖరీదైన పదార్థాలు విరివిగా అందజేయబడుతున్నాయి. అయినా— ఆహూతుల దృష్టి యిటులేదు. వేరొక వేపుంది. చాలా సరయిన క్షణంలో —

దేవకన్యలా ...

అందాల బొమ్మలా ...

అపరంజి విగ్రహంలా ... ప్రత్యక్షమైంది చంచల.

అందరూ ఆశ్చర్యపోయారామెను చూసి, ఆమెలోని కొత్త అందాన్ని చూసి. వాళ్లకి మతి పోయినంత పనయిందామెనలా చూసేసరికి.

''రేపు— లతికని సంప్రదించి కాల్‌షీట్లు ఏర్పాటు చేసుకోండి. ఇంతవరకూ మీకు కలిగించిన అసౌకర్యానికీ ఆలస్యానికీ మన్నించండి నామీద అభిమానంతో —'' నమస్కరించింది చంచల.

''బాధలేదు...'' అరిచారందరూ.

దాసుని తప్పులు దణ్ణంతోసరి అంటారదేనేమో అనుకుంది లతిక — మనసులో.

విందు ముగిసింది.

చంచల - లతికను కౌగలించుకుంది

''నువ్వు నన్ను రక్షించావ్. కాపాడావ్.''

''నేను చేసిందేముంది ?''

''అప్పుడు నాకు గర్భమని తెలియకుండా ఉండేటట్లు చిత్రంగా వస్త్రం ధరింపజేశావ్ ఇప్పుడు... నన్నింత అందంగా తీర్చిదిద్దింది నువ్వు కాకమరెవరు ? లతికా ! ఇంక ఫరవాలేదు. మనం మళ్లీ మన సింహాసనం అధిష్టించగలం. శిఖరాన్నధిరోహించగలం.''

''మీలో కొత్త అందానికి కారణమేమిటో తెలుసా ? నేనుకాదు. మీ మాతృత్వం ! తల్లి కావడంతో స్త్రీలో కొత్త అందాలు విడతాయి.''

''ఓహో ! ఇవన్నీ నీకెలా తెలుసు ?'' నవ్వింది.

''మధ్యతరగతి... పేద కుటుంబాలలో రహస్యాలకు చోటుండదు. అంతా యిరుకే. అందుచేత పిల్లలు కూడా ఆరిందాలయిపోతారు. అలాగే నేనూ.''

''సరే... ఒక్క విషయం... ఆ రహస్యం... అది... నువ్వుకూడా మనసునుంచి తుడిచేసుకోవాలి. మరచిపోవాలి. ఈ రంగంలో — గోతులు తీసేవాళ్లెక్కువ. మన — రెండు మూడు నెలల అంతర్థానాన్ని ఆరాలు తీస్తారు సుమా.''

భారంగా నవ్వి—ఊరుకుంది లతిక.

చంచల— మళ్లీ ఎదిగిపోయింది.

ఎత్తుల కెగిరిపోయింది.

ఈసారామె ముందే జాగ్రత్తలు పడేది. అబార్షన్లు... ఆమెకు అవలీల అయిపోయాయి.

''నువ్వు నటిస్తావా లతికా ?'' అడిగిందోసారి.

నవ్వింది లతిక. ''వొద్దు —''

''ఏం ? అసలు నువ్వొచ్చింది... అందుకే కదా ?''

''అది— అప్పటి మాట. ఆనాటి మాట. అంతే.''

ఎలాగ చెప్పగలదు చంచల ముఖం మీద అంతకంటె ? చంచలను చూసీ చూసీ నటీమణి జీవితమంటేనే అసహ్యం పుట్టేసింది లతికకి. అదీకాక... ఆమె ఒకతన్ని వివాహమూ చేసుకుంది. ఆ దాంపత్యం ఓ చిత్రమయిన కథ. పోషణ — లతికదే. నాకూ పెళ్లయిందన్న తృప్తి మాత్రం మిగిలిందామెకు. ఆమె అంతకంటె కోరుకున్నదీ లేదు. ఆ దంపతులలో లతికే భర్త. అతను భార్య. చంచలను కనిపెట్టుకుని ఉండడానికే సరిపోతుంది లతిక కాలమంతా.

చంచల — రంగంలో — వీరవిహారమే చేస్తూంది.

కాలం— పరుగులు తీస్తూంది.

ఒక్కసారి కూడా తన గతాన్ని గుర్తు చేసుకోలేదు చంచల. ఆమె— తను ఒక బాబుని ప్రసవించిన విషయాన్నే మరచిపోయినట్లుంది. గతం దలుచుకుందుకామె కసలు తీరికే ఉండడం లేదు.

పరుగు... పరుగు... పరుగు.

అవకాశాల వెంట... పేరు ప్రఖ్యాతుల వెంట... ఐశ్వర్యం వెంట ఒకటే పరుగు.

లతిక జీవితం చంచల కంకితం చేసేసింది. ఆమె చంచలకు సర్వమూ అయిపోయింది. ఫ్రెండ్. . ఫిలాసఫర్... అండ్ గైడ్...

పదిహేనేళ్లు గడిచిపోయాయి చూస్తూండగానే చంచలకి నిజమైన వయస్సు నలభై రెండు, ఆ పుట్టిన రోజున ఆమె ముప్పయి కొవ్వొత్తులని మాత్రమే ఊది ఆర్పినా.

అదుగో... అప్పుడే...ఊహించని మార్పులు వొచ్చాయి. చంచల స్థానం కదిలిపోడం మొదలు పెట్టింది.

ఆ సంవతత్సరంలో ఆమె మూడు పిక్చర్లకంటె ఎక్కువ వాటిలో బుక్ కాలేదు. కొత్తగా వొచ్చిన అమ్మాయికి వెళ్లిపోయాయి చాలా బుకింగులు.

చంచల వెర్రెత్తిపోయింది. ప్రొడ్యూసర్ల వెనుకా డిస్ట్రిబ్యూటర్ల వెనుకా పిచ్చికుక్కలా పరుగెత్తింది. కాని—ప్రయోజనం లేకపోయింది. ఆమె యిలాగ వేషాలకోసం దిగజారిందని ఫీల్డులో నలుగురూ నవ్వుకోడంతో ఆమె సంతకం చేసిన కంట్రాక్టులు కూడా రద్దు చేసుకున్నారు నిర్మాతలు అడ్వాన్స్ వొదులుకుని.

చంచలకి— ఒక్క బొమ్మ కూడా లేదు! దురదృష్టవశాత్తూ — విచిత్రంగా, ఆమె హటాత్తుగా కీర్తి సింహాసనం నుంచి క్రిందకు తోసివేయబడింది.

ఇది ఆమెకు తీరని అవమానమూ, భరించలేని అవస్థా అయింది. ఏంచేయాలో తోచలేదామెకు. విపరీతంగా తాగడం మొదలు పెట్టింది. ఇరవై నాలుగు గంటలూ తాగుడే. లతిక కామె మీద అపరిమితమయిన జాలి కలిగేది.



ఇంక చూడలేక— ఆ రాత్రి ఆమె గదిలోకి నడిచింది.

“చెల్లీ” పిలిచింది, ఆమె పక్కమీద కూర్చుంటూ.

ఆమె కళ్లు తెరిచింది బలవంతంగా. దృష్టి నిలిపి చూసింది. ఒక్కక్షణం ...

“లతికా!” అంటూ భోరున ఏడుస్తూ ఆమెను చుట్టుకుపోయింది.

“ఏమైందని మీరిలా బాధపడుతున్నారు?”

“ఇంకా ఏమవాలి? ఐపోయింది. అంతా ఐపోయింది. సర్వనాశనం ఐపోయింది. ఓడిపోయాను. పూర్తిగా ఓడిపోయాను. నన్ను ఫీల్డు కాలితో తన్నేసింది.”

“ఏమీ లేదు. మీరూరికే ఊహించుకుంటున్నారంతే.”

“కాదు... నీకు తెలియదు. నన్ను ఔట్ చేసేశారు. కొత్తగా వొచ్చిందే ... ప్రియ ... దానికి పట్టంకట్టారు. ఎందుకో తెలుసా? అది కుర్రది. దాని వొంట్లో యౌవనముంది... ఈ ముసిలి ప్రొడ్యూసర్లకీ డిస్ట్రిబ్యూటర్లకీ ఆ వన్నెలాడి తన అందాలతో విందు చేసి ... కంట్రాక్టులు కొట్టేసింది.”

“కాని... మీలోని నటన ...”

“నటనెవడిక్కావాలి? అగ్రిమెంట్లూ కంట్రాక్టులూ గ్లామర్‌తో, పై మెరుగులతో పూర్తవుతున్నాయి.”

లతిక ఆశ్చర్యపడింది. బాగున్నరోజుల్లో చంచల మాత్రం చేసిందేమిటి? ఆమె తన స్థానాన్ని పటిష్టం చేసుకుంటూ వొచ్చింది అలాగేగా!

“ఆరునెలలాగండి. ఓపిక పట్టండి. మళ్ళీ మీఛాన్సులు మీకొచ్చి తీరుతాయి. ప్రియకు అందమూ యౌవనమూ ఉండొచ్చు కానీ మీ నటనామెకెలా వొస్తుంది?”

“లతికా!” నిజమేనా అన్నట్లు చూసింది.

“ఔను. ప్రియ సినిమాలు ఫ్లాప్ ఔతాయి. ప్రేక్షకులు వెర్రివాళ్లు కారు. నటనలేని ఉత్సవ విగ్రహాలని ఎన్నాళ్లో సహించరు. ఆ బొమ్మల్ని తిప్పికొడతారు. దానితో— ఫీల్డు మళ్లీ మీ పాదాల మీద పడి ప్రార్థిస్తుంది.”

“కాని... అన్నాళ్లు ఊరికే ఎలా ఉండేది? రంగేసుకోని రోజున నాకు తిండి నోటికి పోదే!”

“ఒక మాట చెబుతాను. శాంతంగా విని ఆలోచిస్తారా?”

“నీకంటె నాకు చెప్పదగిన వారెవరున్నారు?”

వెలుగు - నీడ

''బాధపడకండి. మీరు నిర్విరామంగా పని చేయడంతో మీ ఆరోగ్యమూ అందమూ కూడా తగ్గిపోయాయి. పైగా అబార్షన్లు... అవీ మీ అందాన్నీ ఆరోగ్యాన్నీ తినేశాయి...''

మంచంమీంచి దూకి — నిలువుటద్దం ముందు నిలుచుంది చంచల. నిషావల్ల ఆమె నిటారుగా నిలబడలేకపోతూంది. దృష్టి సరిగా కేంద్రీకరించలేకపోతూంది. ఐనా అద్దంలోని తనవంక తదేకదీక్షగా ఓ నిముషం చూసి — ''నిజమే —'' అంది రుద్ధ కంఠంతో. ఆమె కళ్లవెంట కన్నీరు కారుతోంది.

''అందుకే... మీరీ విరామాన్ని సద్వినియోగం చేసుకోండి. జారిపోయిన అందమూ ఆరోగ్యమూ తిరిగి పొందడానికి ప్రయత్నించండి.'' అన్నదేకాని ఆమె కంఠంలో ఆట్టే ఆశ గోచరించడంలేదు.

''ఔను. అప్పుడు మళ్లీ... నా సింహాసనం నాకు దక్కుతుంది. ప్రియను కాలితో నెట్టేసి...''

చంచల నవ్వు — విషపు పాము బుసకొట్టినట్లుంది. అప్పటికి చంచల కొంచెం స్థిమిత పడింది.

రోజులు గడుస్తున్నాయి.

చంచల తాగడం మానలేదు. తగ్గించ నయినా తగ్గించలేదు.

''ఏమిటమ్మా యిది ?'' అడిగింది లతిక.

''నరకం... నరకం మరెలాగో ఉండదు. ఇదే...''

''ఇప్పుడు మీకేమైంది ? బోల్డంత ఆస్తి...''

''వెధవ డబ్బు... అదేమీ తృప్తి నివ్వదు. నా మనసులో భీకర సంగ్రామం జరిగిపోతూంది క్షణక్షణమూ. ఆ ప్రియ— అదే మెదులుతూంది నా కళ్ల ముందు నన్ను వెక్కిరిస్తూ. నా స్థానాన్ని ఆక్రమించుకుని... నన్ను హేళన చేస్తూంది నిరంతరం. ఎలా భరించేది ?''

ఆమె బాధ లతికకి తెలుసు.

''స్టుడియోలలో... పదిమంది గౌరవమూ అందుకుంటూ వాళ్లచేత కీర్తింపబడుతూ బతికినదాన్ని. ఒంటరిగా ఈ గదిలో... ఎవరికీ ఏమీ కానట్లు... నా తరం కావడంలేదే లతికా ! నేను భరించలేక పోతున్నాను.''

మేటినటి అయిన చంచల— బేలగా అంది. కళాకారులకు పట్టే యీ గ్రహణం— వారి కతి దుర్భరమూ, అమిత దుస్సహమూ.

''పోనీ... నేను వెళ్లి మీకు వేషాలకోసం ప్రయత్నించేదా ?'' అన్నదే కాని— ఏం జరుగుతుందో లతికకీ తెలుసు.

ఆ మధ్య— చంచల యాతన చూడలేక— అలాగు ప్రయత్నిస్తే—

ఆ ప్రొడ్యూసరు అతి హేళనగా — ''ఏలినన్నాళ్లు ఏలింది. ఇంకా తృప్తిలేదూ ? ముసిలిదైపోయింది. కుర్రవేషాలు వేస్తే — చూసేవాళ్లు చస్తారు. అమ్మ వేషాలు వేస్తుందేమో అడుగు'' అన్నాడు.

ఈ రంగం యింతే. ఐతే, నెత్తికెక్కించుకోడం, లేదా కాలితో తన్నడం. అంతే తప్ప మనిషిని మనిషిగా చూడరు. చూడలేరు. అనుకుంటూ వొచ్చేసింది.

నిజానికి చంచల కూడా న్యాయంగా ఆలోచించడంలేదు. తన రోజుల్లో ఏ న్యాయం పాటించబడిందో, తనెలా ప్రవర్తించిందో — యిప్పుడు ప్రియా అలాగే చేస్తూంది. ఇందులో నేరారోపణకేముంది ? అవకాశాలందిన వారు వినియోగించుకుంటారు, ఎవరిని బలిచేసయినా సరే. ఈ ఫీల్డులో యిదే న్యాయం.

ఏడాది గడిచింది.

పుట్టిన రోజంటూ నలుగురినీ పిలిచింది.

విందు ఏర్పాట్లు జరిగాయి ఘనంగా. ఎవరూ రాలేదు !

భోరున ఏడుస్తూ కూర్చుంది చంచల. ''ఎంత అవమానం ! నేను ఫేడౌటయిపోయానని యింతకంటె యింకెలా చెబుతారు ? అన్యాయం...''

లతిక ఏమీ లేదు. తను మౌనంగా ఉండిపోయింది ఆమె దుఃఖించనిస్తూ. ఈ పరిస్థితి వొస్తుందని ఆమె కొన్ని నెలల క్రిందటే పసికట్టినట్లుంది.

చంచలలో నలభై రెండేళ్ల వయస్సు స్పష్టంగా కనిపించి పోతూంది, కామెరా కూడా దాచలేనంతగా.

ఆమె కళ్లల్లో కాంతి లేదు, వొంటిమీద మెరుపులేదు. ఆమెలో గ్లామర్ లేదు. గ్లామర్ కే తప్ప నటనకాట్టే విలువీయని చిత్రరంగానికి కామె పనికిరాదిక.

ఏడ్చిఏడ్చి అలసిపోయింది చంచల. అప్పుడు— ''చూడు చెల్లీ ...'' అంటూ అనునయంగా పిలిచింది లతిక.

చంచల పలుకలేదు.

''మీ విచారం అనవసరం —''

''ఆ !''

''ఔను. ఇదీ ఒక విధంగా మంచిదే ఏమో !''

''లతికా !''

''నటించినన్నాళ్లు నటించారు. కీర్తి కిరీటాలు పొందారు. పేరు ప్రఖ్యాతులూ ... ఆస్తి సంపాదించారు. దేనికి మాత్రం అంతెక్కడ ? విచిత్రమయిన చిత్రరంగంలో ఎక్కువ జీవితమే గడిపారు. ఇప్పుడు మీ వయసు నలభై రెండు. ఇప్పుడయినా— మీరు వాస్తవిక జీవితంలోకి అడుగుపెట్టడం మంచిది. జీవితమంటే రంగులూ నటనే కాదు. స్త్రీ జీవితానికి అర్థమూ ప్రయోజనమూ మరింత విశాలం.''

ఆశ్చర్యంగా చూసింది చంచల.

''మిమ్మల్ని మీరే ప్రశ్నించుకోండి. జీవితంలో మీరేం అనుభవించారు ?'' సూటిగా అడిగింది లతిక ఆమె కళ్లల్లోకి చూస్తూ.

ఆ ప్రశ్న—ఆమె అంతరంగాన్ని అల్లకల్లోలం చేసి వొదిలింది. తను — జీవితం అనుభవించలేదూ ?

స్త్రీగా తను — మగవారితో గడిపింది. తనకి పురుష సౌఖ్యం లభిస్తూనే ఉండేది.

[ఇంకా వుంది]

ఆంధ్రాబాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లుగా ప్రమోట్ అయిన శ్రీ కె. వి. భాస్కరరావు, శ్రీ బి. రంగారావుగార్లని ఇటీవల విజయవాడలో ఈదుపుగంటి లక్ష్మణరావు దంపతులు సత్కరించిన సందర్భంగా తీసిన చిత్రం. లక్ష్మణరావు దంపతులతోపాటు శ్రీయుతులు కె. వి. భాస్కరరావు, తుర్లపాటి కుటుంబరావు, బి. రంగారావు, విజయవాడ ప్రథమ మేయరు టి. వెంకటేశ్వరరావుగార్లని చిత్రంలో చూడవచ్చు.





"ఇష్టంగా చేసేపనులు ఎప్పటికీ మానను."

Poornima

"చిత్తం వచ్చిన రీతిలో జీవించడం.
వళ్లు సమంగా ఉండేలా వ్యాయామం చేయడం.
గుర్రాలపై స్వారి చేయడం, కార్లలో దూసుకెళ్లడం.
వెళ్లిన చోటల్లా వింత ఆనందం పొందడం.
అన్నిటికీ మించి, నా చర్మ సౌందర్యాన్ని ఎప్పటిలాగే లక్స్‌తో
కళకళలాడేలా ఉంచుకోవడం."




HLL-9715

శుద్ధమైన సౌమ్యమైన లక్స్ – సినిమా తారలకు సౌందర్యాన్నిచ్చే సబ్బు

హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ఠ ఉత్పాదన

సినిమా



'బొబ్బిలి బ్రహ్మన్న'లో కృష్ణంరాజు జయసుధ

కృష్ణ హీరోగా శ్రీ సత్యచిత్ర తొలిచిత్రం

''కష్టేఫలి కష్టపడే జీవే హాయిగా మనుగడ సాగించగలడనే కథానాయకుడి సిద్ధాంతం కడుపుబ్బ నవ్వించే సన్నివేశాలు కూడా ఎన్నో ఉంటాయి,'' అన్నారు పర్వతనేని సాంబశివరావు ఈయన దర్శకత్వంలో సత్యనారాయణ, సూర్య నారాయణ 'శ్రీ సత్యచిత్ర' పతాకంలో నిర్మించే తొలిచిత్రం మొదటి షెడ్యూల్ మార్చి 20 నుంచి నెలాఖరు వరకు మద్రాసులో జరిగింది కృష్ణ, సుమలత, ఊర్వశి, సత్యనారాయణ, రావు గోపాలరావు, గుమ్మడి, జగ్గయ్య, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, అన్నపూర్ణ నటిస్తున్నారు పరుచూరి సోదరులు సంభాషణలు, వేటూరి గీతాలు, కె వి మహదేవన్ సంగీతం, శంకర్

శోభన్ బాబు, జయసుధ 'దండయాత్ర'



ఈ ఉత్తమ సందేశాన్ని చెబుతూ ఉపన్యాసం విరమిస్తున్నాను,'' అంటూ కూర్చున్నాడు.

విజయనిర్మల స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో టి. శ్రీనివాసరెడ్డి నిర్మించిన వినయ్‌మూవీస్ ''ముఖ్యమంత్రి'' చిత్రం ఏప్రిల్ 19న విడుదల.

"డిస్కోకింగ్" తో పాత్రికేయుల గోష్ఠి

డిస్కోకింగ్ చుట్టూ కొందరు పత్రికా విలేకరులు కూర్చొని ఉన్నారు— వారిలో ఒకరు (గణేశ్‌పాత్రో) ''ఒసిబిసా పర్యటనలో కూడా వసూలు కానంత మొత్తం మీ ప్రోగ్రాంకి వసూలైంది కదా, ఇంత రికార్డు సాధించినట్టు తెలియగానే మీకేమనిపించింది?'' అని ప్రశ్నించారు.

డిస్కోకింగ్ (బాలకృష్ణ) సమాధానం : ''ఇది నా రికార్డు అనుకోవడంలేదు నేను. ప్రజలకు డిస్కో సంగీతం పట్ల గల రికార్డు. అంతే!''

''మీరు డిస్కో డాన్సు ఎక్కడ నేర్చుకున్నారు?''


''ప్రకృతిని చూసి నేర్చుకున్నాను— అడుగడుగునా లయ విన్యాసాలతో నిండిన ఈ జగత్తు నా గురువు, నా తల్లి, నాకు దైవం.''

''మీ విజయానికి మీ తల్లిగారు ఎంతవరకు బాధ్యులు?''

''ఆమె చిన్నప్పుడు నేర్పిన మాటలే ఈరోజు నాకు పాటలయ్యాయి, చిన్నప్పుడు ఆమె సవరించిన నాతప్పటడుగులే ఈరోజు ప్రజలు ఆదరించే నా అడుగులయ్యాయి. నేను పుట్టకముందే ఆమె

'డిస్కోకింగ్' లో బాలకృష్ణ, తులసి





'దానవుడు' శోభన్‌బాబు


నా గురించి కన్న కల— ఈరోజు నేనయ్యాను,'' అంటూ డిస్కోకింగ్ వెళ్లి తల్లి పక్కన కూర్చున్నాడు.

కెమెరా క్లిక్‌మంది.

తాతినేని ప్రసాద్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో అశోక్ నిర్మించిన శ్రీ విష్ణు ఫిలిమ్స్ ''డిస్కోకింగ్'' చిత్రం ఏప్రిల్ రెండోవారంలో విడుదల.

మెహబూబ్ ప్రొడక్షన్స్

''తెనాలి పరిసరాలలో ఏప్రిల్ రెండవవారం నుంచి ఒకే షెడ్యూల్లో షూటింగ్ ముగిస్తాం,'' అన్నారు బొబ్బిలి ప్రకాశరావు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో మెహబూబ్ ఖాన్ సమర్పించే చిత్రంలో రామకృష్ణ, ప్రభ నాయకా నాయికలు. హరిబాబు మాటలు,పాటలు రాశారు. మాధవరావు సంగీతం, సి. హెచ్. యజ్ఞనారాయణ ఛాయతో, సి. పళని, మెహబూబ్ బేగం నిర్మాతలు.



కృష్ణ, జయసుధ, 'బంగారు కాపురం'

'కామ్ యాచ్' లో జితేంద్ర, రాధ



సినిమా

"బంగారు కాపురం" రెండో షెడ్యూల్

''మార్చి 1 నుంచి 14 వరకు జరిగిన మొదటి షెడ్యూల్‌లో నాలుగు పాటలు, కొన్ని సన్నివేశాలు పిక్చరైజ్ చేశాం,'' అన్నారు సి. చంద్రశేఖరరెడ్డి. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో బూర్లె రామకృష్ణారావు సమర్పించే శ్రీ పంచవటి చిత్రాలయవారి ఈ చిత్రం రెండో షెడ్యూల్ ఏప్రిల్ 1 నుంచి 10 వరకు, చివరి



'సితార' లో భామప్రియ

షెడ్యూల్ మే 1 నుంచి 10 వరకు జరుగుతాయి. కృష్ణ, జయసుధ, జయప్రద, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, రమణమూర్తి బాలాజీ, ఎస్. వరలక్ష్మి, అన్నపూర్ణ, స్వప్నప్రియ, అనుపమ, వై. విజయ, స్మిత, జయమాలిని, అనూరాధ వగైరా తారాగణం. కోగంటి విజయకుమార్ నిర్మాణ సారథి – సత్యానంద్ సంభాషణలు, జె. వి. రాఘవులు సంగీతం, లక్ష్మణ్‌గోరే ఛాయ, భాస్కరరాజు శిల్పం, గౌతంరాజు కూర్పు, పొన్నతోట రఘురాం ప్రొడక్షన్, మన్నె రాధాకృష్ణ–రావినూరి సహదర్శకత్వంతో కోగంటి విశ్వేశ్వరరావు నిర్మాత.



అక్కినేని, శ్రీదేవి

ఉప్పెనలా దుఃఖం ముంచుకొచ్చింది.

''మేరీ, అలాంటిదేమీ జరక్కుండా నే చూస్తాను— మీ అమ్మ నాన్నకెలాగో చెప్పి సమాధానపరుస్తాను. వాళ్లను ఒప్పిస్తానన్న ధైర్యం నాకుంది కానీ, పీటర్‌కు ఎలా చెప్పాలో —వాడసలే ఆవేశం మనిషి...''

తన అన్న పీటర్ (కృష్ణంరాజు) పేరు వినగానే మేరీ భయంగా చూసింది. ''ఫాదర్ !''

మేరీ భుజం తడుతూ, ''అన్నిటికీ ఆ భగవంతుడే ఉన్నాడు, మేరీ ! నువ్వేం భయపడకు —ఆవేశంలో ఏ నిర్ణయం తీసుకోకు. ఆత్మహత్య లాంటి పిచ్చిపనులు చేయకు. జరిగిందేదో జరిగి పోయింది— నేను చేయవల్సింది, చేయగలిగింది, చేస్తాను,'' అన్నాడు ఫాదర్.

''షాట్ ఓ—కే అయ్యాక వీళ్ల సంభాషణను కొద్ది దూరం నుంచి గమనించిన లక్ష్మి (విజయశాంతి) అపార్థం చేసుకుంటుంది. ఈ చిత్రంలో నాగేశ్వరరావుగారు ఎస్. పి., కూడా,'' అని తెలియజేశారు జగపతి ఆర్ట్ పిక్చర్స్ అధినేత, డైరెక్టర్ వి. బి. రాజేంద్రప్రసాద్.

పది రీళ్ళు పూర్తయిన ''లింగడు — రామలింగడు''


''లారెల్—హార్డీ టైప్ స్లాప్‌స్టిక్ కామెడీ చిత్రం. ఇంతవరకు పది రీళ్ళు తయారైంది. మార్చి 20కి మొత్తం షూటింగ్ పూర్తయి పోతుంది,'' అన్నారు పింజల భాస్కరరావు. ఈయన కథ, మాటలు, దర్శకత్వంలో విజయలక్ష్మి క్రియేషన్స్ సమర్పించే శ్రీ భాగ్యలక్ష్మి కంబైన్స్ ''లింగడు—రామలింగడు'' చిత్రంలో వెంకటేశ్, గణేశ్, సిలోన్ మనోహర్, ఎస్.ఎస్. రెడ్డి, రాజు, రామమోహన్, జయమాలిని, రాజేశ్వరి, కల్పనారాయ్ నటించారు. జూనియర్ సముద్రాల సంగీతం, కోటిలింగం ఛాయ, వి. రంగారావు శిల్పం, ఎస్. ఆర్. కాజా కూర్పు, వీరారెడ్డి నిర్మాణత, హనుమంతు నృత్యాలతో ఎ. ఎస్. సత్యనారాయణ, అశ్వత్థనారాయణ, లక్ష్మినారాయణ, డి.ఆర్. రాజగోపాల్ నిర్మాతలు.



''భగవంతుడా ! వచ్చేసారి నాకు స్త్రీ జన్మ నివ్వు-బహుభాషా చిత్రాల్లో నటించడానికి అవకాశం వుంటుంది !''

'దేవాంతకుడు'లో విజయశాంతి, చిరంజీవి,





మీరు కిందటి వారం ఇదే పత్రికలో 'పల్లకి' సచిత్ర వారపత్రిక ప్రకటన చూశారు. మన 'పల్లకి'లో ఏయే ప్రముఖ రచయితలు, రచయిత్రులు రాస్తున్నారో మీరు గ్రహించే వుంటారు. వారి పేర్లతో పాటు వారు రాస్తున్న నవలల పేర్లు కూడా క్రింద ఇస్తున్నాం.

దేవుడులేని చోట

కె. రామలక్ష్మి

31 డిసెంబర్ 1,99,999

ఎస్. ఆర్. నంది చైతన్య

అష్టావక్ర

యండమూరి వీరేంద్రనాథ్

లిటిల్ రాస్కెల్

మల్లాది వెంకట కృష్ణమూర్తి

రేపటి తరానికి ఈ తరం పత్రిక

పల్లకి

సచిత్ర వార పత్రిక

పల్లకి ఎప్పుడు వస్తుందా మన అభిమాన రచయితల నవలలు ఎప్పుడెప్పుడు చదువుదామా అని మీరు ఉవ్విళ్ళూరుతున్నారు కదూ? [illegible] [illegible] తోపాటు [illegible] పల్లకిని చూడాలని ఆరాటపడుతున్నారు.

ఇవే కాదు. [illegible] కథలు, [illegible] శీర్షికలతో [illegible] హంగులతో సుముహూర్తాన ముస్తాబై వస్తోంది.



ప్రేమ్ సబ్బుతో స్నానం
రోజంతా ఉల్లాసం
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చి సహజ
సౌందర్యమును పెంపొందించు సబ్బు ప్రేమ్.
దీని స్వచ్ఛమైన నురగ, పరిమళము
మీ మనసును పులకింపజేయును.
PREM
Prem
REFRESHING SOAP
Prem
గులాబి మరియు ఆకుపచ్చ
రంగులలో లభించును
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ
Imageads M-1783

సినిమా జోకులు

ఇద్దరు నిర్మాతలు ఒక చోట కూర్చొని పిచ్చాపాటీ మాట్లాడుకుంటున్నారు.

"ప్రతి థియేటర్‌లోనూ తమిళ చిత్రాలు విధిగా తొమ్మిది నెలల పాటు ప్రదర్శించబడాలని తమిళనాడు ప్రభుత్వం ఓ చట్టాన్ని అమలు పరచడానికి నిశ్చయించింది. చట్టము మన రాష్ట్రంలోకూడా వస్తే ఎంత బాగుంటుంది!" అన్నాడు ఓ నిర్మాత.

"అంతకన్నా ప్రతి థియేటర్‌లోనూ ఒక తెలుగు చిత్రం విధిగా తొమ్మిది నెలలపాటు ప్రదర్శింపబడాలని వస్తే ఇంకా బాగుంటుంది!" అన్నాడు రెండో నిర్మాత.

★ ★ ★

"మీది సకుటుంసమేతంగా చూడదగ్గ చిత్రమన్నారు. మరి, మీ చిత్రంతో స్టంట్ మాస్టర్‌ని ఎందుకు బుక్ చేసినట్లు ?"

"భార్యా భర్తల మధ్య పోట్లాట రాదేమిటీ ?"

★ ★ ★

"మీరు ఒక తమిళ చిత్ర నిర్మాతను రహస్యంగా గతవారం వివాహమాడినట్లు ఒక పత్రికలో చదివాను నిజమేనా ?"

"అబద్ధం. అందుకే ఆ తప్పుడు వార్తను రాసిన పాత్రికేయుని పిలిచి, బాగా చీవాట్లుపెట్టి, వచ్చే సంచికలో సవరణ వేయమని చెప్పాను."

"ఏమని ?"

"నేను గుట్టుగా గుళ్ళో పెళ్ళాడింది ఒక కన్నడ నిర్మాతనని."

★ ★ ★

"ఇప్పుడు పాత పిక్చర్లకే మంచి గిరాకీ కొత్త పిక్చర్లు బాగా ఆడడంలేదన్న విషయం మీకు తెలియనిదికాదు అంచేత, మీ పిక్చర్ రేటు కాస్త తగ్గించాలి," అన్నాడు ఏదో జిల్లాకు కొనుక్కోవాలనుకున్న వ్యక్తి.

అందుకు నిర్మాత జవాబు "మరో అయిదేళ్ళు పోయాక రండి అప్పటికి నా చిత్రం పాతదైపోతుందిగా ? మీరన్నట్లు పాత చిత్రాలకుండే డిమాండ్‌కొద్దీ మీరింకా ఎక్కువ రేటు చెల్లించి కొనుక్కోవచ్చు"

★ ★ ★

"పొట్టేలును చూసి సింహం పారిపోయిందంటే నమ్ముతావా ?"

"ఎలా నమ్ముతాను ?"

"మా ఊళ్ళో రెండు థియేటర్లు ఎదురెదురుగా ఉన్నాయి ఒక దానిలో 'సింహపురి సింహం' ఆడుతోంది. ఎదురుగా ఉన్న థియేటర్‌లో 'పొట్టేలు పున్నమ్మ' చిత్రాన్ని వేశారు అంతే 'సింహపురి సింహం' ఎగిరిపోయింది."

'తార' తమ్మాలు

ఒంటరిగా ఎక్కడ్నుంచో వస్తున్న **హీరోయిన్‌ను** విలన్ అడ్డుపడి అల్లరి చేస్తూంటే, అతన్ని తన్ని తరిమేసి ఆ తర్వాత తాను అల్లరి చేస్తూ పాటపాడేవాడు హీరో.

విలన్ మద్యం సేవిస్తే **హీరోయిన్** అసహ్యించుకుంటుంది. అదీ **హీరో** మద్యం సేవిస్తే ఆ అలవాటును మానమని ఎంతగానో ప్రాధేయ పడుతుంది.

హీరో చేతిలో పిస్టల్ ఉంటే, అందులోంచి ఎన్నో తూటాలు ధన్ ధన్‌మని అదేపనిగా పేలుతూ ఎదురుగా ఉన్న ఎందర్నో నేలమట్టం చేస్తుంది. విలన్ చేతిలో పిస్టల్ ఉంటే, అందులోంచి కొన్ని తూటాలు గురితప్పి ఇటు అటు గోడకు, కిటికీలకు తగిలి, ఉన్నట్టుండి తూటాలు కాస్తా అయిపోయి, క్లిక్ క్లిక్ మంటుంది.

హీరో కత్తితో గుండెవద్ద పొడవబడ్డా రెండు పేజీల డైలాగ్‌లు చెప్పి, **హీరోయిన్‌ను** కావలించుకొని, చివరికి ఆమె ఒడిలోనే క్లోజప్‌లో చనిపోతాడు. విలన్ డొక్కలో కత్తి దిగితే, రెండు చేతులతో ఆ కత్తిని పట్టుకుని, అమాంతంగా నేలకొరిగి మిడ్ లాంగ్ షాట్‌లో కళ్ళుమూస్తాడు.

ఆడతార మాటలకు అర్థాలు వేరులే

ఇటీవల కొందరు కొత్త తారలు హడావిడిగా 'ప్రెస్‌మీట్'ఏర్పాటు చేసి, ఇంటర్‌వ్యూలిచ్చే సాంప్రదాయాన్ని నెలకొల్పుతారు. వాళ్ళ జవాబులు ఎలా వుంటాయంటే ..

నా కసలు సినిమాల్లో చేరాలనే ఉద్దేశ్యమూ, అవసరమూ, లేదు. తలవని తలంపుగా నటినై పోయాను" (అంటే—ఆమె ఎన్నో సినిమా కంపెనీల చుట్టూ కాళ్ళరిగి పోయేలా తిరిగి తిరిగి అలిసి పోయిందన్న మాట).

"ఇటువైన మంచి కథ, నుంచి పాత్రలు ఉంటేనే కాంట్రాక్ట్ మీద సంతకం పెట్టాలనుకుంటున్నాను (అంటే—ఆమె రోజా కనీసం రెండు మూడు రేప్ సీన్‌లలో అయినా నటించి వుండాలి).

"కథ కొద్దీ నిజంగా అవసరమైతే స్విమ్మింగ్ దుస్తులలో నటించ డానికి కూడా సిద్ధమే" (అంటే, ఆమె ముఖానికి రంగు పూసుకుని చాల కాలం అయి ఉండాలి).

తమిళంలో 8, మలయాళంలో 7, కన్నడంలో 6 చిత్రాలు (అంటే, తెలుగులో ఒక్క చిత్రమైనా లేదన్నమాట).

"నా పెళ్ళికి ఇప్పుడేం తొందర ? (అంటే, ఆమెకు ఇదివరకే పెళ్ళయి ఉండొచ్చన్న మాట).

"ఇప్పుడు మీకు ట్రేలో కాఫీలు తెచ్చిన అమ్మాయి మా అక్క కూతురు". (అంటే ఆ అమ్మాయి ఆమె కూతురైనా ఆశ్చర్యపడ నక్కర్లేదు).

"తీరిక సమయాలలో హిందీ నేర్చుకుంటాను"(అంటే, ఎక్కువ ఆఫర్లు రావడం లేదన్న మాట")

"నేనిటువైనవ తక్కువ చిత్రాలకే ఒప్పుకుంటాను" (అంటే, ఈ మధ్య బొత్తిగా షూటింగ్‌లు లేవన్నమాట).

—జి.వి.జి.

"మంచి మనిషి"లో చావు ఖరీదు

రౌడీ రాజా (సత్యనారాయణ) పేరు చెప్తే, అందరూ హడలెత్తిపోతారు. అయితే, దుర్మార్గులకు పక్కలో బల్లెమైన రాజా మంచి వాళ్ళకు పంటికింద పటికబెల్లం. ఆ రాజాను కలుసుకున్న పాపాలపుట్ట పాపారావు (నూతన్ ప్రసాద్) "ఆ సాంబు జైలునుంచి విడుదలై వచ్చాడు. వాడ్ని పైలోకానికి పంపించాలి .. అయిదు వందలు," అన్నాడు.

"అరే, జంగ్లీ! ఈ రోజుల్లో అయిదు వందలకు పిల్లుల్ని, కుక్కల్ని కూడా చంపరుభే! నీ ముఖ్యమైన ప్రాణమేదో వాడి చేతుల్లో ఉంది అందుకని — మూడు వేలు," అన్నాడు రాజా.

"ఊఁహుఁ . నేను బీదవాడ్ని. అంతిచ్చుకోలేను," అంటూ రెండు వేళ్ళు చూపించాడు పాపారావు.

"అరే, జంగ్లీ! కాయగూరల్లా బేరం చేస్తావేంరా ?"

"ఇగిగో అడ్వాన్సు. మిగతాది పనైం తర్వాత ఇస్తాను ఏదీ — మరి చెయ్యి కలుపు."

పాపారావుతో చెయ్యి కలిపాడు రాజా

ఎస్. రవీంద్ర రెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో జె. అక్కిరెడ్డి, జి తిరుపతిరావు నిర్మించిన అభినయా మూవీస్ "మంచి మనిషి" చిత్రంలో ఇంకా రంగనాథ్, రమణమూర్తి, పి. జె. శర్మ, వీరభద్రరావు, హరిబాబు, చిట్టిబాబు, బాలాజీ, రాజేష్, తులసి, రాగిణి, అన్నపూర్ణ, అత్తిలి లక్ష్మి వగైరా నటవర్గం ఆత్రేయ, వేటూరి, చక్రవర్తి, కె ఎస్. ప్రసాద్, గౌతమ్‌రాజు, రంగారావు, శేషు, శ్యాంప్రసాద్, శివాజీ, రామకృష్ణారెడ్డి ప్రభృత సాంకేతిక వర్గంతో ఏలూరి దుర్గాప్రసాద్ సమర్పణ. ★



తల్లి కన్నీరు కొడుకు గుండెల్లో ఇంకి పోతోంది

కొడుకు కంటి పొరల్లో తల్లి దైన్యంగా కన్పిస్తోంది.

"కృష్ణా ... ఒక్కటి చెప్పరా ... కృష్ణ చైతన్యుడు సాక్షాత్తు ఆ శ్రీకృష్ణుడి స్వరూపమే కదా ... అతన్ని కన్న తల్లికి ఆ విషయం తెలియకపోలేదు కదా .. ఆయన పుట్టింది, తనకోసం కాదనీ లోక కల్యాణం కోసమనీ — స్పష్టంగా తెల్సుండికూడా— అందు కెన్నో నిదర్శనాలున్నా కూడా .. చైతన్యుడు సన్యసిస్తానన్నప్పుడు ఎందుకురా ఆవిడంతగా గుండెలు పగిలేలా ఏడ్చింది ? చివరిదాకా ఆ తల్లి కన్నీటితోనే గడిపింది కదరా .. అన్నీ తెల్సున్న ఆవిడే మాయలో మోహంలో చిక్కుకుపోయింది. అటువంటిది నేననగా ఎంత ? సామాన్యురాల్ని. అందరు తల్లుల్లాగానే బిడ్డలమీద గంపెడంత ఆశలు పెట్టుకున్నదాన్ని. వేదాంతం, భక్తి ... ఈ పాశాలకన్నా అతీతంగా కన్పించటంలేదు మనస్సులో శాంతి వుంటే — అనుకున్నది అనుకున్నట్టవుతే . ఆ భగవంతుడిమీద తిరిగి దృష్టి నిలపగలనేమో ... కృష్ణా ... తల్లి మనసు నీ కర్థంకాదురా ..."

తల్లి కళ్ళల్లోకి చూస్తూ సౌమ్యంగా అన్నాడు.

"నేను పెళ్లి చేసుకోవాలనేగా అమ్మా — ఇంత బాధపడుతున్నావూ .."

తులశమ్మ మౌనంలో అనిశ్చలత్వం కన్పిస్తోంది.

"చెప్పమ్మా .. నీ కోరిక అదేకదూ."

నమ్మలేనట్టు చూసిందావిడ.

కృష్ణ ఎప్పట్లాలే డు.. ఆ మాటలూ... మన్ననా—పూర్వంలా లేవు— మరేదో కొట్టొచ్చి నట్లు కన్పిస్తోంది. ఆ సౌమ్యత దేనినైనా అంగీకరించే విధంగా వుంది.

ఆ కళ్లల్లో దృఢత్వం దేన్నైనా తట్టుకు నిలబడేలా వుంది. ఆ మొహంలో తేజస్సు అన్నిటికీ అతీతంగానూ వుంది.

పెళ్లితో మనస్సు శాంతిస్తుందా అంటు న్నాడు —

పెళ్లి చేసుకోవాలనే కదా నీ కోరికని అడుగు తున్నాడు.

తులశమ్మలో ఆశ వెలిగింది— అది కళ్లల్లో ప్రతిఫలిస్తోంది.

"...అవును...అవును..."

తడబడుతూ— కృష్ణ తలను నిమురుతున్న ఆవిడలో మాతృత్వం పొంగింది.

కృష్ణ పసివాడైనట్టు — తన గుండెల్లో రక్షణకోసం వొదిగిపోయినట్టూ—ఆ అనుభూతిలో పులకించిపోయిందావిడ.

కృష్ణకి సర్వస్వం తనే ... తన సర్వస్వం కృష్ణే .. ఈ భావం విద్యుత్తులా వ్యాపించింది.

"...కృష్ణా...అంతేకాదు నాయనా — నీకు పిల్లలు పుట్టాలి — మీ తాత ముత్తాతలూ మీ తండ్రీ ఇంత గొప్పవాళ్లని వాళ్లకి తెలియాలి. మన వంశం అభివృద్ధి కావాలి ... మనతోనే ఇది నశించకూడదు కృష్ణా."

తల్లి చేతిలో కృష్ణ చెయ్యి దృఢంగా బిగుసుకుంది.

"నీ కోరిక ప్రకారం పెళ్లి చేసుకుంటా నమ్మా ... ఇంక తరువాతంటావా . అంతా దైవేచ్ఛ."

కృష్ణ గది దాటి వెళ్లిపోయాడు.

విన్నది కలో నిజమో—నమ్మకంలేని స్థితిలో వున్నారు మిగిలినవాళ్లు.

నిజమేనన్న నమ్మకం కలిగేసరికి ఎంతోసేపు పట్టింది.

* * *

ఉత్తరం అందటంతోనే తన్ను తాను మర్చిపోయింది తులశమ్మ.

ఆవిడలో అపనమ్మకం — కలవరం ఇంకా కన్పిస్తున్నాయి —

కృష్ణలో స్పష్టంగా కన్పిస్తున్న మార్పు ధైర్యాన్ని ఇస్తోంది.

కర్మయోగి

లక్ష్మి ఎన్నో విధాలుగా ధైర్యం చెప్పినా ఆవిడకి నమ్మకం కలగటంలేదు

తగిలిన ఎదురుదెబ్బలు అటువంటివి

అనుభవించిన బాధలు ఆవిడ్ని బలహీను రాల్ని చేశాయి ఏ విషయం నమ్మగలిగే స్థితిలో లేదావిడ —

తన అదృష్టంమీదే తనకి నమ్మకంలేదు

ఈ ఇంట్లో — తానాసించిన మార్పు రావటం అంత తేలికా ?

అందరిళ్ళల్లాగే ఈ ఇంట్లోనూ — నవ్వులు విన్పిస్తాయా ?

ఈ భయంకరమైన నిశ్శబ్దం మాయ మౌతుందా ? —

ఈ అశాంతి దూరమౌతుందా ?

ఉత్తరం పట్టుకు కాలుకాలిన పిల్లిలా తిరుగుతూనే వుందావిడ

కృష్ణారావు భోజనం అయింది —

గదిలోకి వెళ్ళబోతుంటే...

''కృష్ణా...'' ధైర్యం తెచ్చుకుని కొడుకు కళ్ళల్లోకి ఆశగా చూసింది.

''ఏమిటమ్మా — !''

అతని చెరగని చిరునవ్వు—ధైర్యాన్నిస్తోంది.

ఆ సౌమ్యం మృదుత్వం — సందేహాలను దూరం చేశాయి —

''శ్రీహరి బాబాయి ఉత్తరం వ్రాశారు—''

''....................''

''చదువుతావా ?—''

చిరునవ్వు చెక్కుచెదరలేదు

''చెప్పమ్మా — ఏం వ్రాశారు ?''

''నీకో మంచి సంబంధం చూశార్ట నీ కిష్టమైతే —''

''నా ఇష్టం చెప్పాను కదమ్మా ''

''అమ్మాయిని చూడాలిగా ''

''నీకూ వదినకీ నచ్చితే నాకు నచ్చినట్టే నమ్మా —''

తులశమ్మ మొహం వెలిగిపోయింది

''సరే సరే చూస్తాం చూసి—''

మాటలకోసం వెతుక్కుంటూన్న ఆవిడ ఆనందం మాటల్లో వర్ణించలేనిది

''అత్తయ్యా—''

ఎంతో అవసరం వుంటేనేగాని ఇద్దరి మధ్యకు రాదు లక్ష్మి

ప్రశ్నార్థకంగా చూశాడు కృష్ణారావు

''మనకు నచ్చటం సరే — వాళ్ళూ మరి అబ్బాయిని చూసుకోవాలిగా—''

మరిది అభ్యంతరమేదైనా పెడతాడేమోనన్న సందేహం ఆవిడ మాటల్లో తొంగిచూస్తోంది

''మీ ఇష్టం వదినా దేనికీ నాకభ్యంతరం లేదు—''

లక్ష్మి వంక తృప్తిగా చూసింది తులశమ్మ

సంతోషాన్ని అణచుకోటం కష్టమై పోతోంది తులశమ్మకి జీవితంలో తను దేనిమీద ఆశలు వదులుకుందో... దేనిని చూడలేనని— ఇన్నాళ్ళూ బెంగపడి కృశించిపోయిందో...— ఆ శుభదినం రాబోతోంది...— మళ్ళా ఈ ఇంట్లో ఒక శుభకార్యం జరగబోతోంది.

''శ్రీకృష్ణ భగవాన్ ! ఎంత దయా మయుడివి నువ్వు...—'' చెయ్యెత్తి దణ్ణాలు పెట్టుకుంటున్న అత్తగార్ని చూసి చిన్నగా నవ్వుకుంది లక్ష్మి.

''ఏమే నవ్వుతావెందుకూ—''

సంతోషం సగం బలం— అన్న మాట నిజం కాదనీ— సంతోషం పూర్తి బలమనీ— అత్తగారు నిరూపిస్తున్నట్టుంది

'' ఆ శ్రీకృష్ణ భగవాన్‌కే మళ్ళీ దణ్ణం పెడుతుంటేనూ —''

''అవునే బాధలో ఎన్నమనుకున్నా— ఏమను కున్నా— ఆ భగవానుడే చల్లగా చూడకపోతే మన మీరోజు ఇలా వుండేవాళ్ళమా ? వాడి బుద్ధి ఇలా మారుతుందనీ— మనతో ఇంత శాంతంగా— ఇంత నవ్వుతూ పెళ్ళిపట్లసుముఖంగా వుంటాడనీ మనం అనుకున్నామా ? జరిగేది మనకు తెలియదు మన మనుకున్న దెప్పుడూ జరగదు అయితే అసంభవం అనుకున్నదీ— మనం అను కున్నదీ జరుగుతోందంటే—దానికి ఆ శ్రీకృష్ణుడు కారణం కాక మరెవ్వరూ—''

ఆ మధ్యాహ్నం పనయాక మళ్ళా లక్ష్మి దగ్గర కొచ్చి కూర్చున్నారావిడ

''ఏమత్తయ్యా— ఇంకా ఉత్తరం చదవటం పూర్తవలేదూ ?''

పొద్దుట్నుంచీ శ్రీహరిగారు వ్రాసిన ఉత్తరాన్ని వదలటం లేదావిడ కృష్ణారావు అంగీకారం కూడా అందాక— ఆ ఉత్తరాన్ని మించిన ప్రియమైన వస్తువు ఈ ప్రపంచం లోనే లేనట్టు సంబరపడి పోతోందావిడ

''చదివాన్లే .నువ్వూ ఒకసారిచదువుదూ''

''చదివానుగా ''

''నీలో నువ్వుకాదు పెద్దగా చదువు వింటాను—''


తనెరిగిన అత్తయ్యేనా ఈవిడ ? నిత్యం కళ్ళనీళ్ళతో శతవృద్ధులా కృంగిపోయిన ఈవిడ— ఎక్కడలేని శక్తి పుంజుకుని పసిపిల్లలా మారాం చేస్తుంటే — ఆశ్చర్యంగా వుంది లక్ష్మికి ఎంతో ఆనందంగా వుంది భవిష్యత్తనేది వుందన్న ఆశా, తన ఆశ నెరవేరుతుందన్న సంతోషం— మనిషిలో ఎంత మార్పు తెస్తుంది

అప్పటికే నలిగినట్లున్న శ్రీహరిగారు వ్రాసిన ఉత్తరాన్ని మరోసారి చదవటం మొదలు పెట్టింది లక్ష్మి

చిరంజీవి తులశమ్మను ఆశీర్వదించి శ్రీహరి వ్రాయునది,

ఇక్కడ అందరూ క్షేమం అక్కడ నువ్వు, కోడలు, కృష్ణా, క్షేమమని ఆశిస్తున్నాను. ఇక్కడికి వచ్చిన దగ్గర్నుంచీ కృష్ణకి తగిన సంబంధాలు చూసే కార్యక్రమంలోనే మునిగి పోయాను ఆలశ్యం అమృతం విషమని తెల్సి ఐనా, మన కృష్ణకి తగిన సంబంధం దొరకా లంటే — మాటలతో పనిలేదు అందుకే — ఇన్ని నెలలైనా, ప్రయత్నలోపం లేకుండా కృషి చేశాను మీవైపునా కొన్ని మంచిసంబంధాలున్నాయి ఐతే అందులో చాలాభాగం — మీ ఐశ్వర్యాన్ని చూసి ముందుకు వచ్చినా— వంశంలో అందరిదీ మూఢ భక్తనీ, తరతరాలుగా సన్యసించే కుటుంబమనీ, వెనుకడుగేస్తున్నారు అందుకే మావైపు విచా రించిన సంబంధాల్లో ఒకటి దివ్యంగా వుంది వాళ్ళది జమీందార్ల కుటుంబం నేను చూసిన అమ్మాయి జమీందార్ల యింటి ఆడపడుచు దానధర్మాల క్రిందా, దర్జాల క్రిందా, హరించు పోయిన ఆస్థి, కేవలం పేరును మాత్రం మిగి ల్చింది వాళ్ళకిప్పుడేమీ లేకపోయినా, వంశ మర్యా దలూ, సాంప్రదాయం, మనింట్లోలాగే ఆధ్యా త్మిక చింతనా అన్నింటికన్నా ముఖ్యంగా

ఇటీవల నల్లగొండలో శ్రీ బోయి జంగయ్యగారి కథాసంకలనం 'ఎచ్చరిక'ని ప్రముఖ రచయిత శ్రీ రాచకొండ విశ్వనాథ శాస్త్రిగారు ఆవిష్కరించిన సందర్భంగా తీసిన చిత్రం. శ్రీయుతులు కనకాచారి, బోయి జంగయ్య, మురయా, నోముల సత్యనారాయణ గార్లనుకూడా చిత్రంలో చూడవచ్చు.



నేనలా విస్తుపోయి చూస్తూ వుండి పోయా



క్రొత్త ఎక్కువ శక్తివంతమైన సూపర్ 777 డిటర్జెంట్ బార్

నాణ్యతను గురించిన పొగడ్తలు కేవలం పొగడ్తలే కావనీ, నిజమని నిరూపించే హామీ కూడా ఇస్తుంది.

ఇప్పుడు క్రొత్త సూపర్ 777 డిటర్జెంట్ బార్‌తో నాకు లభిస్తుంది అన్నిటికంటే ఎక్కువ తెలుపు. దీని డిటర్జెంట్ ఫార్ములా మునుపు కంటే ఎక్కువ మేలైనది. అందుకే ఇది మునుపు కంటే ఎక్కువ నురుగ ఇస్తుంది, ఎక్కువ బట్టలు ఉతుకుతుంది, ఎక్కువ మన్నిక వస్తుంది. అంచేతే ఇది ఇతర అన్ని డిటర్జెంట్ బారులు మరియు సబ్బుల కంటే ఉత్తమమైనది!

వాడి చూడండి...మీరూ విస్తుపోయి చూస్తారు, మరి-మరి దీన్నే కొంటారు.

Shilpi DM 2/83 Tel

అమ్మాయి పద్మిని అందచందాలు నన్ను విపరీతంగా ఆకట్టుకున్నాయి. 'మన కృష్ణ, పద్మినీ' ప్రక్కపక్కనే ఊహించుకుంటే— నాకు సాక్షాత్తు ఆ రాధాకృష్ణుల్లా అన్పించారు. పద్మినికి [illegible] చెల్లెలు మాత్రముంది. ఆవిడా పద్మినికితీసి[illegible] ఐతే — ఒక్కసారి ఆర్థికంగా దెబ్బతినటం— తండ్రి అకస్మాత్తుగా మరణించటం — తల్లి మానసికంగా కృంగిపోవటం ఆ ప్రభావం పద్మిని మీదకన్నా — చెల్లెలు మీదే ఎక్కువుండేమో నన్పిస్తుంది. ఆ అమ్మాయే ఎక్కువ ముభావంగా వుండటాన్ని బట్టి అట్లా అనుకున్నాను. ఇద్దరు పిల్లలూ బుద్ధిమంతులు ఏనాడూ గడపదాటి ఎరుగరు. చిదిమి దీపం పెట్టుకోగల లక్ష్మీ కళ వుంది పద్మినిలో. ఆవిడ తల్లి తరఫున మేనమామ వున్నారు. ఆయనకీ— మన కుటుంబం స్థితిగతులూ నచ్చాయి. హర్షించ దగ్గ విషయమేమిటంటే — వీరరాఘవయ్యలాంటి మహానుభావులకి పుట్టిన కృష్ణకు వాళ్ళ అమ్మాయిని ఇవ్వటం తన భాగ్యంగా భావిస్తున్నా మన్నారు. మనకి కప్పం కానుకల ప్రసక్తిలేదు కనుక— అన్ని విధాలా అనుకూలమైన ఈ సంబంధాన్ని చెయ్యిదాటి పోనియ్యవద్దు. మన కృష్ణతో చెప్పి, వెంటనే అంగీకారంతో ఉత్తరం వ్రాయించి— ఎప్పుడొస్తారో కూడా వ్రాస్తే — మనం కల్సి వెడదాము. కృష్ణ కూడా వస్తే బావుంటుంది ...''

''భగవంతుని దయవల్ల ఈ సంబంధం ఖాయమైతే బావుండునే లక్ష్మీ.''

''అవుతుందత్తయ్యా.'' దృఢంగా అంది లక్ష్మి.

* * *

రెండు వైపుల వాళ్ళూ — సంతోషంగా వొకరికొకరు పూర్తి అంగీకారాన్ని సంతోషదాయకంగా తెలియబరచుకున్నారు.

కృష్ణారావుని చూస్తూనే ముగ్ధులై పోయారు ఆడపెళ్ళివారు.

ఐశ్వర్యం తెచ్చిన హుందాతనం. సంస్కారం వన్నెపెట్టిన వ్యక్తిత్వం, దైవాన్ని ప్రతిష్ఠించుకున్న పవిత్ర అంతరంగం. వింత వెలుగుతో — ఆకట్టుకునే— విశాలమైన కళ్ళూ— అందులోనే చోటు చేసుకున్న భావగాంభీర్యం, చక్కని విశాలమైన నుదురూ— కోతేరేసిన ముక్కు, పచ్చని, ఆరోగ్యవంతమైన దేహదారుఢ్యం, వినమ్రత— చెదిరిపోని చిరునవ్వు, పద్మిని మేనమామకి రెండు కళ్ళు చాలలేదు.

''అమ్మా, బావగారెలా వుండారో తెల్పా!''

చెల్లి కృష్ణప్రియ మాటలకి ఉలిక్కిపడి చూసింది పద్మిని.

ఈమధ్య ప్రియను అంత అందంగా — ఎప్పుడూ చూళ్ళేదు.

''అమ్మా, నిన్నే —''

కర్మయోగి

వెళ్ళబోతున్న తల్లి యశోద విచిత్రంగా కూతుర్ని చూసింది.

''బావగారికి నీలంరంగు పులిమి, చేతిలో మురళీ, నెత్తిన పింఛం పెడితే— అచ్చం మన మందిరంలో కృష్ణుడిలా వుండడూ— మొహం— ఆ ఆకారం అచ్చుగుద్దినట్టు అలాగే వుంది —''

ఈ భావం యశోదకీ కలిగింది.

ఎంతోకాలం తరువాత నిండుగా హాయిగా నవ్వగలిగిందావిడ.

''అదేమిటే కృష్ణా! అప్పుడే బావగారని వరస కలిపేస్తున్నావు?'' చిన్నగా అడిగింది పద్మిని.

''నువ్వింకా చూడలేదు కాబట్టి అలా అంటున్నావు. చూస్తే నేనన్నమాటే నువ్వు అంటావు. మీ ఇద్దరిదీ మంచి జోడే అక్కయ్యా''

తల్లీ, చెల్లెళ్ళ ఆనందం చూస్తుంటే — పద్మినికి కూడా సంతోషంగా వుంది. ఈ మూగబొమ్మ చేతకూడా మాట్లాడించగలిగారంటే — ఆయన అపర శ్రీకృష్ణులే అయి ఉండాలి.

''అయివుండటమేమిటి? అపర శ్రీకృష్ణులే ...''

పూజామందిరంలో వున్న శ్రీకృష్ణుడి బొమ్మే. చిరునవ్వుతో తనవంక చూస్తూ వుండటం గమనించి చటుక్కున తలవాల్చేసింది పద్మిని.

''ఉత్తరంలో మాట అబద్ధం లేదు. పద్మినీ జాతి స్త్రీలు ఇలాగే వుంటారేమో !!!''

తులసమ్మ, లక్ష్మి మనస్ఫూర్తిగా అనుకున్నారు.

ఏమీ అనుకోనిది ఒక్క కృష్ణారావే

యశోదా, తులసమ్మగార్లు క్షణాలమీద కల్సిపోయారు.

లక్ష్మీ, పద్మినీ, కృష్ణప్రియా అరమరికలు లేకుండా కబుర్లు మొదలుపెట్టారు.

కవాటాలు !

రాకపోకలకి
అనువుగా వుంటాయి
ఇంటి కవాటాలు ...
ఒకసారి బయటికి
పంపినవారికి మరి ప్రవేశం
ఇవ్వవు హృదయ కవాటాలు !

— ఎన్.వి.ఆర్. సత్యనారాయణమూర్తి

వాతావరణం సుముఖంగా వుండటం గమనించి పద్మిని మేనమామ రామచంద్రరావూ, శ్రీహరిగార్లు తెలిగ్గా నిట్టూర్చారు.

''అబ్బాయి ఉద్దేశ్యం కనుక్కుంటే — ఇప్పుడే ముహూర్తాలు పెట్టేసుకుందాము. ఎందుకంటే — వెల్లాయి ఆరోగ్యం బావుండటం లేదు.''

రామచంద్రరావు ఆత్రుతను అర్థం చేసుకున్నారు శ్రీహరిగారు. యశోద గుండెజబ్బు మనిషి. గాజు బొమ్మలాంటిదని డాక్టర్లు చెప్పగా తను స్వయంగా విన్నాడు.

''కృష్ణా .. ఒకసారిట్లారా !''

సంప్రదింపులూ—సమర్థింపులూ అనవసరమన్నట్టు నవ్వాడు కృష్ణారావు

''అమ్మా, వదినా, నువ్వూ సంప్రదించుకొండి బాబాయ్ .. మీ ఇష్టమే నా ఇష్టం.''

తన ఉద్దేశ్యం స్పష్టంగా చెపుతుంటే — కొండెక్కినంతగా సంబరపడిపోయారు శ్రీహరిగారు.

యశోదతో మాట్లాడుతున్న తులశమ్మ హడావుడిగా బైటకు వచ్చింది

''అబ్బాయి వొప్పుకున్నాడు... మరి తాంబూలాలు పుచ్చేసుకుందామంటావా ?''

తులశమ్మ మొహం ఆనందంతో వెలిగిపోయింది

''శ్రీకృష్ణా, పరమాత్మా, తండ్రీ — ఇన్నాళ్ళకి కరుణించావా నాయనా —'' కళ్ళొత్తుకుంటూనే మనసులో దణ్ణాలు పెట్టుకుందావిడ.

''చెప్పమ్మా... !''

''దానికి ఆలశ్యమెందుకు ... వాళ్ళ పురోహితుడ్ని పిలిపించి ఇప్పుడే ముహూర్తాలూ పెట్టించేద్దాం.''

లోపల్నుంచి వస్తున్న లక్ష్మి కాస్త పెద్దగానే అంది.

''శుభం. . మరి కట్నం కానుకలూ ''

గొంతు తగ్గించి చిన్నగా అన్నారు శ్రీహరిగారు.

తులశమ్మ క్షణం మౌనంగా వుండి, సాభిప్రాయంగా లక్ష్మిని చూస్తూ అంది. ''పద్మినిని మించిన కట్నం అనవసరమనుకుంటాను —''

అదే సమయంలో రామచంద్రరావు యశోదనీ, పిల్లల్నీ సంప్రదించాడు.

''అమ్మాయీ ఇష్టపడింది . ఆలశ్యం అనవసరమనుకుంటాను.''

చెల్లెలు కళ్ళల్లో వెలుగు చూసి ఎన్నాళ్ళో ఐనట్టై రామచంద్రరావు కళ్ళు చెమ్మగిల్లాయి.

''మనం ఒకనాడు జమీందార్లమైనా ఆర్థికంగా చితికిపోయాంకదా — మరి వాళ్ళకి పొలాలే మూడొందలెకరాల పైన వున్నాయి. ఇంక మిగిలిన ఆస్థిపాస్తులకి లెక్కలు కట్టలేమని చెపుతున్నారు శ్రీహరిగారు. ఇంత లక్షణమైన పెళ్ళికొడుకుని కంచు కాగడాలతో వెదికినా — కనుక్కోటం — కనుక్కున్నా దక్కించుకోటం

కష్టం... మరి వాళ్ళెంత ఆశతో వున్నా మనం ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. మనమే తూగగలమా లేదా అని చూస్తున్నా —''

''వాళ్ళందరూ చాలా మంచివాళ్ళలా వున్నారు. సంప్రదించి చూద్దాం — ఎంత లేదన్నా పెళ్ళి ఖర్చులకే బోలెడంత అవుతుంది. ఇద్దరి అంతస్థులకీ తగినట్టుండాలంటారు కదామరి. వాళ్ళంత స్థితిమంతులైనప్పుడు అతిథుల సంఖ్యా వేలల్లో వుండచ్చు ఆ లెక్కన —''

బేలగా చూసింది యశోద.

''రామచంద్రరావుగారూ...''

శ్రీహరి పిలుపు వింటూనే — రామచంద్రరావుతో బాటు యశోదా, కృష్ణప్రియా కూడా హాల్లోకి వచ్చారు.

ఈయన బావగారైతే ఎంత బావుండును— నిశ్చలంగా నిర్మలంగా కూర్చున్న కృష్ణారావుని చూస్తూ మళ్లీ మళ్లీ అనుకుంది కృష్ణప్రియ.

అందరూ తివాసీల మీద స్థిమితంగా కూర్చున్నారు.

''అమ్మా— మా అబ్బాయికి మీ అమ్మాయి నచ్చింది—అమ్మాయికీ—అబ్బాయి నచ్చినట్టు...''

''అందులో సందేహంలేదు'' తడుముకోకుండా అన్నారు రామచంద్రరావు.

''ఐతే—మీ పురోహితుడ్ని పిలిపించండి..''

శ్రీహరి మాటలకు అడ్డొస్తూ చిన్నగా అన్నాడు రామచంద్రరావు.

''అయ్యా! మీరు వయసులోనూ — అనుభవంలోనూ తల పండిన వారు. మాకు ఇటువంటి విషయాల్లో బొత్తిగా అనుభవం లేదు. కట్నం కానుకలూ, లాంఛనాలూ..''

నానుస్తున్న రామచంద్రరావుకి సమాధానం చెప్పమన్నట్టు సాభిప్రాయంగా తులశమ్మ వైపు చూశారు శ్రీహరిగారు

''...వంశం, కులం, మర్యాదా మన్ననా— అన్నిట్లోనూ, ఒకరికొకరం దీటైన వాళ్లం. భక్తి పరంగానూ — మానసికంగానూ కూడా — ఒకరికొకరం సన్నిహితంగా వుండదగ్గ వాళ్లం. అబ్బాయీ — అమ్మాయీ, ఒకర్నొకరు ఇష్టపడ్డారు. ఇంతకు మించిన కట్నం మీకైనా మాకైనా ఏముంటుంది? ఒకరికొకరకంగా అయాక ఇంక లాంఛనాల ప్రసక్తి అనవసరమనుకుంటాను. పోతే ... ఒక కోరిక. మీ ఇంట్లో జరిగేది ఇదే మొదటి శుభకార్యం కాబట్టి కాస్త ఘనంగా చెయ్యాలనుకోటం మీ పరంగా ఆలోచిస్తే తప్పులేదు. ఐతే...మా పెద్దబ్బాయి పెళ్లికి కొన్ని లక్షలు ఖర్చుపెట్టి — జమీందార్ల ఫాయిదాలో చేశాము. ఐతే—నలుగురు కళ్ళూ పడి మాకది అచ్చిరాలేదు. ఇదేకాదు మా కుటుంబం మీద బంధువుల దృష్టి దోషం తప్పనిసరిగా వుంది. అందుకని ఈ పెళ్లి ఎటువంటి ఆర్భాటమూ లేకుండా పన్లు మనం కొందరు ముఖ్యమైన వాళ్లతో కలిసి నిరాడంబరంగా ఏ తిరుపతి కొండమీదో చేసుకోవాలని వుంది... ఏం వదినా!!!''

సంతోషంతో సంభ్రమంతో ఇంత మంచితనాన్ని తట్టుకోలేని బేలతనంతో కలలో కూడా ఊహించని ఈ సుదినాన్ని ఊహించి తట్టుకునే శక్తిలేని హృదయ దౌర్బల్యంతో తులశమ్మ రెండు చేతులూ అందుకుంది యశోద.


ఆవిడ ఆనంద భాష్పాలు అక్షింతల్లా తులశమ్మ చేతులమీద రాలాయి.

(ఇంకా వుంది)

ఇవేమన పద్యాలు



గాలి గాలి గూడి గంది గందిని గూడి
తోలు తోలు గూడి దొమ్మి చేసి
జిడ్డు జిడ్డు గూడి జీవుండు నాయెరా
విశ్వదాభిరామ వినుర వేమ.



ఆ రోజు రాత్రి ఒంటిగంటకు వీధి తలుపు దబదబ కొట్టిన చప్పుడయింది.

రాజారావు దిగ్గున లేచాడు. పక్క దిగాడు. పక్కనే వున్న మీనాక్షి కూడా మేలుకుంది.

రాజారావు లైటువేసి వీధి తలుపు తీసాడు. ఎదురుగుండా కనిపించిన ఆకారాన్ని చూసి, 'హా, మీనాక్షీ' అంటూ అరిచి వెనక్కి పడిపోయాడు.

మీనాక్షి కంగారుగా పక్క దిగింది. పరుగెట్టుకుంటూ గుమ్మం దగ్గరకొచ్చింది. రాజారావు వెల్లకిలాపడి మూర్ఛపోయి వున్నాడు. గుమ్మం బయట ఓ ఆకారం నిలబడివుంది.

''ఎవరయ్యా నువ్వు ?'' అడిగింది మీనాక్షి ధైర్యంగా.

''నేను ... నేను క్షేమారావుని – ముందు పాపం వాడి సంగతి చూడండి'' అన్నది ఆకారం.

''మా వారిని పట్టుకుని వాడూ గీడు అంటున్నావ్ – మీ ఇద్దరూ స్నేహితులా ?''
అడిగింది మీనాక్షి.

''అయ్యో ! మేవిద్దరం ప్రాణ స్నేహితుల మండీ బాబూ ! నన్ను గుర్తు పట్టలేదా, నేను మీ పెళ్లికి వచ్చాను గూడా'' అన్నది ఆకారం నొచ్చుకుంటూ.

''గుర్తు రావటం లేదే ...'' మీనాక్షి ఆకారాన్ని చూస్తూ పెళ్ళిరోజు ఆలోచిస్తోంది.

''పాపం, ముందు వాడి సంగతి చూడండి– తర్వాత ఆలోచించుదురుగాని'' అన్నది ఆకారం విసుగ్గా.

''ఏం ఫర్వాలేదు. మరో అయిదు నిముషాల కల్లా లేచి కూర్చుంటారు. ఇది ఆయనకు మామూలే ! ... వుండండి ... ఆ రోజు మా పెళ్ళిలో మిమ్మల్ని ఎక్కడ చూసానో గుర్తుకు తెచ్చుకుంటున్నాను – ఆ ! ఇప్పుడు గుర్తుకొచ్చింది – మమ్మల్ని ఫోటో తీయబోతూ మీరు పడ్డారు కింద ! ...''

''అవును నేనే !'' అన్నది ఆకారం.

ఇంతలో రాజారావు లేచాడు. బయట నిలబడ్డ ఆకారం లోపలికొచ్చింది. రాజారావు మళ్ళీ మూర్ఛపోబోయాడు. మీనాక్షి కోపంగా చూడగానే ఆగిపోయి, లేచి నిలబడ్డాడు.

కళ్ళు బాగా నులుముకుని ''నువ్వు ... నువ్వు ...'' తర్వాత మాట్లాడలేకపోయాడు రాజారావు.

''నేను క్షేమారావుని'' అన్నది ఆకారం.

''అదెట్లా సాధ్యం ? నువ్వు బస్సు ప్రమాదంలో పోయావుగా ?''అడిగాడురాజారావు.

''అది నిజమేరా, కానీ పోతే మాత్రం తిరిగి రాకూడదా ఏమిటీ ?'' అన్నది ఆకారం.

''నీతో వాదించటం కష్టంగా నీ, లోపలికి రా !'' అన్నాడు రాజారావు.

క్షేమారావు లోపలికొచ్చాడు.

ఇద్దరూ కుర్చీల్లో కూర్చున్నారు.

''అన్నయ్యగారూ, ఏం తాగుతారు ? కాఫీ, టీ, బోర్నవిటా, హార్లిక్స్, కూల్‌డ్రింక్స్...'' అడిగింది మీనాక్షి.

''ఏమీ వద్దమ్మా, కాసేపు మీ వాడితో మాట్లాడి వెళ్లిపోతాను. కావలిస్తే మీరూ కూర్చోండి'' అన్నాడు క్షేమారావు.

''ఇక చెప్పు ? బస్సు ప్రమాదంలో పోయిన వాడివి మళ్లా ఎట్లా తిరిగొచ్చావూ?'' అడిగాడు రాజారావు.

''ఆ రోజు ఏమయిందంటే,... బస్సు స్పీడుగా వెళుతోంది. కండక్టర్‌కి పది రూపాయల నోటిచ్చి టికెట్ ఇవ్వమన్నాను. చిల్లర ఇవ్వండి అన్నాడు. చిల్లరలేదు అన్నాను. అయితే టికట్టు లేదు, దిగండి అన్నాడు. నేను దిగనన్నాను. అతను గట్టిగా అరిచాడు. నేనూ గట్టిగా అరిచాను. అతనూ ఇంకా గట్టిగా అరిచాడు. నేను ఇంకా గట్టిగా అరిచాను. అతను ఇంకా ఇంకా గట్టిగా అరిస్తే, నేను ఇంకా ఇంకా గట్టిగా అరిచాను మా గోలకి బస్సులో అంతా చెవులు మూసుకున్నారు. డ్రయివరుకూడా రెండు చేతుల్తో చెవులు గట్టిగా మూసుకున్నాడు, రెండు నిముషాలదాకా – స్టీరింగ్ వదిలేసి. తర్వాత ఏమయిందో నాకు తెలీదు. బస్సు ప్రమాదంలో ముగ్గురి మరణం అని పేపర్లో వార్త చదివాను'' అన్నాడు.

''పేపర్లో చదివావా?చచ్చిన తర్వాత పేపరు ఎక్కడ చదివావు ?''

''ఇక్కడ్నించి తిన్నగా యమలోకం వెళ్లాను కదా. అక్కడికి అన్ని పేపర్లు తెప్పిస్తుంటారు. స్వర్గంలోకూడా తెప్పిస్తారట.''

''అదీ సంగతి ! నువ్వు స్వర్గంలో వున్నావా, నరరంలో వున్నావా ?

"స్వర్గంలోనే" గర్వంగా అన్నాడు క్షేమారావు.

"అదెట్లా సాధ్యం? రాత్రి పూట బోళ్లని దోమల్ని చంపేవాడివి. చీమల మందు తీసుకెళ్ళి గదులనిండా చల్లేవాడివి. ఎందరికో ఆశ చూపించి మోసం చేసి డబ్బు సంపాదించే వాడివి. ప్రతి వాడితో వాదించి చివరకు తన్నులాటలతో, దొమ్మీ కేసులతో తీరిక లేకుండా తిరుగుతుండేవాడివి. తాగుడు అలవాటు కూడా వుందిగా. ఓసారి తాగే గ్లాసుతో ఒకడి ముక్కు మీద గుద్దావు కూడా. మీ బంధువులందరికీ పోరంబోకు స్థలాల పట్టాలు ఇప్పించావు కూడా... ఇవన్నీ పాపాలే కదా. ఇంత చరిత్ర పెట్టుకుని స్వర్గానికెలా వెళ్లావు?" అడిగాడు రాజారావు.

"నరకంలో వుంచితే నేనూరుకుంటానేమిటి? డబాయించి స్వర్గానికెళ్లాను!" క్షేమారావు మీసం తిప్పాడు.

"అదెలా?"

"మొదట తీసుకెళ్లటం నరకానికే తీసుకెళ్ళారు. నాతోపాటు చాలామంది వున్నారు— వివిధ రాష్ట్రాలు, వివిధ దేశాలనుంచి వచ్చారు. అసలక్కడ నిలబడ్డానికి కూడా చోటు లేదు. ప్రతివాడి కేసు యమధర్మరాజు విని శిక్షలు వేసేదాకా, అక్కడ పడిగాపులు పడాల్సిందే. ఇంకా చూడాల్సిన కేసులు లక్షలమీద వున్నాయి. శిక్షలు పడ్డవాళ్లకే అక్కడ గదులు ఇస్తారు. మరి వాళ్ళు శిక్షలు అనుభవించటానికి చోటు కావాలి కదా. మిగతా వాళ్లని పెద్ద మైదానంలో వదేస్తారు. అక్కడ విపరీతమైన చలి. విపరీతమైన ఎండ. విపరీతమైన వర్షం, పైగా విపరీతమైన ఆకలి. నరకమంటే అదేనన్నమాట. ఇక్కడ సుఖంగా బ్రతికినవాడ్ని కదా, అక్కడి వాతావరణం నాకేమాత్రం నచ్చలేదు. ముందు అక్కడ ఆఫీసులు పనిచేసే విధానం తెలుసుకున్నాను. చిత్రగుప్తుడు అక్కడ పెద్ద అధికారి. అతను ఎంత చెప్తే అంత. చాలా న్యాయంగా వుంటాడట. అతనికి విసుగెత్తి 'నేను పదవీ విరమణ చేస్తాను, ఇప్పటికి యాభై ఎనిమిది కోట్ల కోట్ల సంవత్సరాలు చేసాను— ఇక నేను చేయలేను, మరొకర్ని చూసుకొండి' అని. యమధర్మరాజు వాపోయాడట. అందుకు యముడు నవ్వి, 'ఈ విశ్వంలో మనిద్దరి ఉద్యోగాలే పదవీ విరమణ చెయ్యటానికి వీలులేనివి' అన్నాడట. ఇప్పటికీ పాపం చిత్రగుప్తుడు ఆ రూలూ ఈ రూలు కోసం వెదుకుతూనే వున్నాడట— పదవీ విరమణ కోసం.

సరే, ఎక్కువ పాపాలు చేసిన వాళ్లని శిక్షగా అక్కడ ఆఫీసుల్లో పని చేయమంటారట. జీతం తక్కువ. లంచాలుండవు. అబ్బ! అది, ప్రత్యక్ష నరకం అనుకో... అక్కడ కాసేపు తిరిగిన తర్వాత ఓ గదిలో వార్తా పత్రికలు కనపడ్డాయి. మన పత్రికల్లో నా ఫొటో వేసి వుంది. క్షేమారావు ఫలానా తారీకున స్వర్గస్తులయ్యారు అని రాసివుంది. వెంటనే నాకో ఆలోచన వచ్చింది. గబగబా ఆ పేపర్లు తీసుకుని అక్కడే వున్న ఓ గుమస్తా దగ్గరి కెళ్లాను.

"ఏమయ్యా, నేనిక్కడికి ఎట్లా వచ్చాను?" అని డబాయించాను. అది నరకం కదా, అక్కడ పని చేసే వాళ్లందరూ, బయటవాడెవరైనా సరే వాడికి భయపడాల్సిందే.

ఆ గుమస్తా వణికిపోతూ "అయ్యా, తమరు బస్సు ప్రమాదంలో వచ్చారు" అన్నాడు.

"ఆ బస్సు ప్రమాదంలో ఎంతమంది ఇక్కడికి వచ్చాం?" మళ్లీ దబాయించాను.

"ముప్పయి మంది వచ్చారు" అన్నాడు.

"అవునా! మరి పేపర్లో "ముగ్గురు మరణం..."అని రాస్తుంది?" మళ్లీ దబాయించాను. దబాయించటం మొదలెడితే అదే పనిగా దబాయిస్తూ వుండాలి.

"నిజమే! పేపర్లో ముగ్గురికి మరణం వుంది. దాని తాలుకు ఇక్కడికి వచ్చిన వారి సంఖ్య ముప్పయి. అదే 'టాలీ' కాక చస్తున్నాం. అన్నీ ఇట్లాంటి కేసులే. ఇక్కడేమో పేపర్లో వార్తలు చదివి గదులు కడతారు. వచ్చిన వాళ్లకు సరిపోవు... ఛస్తున్నాం అనుకోండి" అన్నాడు గుమస్తా.

"ఈ పరిస్థితుల్లో మీరేం చేస్తారు?" అడిగాను దబాయించి.

"ముందు మేం పేపర్లో వచ్చిన వార్తల్నే పరిగణలోకి తీసుకుంటాం. అంటే ముందు వచ్చిన ముగ్గురు కేసులు విచారణకు పంపుతాం. మిగతా ఇరవై ఏడుమందిని అట్లా వదిలివేస్తాం, అంకెలు టాలీ అయ్యేదాకా."

"ముందు వచ్చిన ముగ్గురిలో నా పేరు వుందో లేదో చూడు" అడిగాను దబాయించి.

అతను ఓ చిట్టాచూసి "మీది ముప్పయ్యో నెంబరు" అన్నాడు.

"వూఁ జాగ్రత్తగా పని చేసుకో" అని దబాయించి బయట కొచ్చేసాను. వెంటనే యముడికి ఒక పిటీషన్ పడేశాను ఇట్లా.

1) పేపర్లో వచ్చిన వార్త ప్రకారం, బస్సు ప్రమాదంలో మరణించిన వారు ముగ్గురే. ఆ ముగ్గురిలో నా పేరు లేదు.

2) పేపర్లో వచ్చిన ప్రకటన ప్రకారం నేను స్వర్గస్తుడనయ్యాను. నరకస్తుడను కాను.

"ఈ పై రెండు కారణాలవల్ల నేను యమలోకానికి తీసుకురాబడటం, నిర్బంధించబడటం అనుచితం. కాబట్టి ఎటువంటి కాలయాపన లేకుండా, వెంటనే నన్ను స్వర్గానికి పంపవలసిందిగా దబాయిస్తున్నాను."

యముడూ, చిత్రగుప్తుడూ నా పిటీషన్ చూసి నానా గొడవ పడ్డారట. ఇంతకాలం నోర్మూసుకు వున్నవాళ్లే తప్ప, ఇట్లా కాగితం పెట్టి గొడవ చేసేవాళ్ళు ఎవరూ లేరట.

"వీడ్ని ఇక్కడుంచితే అందరూ దబాయించటం నేర్చుకుంటారు. ఎందుకొచ్చిన పీడ, వీడ్ని ఇక్కడ్నించి పంపించేయి" అని యముడు చిత్రగుప్తుడ్ని ఆజ్ఞాపించాడు! అంతే, వెళ్లి స్వర్గంలో పడ్డాను.

ఇక అక్కడ ఎంత బ్రహ్మాండంగా వుందనుకున్నావు? అడిగేవాడు చెప్పేవాడు అంతకన్నా లేదు. ఇష్టారాజ్యం. ఏది కావలిస్తే అది దొరుకుతుంది. తినటానికి, తాగటానికి, పడుకోటానికి, సమస్తం... పట్టుపరుపు కావాలనుకో, పట్టుపరుపే. అక్కడ పంపుల్లో వచ్చేది ఏమిటో తెలుసా, అమృతం! ఎంత కావలిస్తే అంత తాగొచ్చు పంపులు ఇరవైనాల్గంటలూ వస్తూనే వుంటాయి— ఇక్కళ్లా కాదు. అందునే అక్కడికి వెళ్ళిన వాళ్ళు మళ్లా తిరిగిరారు.

"నాకో విషయం తెలిసింది!" అంది మీనాక్షి చప్పట్లు చరుస్తూ.

"ఏమిటదీ?" ఆశ్చర్యంగా అడిగాడు రాజారావు.

"అందుకే చచ్చిన వాళ్ళు భూమ్మీదకు రారు. నరకానికి వెళ్లారనుకోండి, వాళ్లకు రావటానికి తీరికే వుండదు. పైగా రానివ్వరు కూడా. ఇక స్వర్గానికెళ్లారనుకోండి, ఇక అక్కడికెళితే తిరిగి రాబుద్ధి వేస్తుందా?"

"అయితే మరి నువ్వు ఎందుకు వచ్చావురా?" రాజారావు అడిగాడు.

"అక్కడ పరమ బోరుకొట్టింది. వాదించుకోవటానికి తన్నుకోవటానికి ఎవరూ లేరు. అవి లేకపోతే సరదా ఏం వుంటుంది, చెప్పు? అయినా ఒక్కసారి ఇక్కడి కొచ్చి పోదామనిపించి వచ్చాను. సరేగానీ, అన్నీ నా సంగతులే చెప్పాను — ఇక నీ సంగతులు చెప్పు!" అన్నాడు చుట్టూ పరీక్షగా చూస్తూ.

"మా కేమోయ్, హాయిగా వున్నాం" అన్నాడు రాజారావు.

"అవును, ఇప్పుడు కిలో బియ్యం రేటు ఎంత? అయిదా, ఆరా?" అడిగాడు క్షేమారావు.

"నువ్వు ఏ లోకంలో వుండి మాట్లాడుతున్నావు? కిలో బియ్యం ఇరవై అయిదు పైసలు మాత్రమే" అన్నాడు రాజారావు.

"అదేవిటీ!! అట్లా ధర పడిపోయిందేమిటి!!" చాలా బాగా ఆశ్చర్యపోయాడు క్షేమారావు.

"అంతే, పంటలే పంటలు మరి. ఎరువులు లేకుండానే పండుతున్నాయి" అన్నాడు రాజారావు.

"ప్రజల్లో బాగా చైతన్యం వచ్చింది. రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. అంతటా పవిత్రత! ఇక కరువు కాటకాలు ఎలా వస్తాయి? అన్యాయం, అక్రమం, ఆందోళన, ద్రోహం, కుట్ర ఇట్లా కొన్ని మాటలు నిఘంటువుల్లోంచి తీసేసారు — ఓ ఆర్డినెన్సు పెట్టి ..." రొప్పుతూ చెప్పాడు రాజారావు.

1994

"అట్లాగా !" క్షేమారావు ఇందాకట కంటే మరింత ఎక్కువగా ఆశ్చర్యపోయాడు.

"అంతేనా, ప్రతి ఇంటికీ, ఓ కారూ, ఫోనూ, టీవీ, ఫ్రిజ్జూ. ఇవన్నీ పక్క గదిలో వున్నాయిలే ! ఇట్లా ... ప్రజల కోసం ఎన్నో పథకాలు, మరెన్నో సదుపాయాలు ..." రాజారావు సాగదీస్తూ చెప్పాడు.

"పదవీ విరమణ వయసు పెంచారా, ఇంకా తగ్గించారా ?" క్షేమారావు కుతూహలంగా అడిగాడు.

"ఆరోగ్య పథకాలు ఎక్కువవటం వల్ల అందరి శక్తీ, ఆయుష్షు పెరిగింది. అందుచేత 55 నుంచి డెబ్బయికి పెంచారు. ఉద్యోగంలో వున్నప్పటికన్నా రిటైరయితేనే ఎన్నో సదుపాయాలు, సుఖాలు—ఎక్కువమంది అందుకే అరవై ఏళ్లకే రిటైర్‌మెంటుకు పిటీషన్లు పెట్టుకుంటున్నారు.

"ఆరోగ్య పథకాలు అంటున్నావు, అవేమిటీ ?" క్షేమారావు ఆసక్తిగా అడిగాడు.

"వీధికో ఆస్పత్రి కట్టారు. నీకు కాస్త తలనెప్పిగా వుందని తెలిస్తే చాలు. సెకన్లలో అంబూలెన్సు వచ్చి ఇంటి ముందు ఆగుతుంది. నెలరోజులు ఆస్పత్రి స్పెషల్ వార్డులో పడేస్తారు. అన్నీ స్పెషల్ వార్డులే నమ్మకో. అన్ని పరీక్షలు చేసి, బాగా తిండి పెట్టి తర్వాత పంపిస్తారు, ఇంటికి" రాజారావు ఆగాడు.

"అబ్బ ! ఎంత మారిపోయిందీ రాజ్యం. వూరు బాగా పెద్దదయిందా, రోడ్లు బాగు పడ్డాయా, మురుగు వాసనా, దోమలూ లేవు కదా ?" క్షేమారావు అడిగాడు.

"నువ్వు వూరంతా చూసుకుంటూ రాలేదా ? " రాజారావు సందేహంగా అడిగాడు.

"అబ్బే ! దిగటం, దిగటం, స్వర్గం నుంచి మీ గుమ్మం దగ్గరే దిగానంతే" అన్నాడు క్షేమారావు.

"అట్లాచెప్పు. వూరు పూర్తిగా మారిపోయింది. రోడ్లు నున్నగా, అద్దాల్లా వున్నాయి. చాలామంది రోడ్డు మీదే తల వంచుకుని ప్రతిబింబం చూసుకుంటూ, మొహాలు తుడుచుకుంటుంటారు. పౌడర్లు రాసుకుంటుంటారు. తలలు దువ్వుకుంటుంటారు ... ప్రతిఒక్కరికి మంచి ఇళ్లు కట్టి ఇచ్చారు — ఇక మురికివాడలు అంటూ లేవు" అన్నాడు రాజారావు.

కొద్దికొద్దిగా తెల్లవారుతోంది.

క్షేమారావు సందేహమొచ్చి, ఎదురుగా వున్న కిటికీలోంచి బయటకు చూసాడు. మళ్లీ వెనక్కి తిరిగి "బయట కొన్ని పాకలు, మురిక్కాలవలు కనపడుతున్నాయి కదా ? " అడిగాడు.

"ఓ అదా ! పూర్వం ఇట్లా వుండేది అని తెలియజేయటం కోసం, కొన్ని ప్రాంతాల్ని అట్లాగే వదిలేసారు. అవి పురాతన వస్తువుల క్రింద లెక్క. వాటిని అట్లాగే సంరక్షిస్తున్నారు" అన్నాడు రాజారావు.

క్షేమారావు సందేహం తీరింది. "ఇక ఏమేమి మార్పులొచ్చాయి ? అన్నట్లు కాలేజీల్లో సీట్లు దొరుకుతున్నాయా ?" అడిగాడు క్షేమారావు.

"సీట్లు దొరకటమేమిటీ ? ఓ వీధిలో పది మంది విద్యార్థులుంటే చాలు, ఆ వీధిలో వాళ్లకి కావలసిన కాలేజీనో, స్కూలో గంటలో పెడతారు."

"మరి పన్నుల విధానం ? "

"ఎవరికీ బాధలేని అతి స్వల్పమైన పన్నులు. ప్రతి ఏటా ఎవరు ఎక్కువ పన్నులు కడితే, వాళ్లకి పెద్ద పెద్ద బిరుదులు ఇస్తారు కూడా.

మీనాక్షి అప్పటికి నాలుగుసార్లు ఆవలించింది.

"ఈ పన్నుల్తో ప్రభుత్వానికి రాబడి సరిపోతుందా మరి ?" సందేహంగా అడిగాడు క్షేమారావు.

"ఎందుకు సరిపోదు ? ప్రతి జిల్లాలోనూ త్రవ్వకాలు మొదలెట్టారు. ఒకచోట బంగారపు గని పడితే, ఒక చోట పెట్రోలు, మరో చోట రాగి — ఇక రాబడికేం తక్కువ ?" రాజారావు ఉత్సాహంగా అన్నాడు

మీనాక్షి నిద్రలోకి జారుకుంది.

"అయితే దొంగతనాలు, దారిదోపిడీలు — ఇవన్నీ మామూలుగా జరుగుతున్నాయా ?" క్షేమారావు అడిగాడు.

రాజారావు నవ్వి "దొంగతనాలా ! అందరికీ అన్ని సదుపాయాలు వుంటే, ఇక దొంగతనాలెట్లా జరుగుతాయి? పైగా కొత్తగా కడుతున్న ఇళ్ళకు ఎవరూ తలుపులు పెట్టించటం లేదు కూడా ?"

"అదేం, తలుపులు ధరలు మరీ అంత బాగా పెరిగాయా ?" క్షేమారావు అడిగాడు.

"అది కాదోయ్ ! దొంగతనాలు జరుగుతాయనేగా తలుపులు వేసుకునేది. అవి లేనప్పుడు తలుపులెందుకు ? అందుకే వాటిని తీసేస్తున్నారు" అన్నాడు రాజారావు.

"అబ్బ ! మాకన్న మీరే ఇక్కడ సుఖంగా వున్నట్టున్నారు. అసలు ఇక్కడే వుండిపోదామనిపిస్తుంది !"

"ఎందుకులేరా, అన్నీవున్నా. ఇక్కడ లేనిది ఒకటుంది !" రాజారావు విచారంగా అన్నాడు.

"ఏవిట్రోయ్ అదీ ?" క్షేమారావు సంతోషంగా అడిగాడు.

"అమృతం! దాన్ని తయారు చేయటానికి ఎన్నో పరిశోధనలు చేస్తున్నారు. ఇంకా ఎంత కాలం పడుతుందో తెలీదు. కాబట్టి మేం ఎప్పటికైనా అక్కడికి రావలసిన వాళ్లమే ! ఇక్కడ ఇప్పుడు ఎవరూ పాపాలు చెయ్యనవసరం లేదు గాబట్టి, మేం అంతా స్వర్గానికే తిన్నగా వచ్చేస్తాం. తర్వాత స్వర్గంలో చోటు సరిపోతుందో లేదోకూడా !" ఆగాడు రాజారావు.

క్షేమారావు దిగ్గున లేచాడు. "ఇక నేను వెళతాను. ఇంకా బాగా తెల్లారితే, స్వర్గానికి దారి కనిపించదు. ఈపాటికి ఇక్కడ్నుంచి చాలా మంది స్వర్గానికి వెళ్ళి వుంటారు. నా చోటు ఏమయిపోతుందో ఏమో — కంగారుగా వుంది. మీరు కూడా తొరగా వచ్చేయండి. ఈ లోపు మీ కోసం చోటుచూసి వుంచుతాను, తర్వాత మీరు ఇబ్బందిపడకుండా. వుంటా, టా... టా...?" అంటూ వెళ్లిపోయాడు క్షేమారావు.

రాజారావు కళ్ళు నలుముకున్నాడు పక్కకి చూసాడు. మీనాక్షి గాఢ నిద్రలో వుంది.

మీనాక్షి ఆవలిస్తూ బద్ధకంగా లేచింది.

"ఏరీ మీ స్నేహితుడు. వెళ్లిపోయారా?" అడిగింది.

"ఆఁ" అన్నాడు రాజారావు.

"అబ్బ ! ఏం నిద్ర పట్టిందండీ. ఈ మధ్య కాలంలో ఇంత మంచి నిద్ర రాలేదంటే నమ్మండి. ఇదంతా మీ మాటల మహత్యం. మీ స్నేహితుడి స్వర్గలోకపు మాటలు కన్నా, మీ మాటలకు మత్తు వచ్చేసింది. అయినా పాపం, ఆయనకు అన్నీ అబద్ధాలే చెప్పారేంటండీ. కొన్ని అయినా నిజం చెప్పాల్సింది" అంది నొచ్చుకుంటూ.

"సరేలే, వాడు చెప్పిన మాటల్లో మాత్రం నిజం ఏడ్చిందనుకున్నావా ? వాడి బొంద. వాడు తిన్నగా నరకం నుంచే ఇక్కడికి పారిపోయి వచ్చాడు. ఇక్కడ వున్నప్పుడు వాడు జైల్లోంచి ఓసారి పారిపోయి. మళ్ళీ వెళ్ళి జైల్లోనే కూర్చున్నాడు-- బయటకన్నా, జైలే బాగుందని" అన్నాడు రాజారావు.

'అలాగా!' మీనాక్షి మత్తులోంచితేరుకుంది.

జీవితాన్ని గొప్పగా వూహించుకుంటూ, కలలు కంటూ కబుర్లు చెప్పుకోవటం చిన్నప్పట్నించీ మా ఇద్దరికీ అలవాటే. తెల్లారిపోయింది గానీ, నేను మొహం కడుక్కుని బజారువెళతాను.

సంచీ ఎక్కడుందో వెతికి ఇవ్వు. రాత్రి బయట కిటికీ దగ్గర వందరూపాయల నోటు పెట్టి మర్చిపోయాను. అది తీసుకురా, దానితో పదికిలోల బియ్యం పట్టుకొస్తాను" అంటూ రాజారావు కదిలాడు.

* * *


ఇది రాజారావు కలని వేరే రాయాలా ? అయితే క్షేమారావు అనే పేరు గల స్నేహితుడు లేకపోవటంచేత అతను దిగులు పడదల్చుకోలేదు. ★


ఆంధ్ర వార్తా పత్రికలు

మన దేశమున మన రాజులు రాజ్యపాలనము చేయుచుండిన సమయమున వార్తా పత్రికలుండి యుండెననుటకు నిదర్శన మెచ్చటనుఁగానరాదు. కాని యా రాజులు చారుల మూలకముగా సమస్త దేశ వార్తలను సంగ్రహించుచుండిరనుటకును, వార్తా సంగ్రహణము రాజులకొక ముఖ్య కర్తవ్య కర్మగా స్వీకరింపఁబడి యుండెననుటకును, భారతాది గ్రంథములలో నాధారములు గానవచ్చుచున్నవి.

ఆ. వె. వార్తయందు జగము వర్తిల్లుచున్నది
యదియు లేనినాఁడ యఖిల జనులు
నంధకారమగ్ను లగుదురు గావున
వార్త నిర్వహింపవలయుఁబతికి. (భారతము)

రాజులకును బ్రజలకును ముఖ్యావశ్యకములగు వార్తా పత్రికలు ముద్రణాయంత్ర నిర్మాణమునకు దరువాతఁ బాశ్చాత్య దేశములలోను, ఆంగ్లేయులు తమ ప్రభుత్వమును స్థాపించిన పిమ్మట మనదేశముననను, బ్రచారమునకు వచ్చినవి. చారుల వార్తలవలె నీ వార్తా పత్రిక లోకరాజులకు మాత్రమేకాక ప్రజలందఱికినిగూడ నుపయోగకరములై యీ కాలమున నివి లేని దేశమొక దేశముగాగాని, యచ్చటి ప్రజలొక్క మనుష్యులుగాఁగాని భావింప బడనంతటి ముఖ్యావశ్యకతను గాంచినవి. వార్తా పత్రికలకు మూల స్థానమైన పాశ్చాత్య దేశమున నెంతటి బీదలైనను, ఎంతటి విద్యావిహీనులైనను, బత్రికలవలన లాభమును బొందని స్త్రీ పురుషులు వెదకి చూచిన మందునకుఁగూడ దొరకుట దుర్లభము. కావుననే యచ్చట పత్రికలు వేలకొలఁది, లక్షల కొలఁదిఁ జందాదారులను గలిగి, జయప్రదముగ జరుగుచున్నవి. పత్రికా నిర్వాహణమునకుఁ గావలసిన ధనము దొరకదను భీతి లేశమాత్రమును లేక క్రొత్త క్రొత్త నామములతో క్రొత్త క్రొత్త రూపములతోను, బత్రికలొకటి రెండు ప్రతి దినమునను వెలువడుటయు, జనుల ప్రోత్సాహమును బట్టి యవి అంతరాయ భయము లేక వర్ధిల్లుచుండటయు నచ్చట పట్టణములలో నొక వింత కాదు. ఇట్లు విరివిగా దేశమున మూల మూలను వ్యాపించి, తమ ప్రభావమును వెదఁజల్లి, జనులను మోహపరవశులను జేసి, తమ పేరనే కాగితము వెలికి వచ్చినను, దానికి విలువకలిగి యమ్ముడు పోవునట్లు చేయుచున్న యచ్చట పత్రికలలో నేమి మహిమ యుండవచ్చును? కాగితమా, ముద్రణమా, లేక సంపాదకులా ఆ మహిమకు గారకులు? కొంతవరకుఁ బైనుడివిన కారణములు ముఖ్యములైనవె, కాని వానికిఁ దేశభక్తియు, భాషాభిమానమును గల మహాపురుషులు తమ దేశీయుల యభ్యున్నతి కొఱకు వివిధ విషయములను గుఱించి, తేటమాటలతో రసములు చిప్పిల వ్రాయు వ్యాసములుండుట వలనః బత్రికల కొక శోభ కలిగి, జనుల నాకర్షించుచుండును. ప్రధానులు న్యాయాధీశులు, సేనాధిపతులు, న్యాయవాదులు, కళాప్రవీణులు, శిల్పులు, కవులు, తత్వశాస్త్రజ్ఞులు, రసాయన శాస్త్రజ్ఞులు, విదూషకులు వాణిజ్య నిపుణులు, చరిత్ర కారులు, పరిశ్రమకర్తలు, ధార్మిక పురుషులు మొదలగు వారిలో ననుభవ పూర్ణులైనవారు తమకు కలిగియున్నయనుభవాంశములను దమకెంత యవకాశము లేకున్నను నిద్రను మానియైనను ఆహారమును వదిలియైనను, బత్రికల మూలకముగా వెల్లడిచేయు వఱకు వారికి మనస్సంత తృప్తి కలిగి యుండదు. పత్రికలయెడ సంపూర్ణాభిమానము ప్రజలకుఁ గలుగవలయుననియు, వానినిఁజదివి, వారు లాభములను బొందవలయునను నపేక్షతో మహాపురుషులు వ్రాయు గంభీర భావనలు గల లేఖలకుఁ దోడు, సంపాదకులు వివిధ వార్తావళినిఁ జేర్చి పండిత పామర మనోరంజకముగ జేయుచున్నప్పుడు వాని నాదరింపని జనుఁడెవ్వఁడుండ వచ్చును? కావుననే యచ్చటఁ జెత్త నూడ్చువాడుకూడ డబ్బు నొక లక్ష్యపెట్టకఁ పత్రికమగొని, చదువునంతటి యభిరుచి గలిగినది. స్వాభావికముగా దేశాభిమానముఁ గలిగి; పత్రికలఁ గొనియుఁ దమ ప్రకటనములకు డబ్బునిచ్చియుఁ, పలువిధములఁ బ్రజలు దమకుఁ బ్రోత్సాహ మొసగుఁచుందురు. కావునఁ బత్రికాధిపతులు వారిని రంజింపఁ జేయ లక్షోపలక్షలుగ ధనమును వ్యయపరచి వింతలు, వినోదములు, హాస్యములు, క్రీడలు, చరిత్రలు మొదలగు ననేకాంశములతోను, చిత్ర విచిత్ర పటములతోను బృథ్వి సమస్త భాగములలోను, జరుగు వివిధ వార్తల నెప్పటికప్పుడే తెలియఁ బరచు తంత్రీ వార్తలతోను, వాణిజ్య పరిశ్రామిక ధార్మికాది వివిధ విషయ సంపత్తితోఁ గూడి, జ్ఞానక్షుధాతురు లగువారికి వారుకోరిన యమృతాన్నము నొసఁగి, సంతృప్తి పరచు పత్రికలను సుందరాక్షరములతోను, సుపత్రములతోను అలంకరించి, విద్యుద్యంత్ర సామగ్రిచే నున్నతముఁ బర్వతోపమానములై యున్న యంత్ర శాలల నుండి వెడలించుటేమి యబ్బురము ప్రజల నుండి పత్రికలును. బత్రికల నుండి ప్రజలును బరస్పర సహాయములను బొందుచుఁ, బాశ్చాత్యదేశము లెల్లను, విద్యా నీతి బలధన సంపన్నములై, యొకటిని మించి యొకటి వృద్ధి మార్గమును బట్టి పోవుచున్నవి. అట్టి పాశ్చాత్యులలో నాగరికాగ్రగణులని పేరు వాసిని గాంచిన యాంగ్లేయులు, భాగ్యవశమున మన పాలకులగుట తటస్థించుట వలన, వారి నాగరికతనంటు యీ పత్రికా కళయు, మన భారత భూమిలోను బ్రవేశమును గాంచగలిగినది. వంగదేశములోఁ గ్రైస్తవ మత ప్రచారమును జేయుచుండిన బాప్టిస్టు మిషను వారు వంగ భాష అక్షరములఁ బోఁతపోసి, ఆ యక్షరమును గూర్చు విధమును మన వారికి నేర్పి, సిరాంపూరులో వంగ భాషా పత్రికను నొక్కటిని 1818–వ సంవత్సరమునఁ బ్రచురింప దొడగిరి. ఈ దేశమున వెలువడిన భాషా వార్తా పత్రికలలో నదియె మొదట్టమొదటిది. వంగదేశమునకు ముఖ్య పట్టణముగా నుండిన కలకత్తా నగరమును మన ప్రభువులు, తమ సార్వభౌమిక ప్రభుత్వమునకు రాజధానినిగాఁ జేసుకొనుటవలన, వారి సాంగత్యాతిశయమును బట్టి, వంగదేశీయులు, తమ వేష భాషలను సవరించుకొని, వార్తా పత్రికల మూలకముగాఁ తమ దేశము నుద్ధరింప సమకట్టిరి. వారిలోఁ బ్రప్రథముడు శ్రీ రామమోహనరాయిగారు. తరువాత నీశ్వరచంద్ర విద్యాసాగరులు. మైకేల మధుసూదనదత్త మొదలగు భాషాదేశాభిమానులును, విద్యా గుణ భూషణులు నగువారు పత్రికలకు వివిధోపయోగతరములగు విషయములనుగురించి లేఖలను వ్రాయుచు, వాని వ్యాప్తికిఁ దోడ్పడుట వలనను, వంగదేశప్రజలు పత్రికలపై యభిమానముంచి యాదరించుట వలనను, నేడు వంగదేశమున వంగవాసి, సంజీవిని మొదలగు పత్రికలనేకము లుద్భవించి, దేశమంతట నావరించి, యంతటఁ దానయై యవిచ్ఛిన్నముగ ప్రబలుచున్న వౌఢ్యదేవతను మూలకుఁద్రొక్కి, జ్ఞానసూర్యుని వెలుతురును బ్రసరింపఁజేయుచున్నవి ప్రవాసకులతోఁ జేరిన శ్రీయుత బాబు కృష్ణకుమార మిత్రుల పుత్రీరత్నమగు శ్రీమతి స్వర్ణకుమారిదేవివంటి





యాంగ్లేయ భాషా నాగరికతలఁ బడసిన వంగదేశ విదుషీమణులు వంగదేశ భాషాపత్రికలకు సంపాదకులును, లేఖరులునయి బహువిధములఁ బ్రోత్సాహ పరచుచుండుటవలన, నాదేశము త్వరలో నభివృద్ధి గాంచుననుటకు సందేహములేదు. వంగదేశ భాషా పత్రికలలో నొక్కటైనను బ్రోత్సాహ భంగమునకుఁ బాల్పడి, తుదముట్టినది కానరాదు 20,000 మంది చందాదారులను, గల పత్రికలచ్చటఁ గలవను మాటయే వంగదేశీయుల పత్రికాభిమానమును వేనోళ్ల వక్కాణించుచున్నవి.

పంజాబు పశ్చిమోత్తర దేశములలో నచ్చటి విద్యాధికుల భాషాభిమానమును బట్టియు, బారకగిణ ప్రోత్సాహబలమునుబట్టియు, లాహోరు పట్టణమునఁ బ్రతిదినమును వెలువడు పైసా అక్బారను ఉరుదూపత్రిక 20.000 మంది చందాదారులను కలిగియున్నది.

మహారాష్ట్రదేశమున దేశ భాషాభిమానులగు తిలకు, సర్ జస్టిస్ చందావార్కరు ఆనరేబిల్ గోఖలే, డాక్టరు భండార్కరు మొదలగు మహామహులయు పాఠకులయు నుత్సాహ సంపత్తినిబట్టి యెన్నియొ దైనిక పత్రికలు, ద్వైవార పత్రికలు, వార పత్రికలు మహారాష్ట్ర భాషలోఁ బయలు దేఱినవి. వానిలోఁ గేసరి పత్రిక రమారమి 20,000 టికిఁ దక్కువకాని చందాదారులను గలిగి, యవిచ్ఛిన్నముగఁ బ్రచారమును గాంచుచు బత్రికాధిపతులను బాఠక వర్గమును గోరు ఫలముల నొసఁగి దినదిన ప్రవర్ధమానమగుచున్నది.

గుజరాతి దైనిక భాషా పత్రికలారుఁ ఒక బొంబాయి పట్టణమున జయప్రదముగ జరుగుచు, ననేక విధముల జనుల ప్రోత్సాహమును గాంచుచుండుట విద్యాభాషాభిమానులును, గౌరవనీయులునగు పారసీ గుజరాతి ప్రముఖుల మహిమా విశేష మనవలసినది.

ఇట్లు భారతదేశమున వంగ పాంచాల ఘూర్జర మహారాష్ట్ర రాష్ట్రములలోని పండితులయు పామరులయు దేశ భాషాభిమాన ప్రాముఖ్యతనుబట్టి, యాంగ్లేయ ప్రభువులు మన దేశోన్నతికొఱకు మనకు ప్రసాదించిన స్వాతంత్ర్యములలో ముఖ్యమైనట్టి పత్రికా నిర్వహణమువలన నా దేశములు వృద్ధిని గాంచుచున్నవి.

దాదాపు రెండు కోట్ల జనసంఖ్యఁ గలిగిన మన యాంధ్రదేశమున మొట్టమొదటఁ బ్రచారమునకు వచ్చిన పురుషార్థప్రదాయినియను మాస పత్రిక మ–రా–రా–శ్రీ, రంగనాయకులు నాయుడుగారి ప్రయత్నాతిశయమువలన బందరు పట్టణమునఁ జన్మించి కొంతకాలము వరకు జనుల పోషణను సన్మానమును బడసి నామావశిష్టమయ్యెను. తరువాత దేశ భాషాభిమాన పరిపూర్ణులును, సంఘ సంస్కరణ మూలకర్తలు నగు బ్రహ్మశ్రీ రావు బహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగారు వివేకవర్ధనీ యనుపేర నొక పత్రికను రాజమహేంద్రవర పురమున స్థాపించి, కొంతకాలము పడియుండిన మన యాంధ్రదేశమున, శుష్కించి యుండిన యస్మద్దేశీయుల హృదయ క్షేత్రములూ హాస్యభక్తి రసప్రవాహముచేఁ గొంతు వఱకు ఫలవంతముచేసి యితరులకు మార్గదర్శకులైరి. బ్రహ్మశ్రీ మహామహోపాధ్యాయ కొక్కొండ వెంకటరత్న శర్మగారి యాంధ్రభాషా సంజీవినీ పత్రిక, గణప్రాణమై యున్న పత్రికాలోకమునకుఁ బునర్జీవము నొసఁగి యాంధ్రుల కృతజ్ఞతకు బాత్రమై, కీర్తిశేషమయ్యెను. తరువాత నెన్నియొ యాంధ్ర పత్రికలు పుట్టినవి, యెన్నియొ గిట్టినవి. ప్రస్తుతము మన దేశమునందున్న యాంధ్ర పత్రికల వివరము :—

దైనిక పత్రిక :— దేశాభిమాని.

ద్వైవార పత్రికలు : — ఆంధ్రప్రకాశిక, శశిలేఖ

వారపత్రికలు : — కృష్ణాపత్రిక, దేశాభిమాని, ఆంధ్రకేశరి, ఆకాశవాణి, భారతమాత, రవి, ఆంధ్రభారతి.

పాక్షిక పత్రికలు : — ఆర్యవైశ్య, వైశ్య, సామ్రాజ్య ప్రదాయిని. కల్పవల్లి.

మాసపత్రికలు : — సరస్వతి, మనోరమ, సావిత్రి, ప్రబోధిని హిందూసుందరి, ప్రథమ పాఠశాల పత్రిక, వసుంధర వ్యవసాయము, ఆర్యమత బోధిని, ఈశ్వరవాది, స్వధర్మ ప్రకాశిని.

పేరున కొన్ని పత్రికలున్నను, వీనిలో వేయికంటె నెక్కుడుమంది చందాదారులుగల పత్రిక యొక్కటియును గానరాదనుటెంతయు శోచనీయమైనది. విద్యాధికులు స్వదేశభాషాభిమానమునుమాని, స్వభాషా పత్రికల యెడ తిరస్కారభావమును జూపుటబట్టియు దక్కినవారు తమ చెయి జూచి, పోషించుటకు వెనుకదీయుట బట్టియు, మనదేశమున 10 వేలు చందాదారులుగల దైనిక పత్రిక లెన్నియు మూలమూల వ్యాపించి. తక్కిన అన్ని రాష్ట్రములకంటె నెక్కుడు అభివృద్ధిని గలుగజేయవలసిన దానికి మాఱుగ; దినదినమును క్షీణభావమును వహించుచు, నశించుచున్నవి. పత్రికాధిపతులు, తమ దేశమున కెంతయొమేలు చేయవలయుననుకొండంత యాశతో వ్యయప్రయాసములకోర్చి ప్రచురించుచున్న పత్రికలబీదతనమును జూచి,కనికరించి,మన యాంధ్రులు ధనమును వృష్టికురిపించిన, రూపారేఖా విలాసముల నన్య భాషాపత్రికల నతిక్రమించి, విద్యను గోరువారికి విద్యను, వినోదములఁ గోరువారికి వినోదము, వార్తల నపేక్షించువారికి వార్తా ప్రపంచమును, ధనము గోరువారికి ధనమును, ధర్మాతురులైన వారికి ధర్మమునొసగుచు, సర్వజనహృదయ రంజకముగవెలసి దేశమునుద్ధరించును అట్లు చేయక ప్రస్తుత హీన స్థితినే పడవేసి యుంచిననవి దినదినమును గృశించి నశించును, వాని యవసానముతో మన స్థితియు నధోగతిఁజెందును కావున ఆంధ్ర దేశ బాంధవులార !

మీ యాంధ్ర పత్రికలను బోషించి, వాని దీన భావముఁ బోగొట్టి దేశమునుద్ధరింపుడు. ఆంధ్రమాతను సత్కరించి, యామె దీవనలు బడయుఁడు.

ఆంధ్ర పత్రిక
సాధారణ నామ (1910) సంవత్సర
ఉగాది సంచిక నుంచి

భారతి

సాహిత్య మాసపత్రిక

తెనుగువారి
సంస్కృతికి
ప్రతిబింబం

విడి పత్రిక : రూ. 4/-

Tourist Services in North India

మా స్వంత డీలక్స్/సూపర్ డీలక్స్(Video) బస్సులు ఉత్తర భారతదేశమందలి ముఖ్యమైన చారిత్రాత్మక ప్రాంతములు మరియు పుణ్యక్షేత్రములకు ఢిల్లీ నగరం, తాజ్‌మహల్, మధుర, బృందావన్, ముస్సోరి, బదరీనాథ్, కేదార్‌నాథ్, హరిద్వార్, జైపూర్, సిమ్లా, కాశ్మీర్, శ్రీనగర్, గుల్మార్గ్, పహల్‌గావ్, అమృతసర్, భాక్రాడామ్ మరియు చండీఘర్ — నిర్ణీత రోజులలో ఢిల్లీనుండి బయలుదేరును.

Available **35** Seater Super Delux Video
Coaches on Contract for Groups
Our receipts are approved for LFC/LTC.


అధునాతన సౌకర్యములతో తెలుగువారిచే ప్రప్రథమముగా నడుపబడుచున్న భోజన ఫలహారశాల మరియు విశ్రాంతి గృహమైన **హోటల్ పదరన్** (మా అనుబంధ సంస్థ)తో మీరు ఢిల్లీలో ఉన్నప్పుడు బస చేయవచ్చును.


**(40 Rooms With Bath & Toilets,
Attached Halls For Groups, Colour T.V.T.
Lift & P. C. O., With Moderate Tariff)**

వివరములకు :

SOUTHERN TRAVELS (Regd)
Winners of Transworld Gold Medal
(ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ)
**Arya Samaj Road, Karolbagh,
NEW DELHI . 110 005.**
Phones : 566724/725 & 568728
Madras Office Ph : 33493

SUVARNA





వింధ్యవాసిని సీరియల్: గోరంత దీపం

(గత సంచిక తరువాయి)

తెల్లవారు జాము అయిదున్నరయింది. ఇంకా పడుకోవాలన్పించలేదు. లేచి స్నానం చేసి బట్టలు వేసుకున్నాడు. ఆఫీస్‌కి బయలు దేరాడు. సరిగ్గా గడపలోకి వచ్చేసరికి మాణిక్యం పరుగున వచ్చాడు. ''అయ్యా ఒక్క నిముషం. కాఫీ ఇస్తాను'' అంటూ.

అతనిచ్చిన కాఫీ, బిస్కెట్లు తీసుకుని బయటికి వొచ్చాడు. తనకి ఒక్కడికీ కారు అనవసం అనిపించి ఆ మధ్యే అమ్మేసాడు. మళ్ళీ తన పాత స్కూటర్లోనే తిరగటం.

పోర్టికోలో స్కూటర్ ఆపి లాక్‌చేస్తూంటే నలుగురు వర్కర్స్ లోపల్నించీ వస్తూ కన్పించారు.

వాళ్ళు హరిని చూడగానే నమస్కారం చేశారు. ''ఏమిటోయ్ ఇంత పొద్దున్నే బయలు దేరారు ? రాత్రి పని చేశారా ?'' అని ఒకతన్ని అడిగాడు. ''అవున్సార్ ! కొత్త పుస్తకం అర్జంట్‌గా కాపీలు పాకింగ్ అవాలని రాత్రంతా ఓవర్‌టయిం చెయ్యమని చెప్పారు రావుగారు. ఇవాళ డిస్పాచ్ చేసెయ్యాలిట'' అని ఒకతను సమాధానం ఇచ్చాడు.

వర్కర్స్‌ని ఎక్కడ, ఎప్పుడు కనపడినా, చిరునవ్వుతో ఏదో ఒకటి పలకరించటం హరి మొదటి నుంచీ చేసుకున్న అలవాటు. అందు వల్లనే, బుక్ పబ్లిషింగ్ సెక్షన్‌లో పనిచేసే వాళ్ళకి కూడా అతనంటే అభిమానమూ, గౌరవమూను.

''ఏం పుస్తకం అది? నాకేమీ చెప్పలేదే?'' అనుకుంటూ తన ఆఫీసు వయిపు కాకుండా పేకేజింగ్ రూమ్‌కి వెళ్ళాడు అన్ని రూముల తాళాలు ఒక సెట్ తన దగ్గిర ఉంటాయి. తలుపు తీసి లోపలికి కెళ్ళాడు. గది సగ భాగం ఎన్నో పుస్తకాలు, పేకేజీలు, పేకేజీ పేపర్లు, దారపు చుట్టలు, చిన్న కాయితం ముక్కలతో అల్లకల్లోలంగా ఉంది. అప్పుడు కొత్తగా చేసిన పాకేజీలు కొన్ని ఒక్క పక్కగా పేర్చి ఉన్నాయి. వాటి పక్కనే అయిదారు ఎక్స్ట్రాగా మిగిలిన పుస్తకాలు పడిఉన్నాయి.

ఒంగి ఒక పుస్తకాన్ని చేతిలోకి తీసుకున్నాడు. అంతే. అట్టమీద బొమ్మ చూసి అదిరిపోయాడు. అది ఆర్టిస్ట్ వేసిన బొమ్మ కాదు. పుస్తకం పేరు బొమ్మల కొలువు. కానీ పుస్తకం పేరు కోసం వెతుక్కోవలసి వస్తుంది అట్టమీద. అంత అస్పష్టంగా ఉన్నాయి అక్షరాలు. ఒక ప్లాను ప్రకారం ఇద్దరు మోడల్స్‌ని ఉపయోగించి రంగుల్లో తీసిన ఫోటో అది.

అప్పుడే స్నానం చేసి వచ్చినట్లుగా తడి తువ్వాలుతో తడి ఒళ్ళు కప్పుకుని, నిలువెత్తు అద్దం ముందు నిలుచొని ఉందొక స్త్రీ. ఆమె వెనకాల కొంచెం దూరంలో ఉన్న అతని బొమ్మ అద్దంలో కనిపిస్తోంది. ఆ కళ్ళు, ఆ అమ్మాయి అందాన్ని తాగేసేలా కాంక్షగా చూస్తూ ఉన్నాయి. అమ్మాయి శరీరంలో దాచిన దాని కంటే కనిపిస్తున్న భాగమే ఎక్కువ.

దీన్ని పరశురాం అంగీకరించి ఉండడు అని హరికి సులభంగా తెలిసిపోయింది. అంటే ఆయనకి తెలియకుండా రావు చేసిన పని అన్నమాట ఇది. పైగా ఆయన పూర్నించి వచ్చేస్తాడని త్వరగా పేకేజీ చేయించేశాడు. ఆయనకి చూపించకుండానే అది వెళ్ళిపోవాలని. ఎంత ధైర్యం ! ఇన్ని ఏళ్ళుగా కష్టపడి నిర్మించుకున్న పరశురాం అండ్ కం. పేరు, ప్రతిష్ట ఏమయిపోతాయి ఈ పుస్తకం ఇలా అమ్ముడయిపోతే ... అదిరిపాటుతో గుండెలమీద చేయి వేసుకున్నాడు, హరి.

''నో. నేనిది జరగనివ్వను'' అనుకున్నాడు. పరశురాంకి రాత్రి తనమీద వచ్చిన కోపం తగ్గి మామూలు మనిషి అవాలంటే కొంత సమయం కావాలి. తను అంతలోపల ఏమి చెప్పినా ఆయన వినిపించుకోడు. అంతవరకూ ఊరుకుంటే, ఈ రావుగాడు కొంపలు ముంచేస్తాడు. ఏమిటి చేయటం ? అయినా ఇలాంటివాడని తెలిసీ స్నేహితుడని, తెచ్చి ఇక్కడ చేరనివ్వటం తనదే తప్పు. తన తప్పుకి పరిష్కారం తానే వెతకాలి. తర్వాత తాను ఏ నింద పడాల్సి వచ్చినా ఫరవా లేదు. ఎవరు ఏమనుకున్నా నష్టంలేదు.

40

దారిలో గానీ, ఇల్లు చేరిన తర్వాత కానీ పరశురాం, అరుణతో ఏం మాట్లాడలేదు. అసలు రావు ఈ విషయాన్ని తనకి చెప్పటము, దానికి తగిన ఆధారంగా అరుణ హరిప్రసాద్ దగ్గిర కనిపించటమూ చాలా అవమానంగా ఉన్నది ఆయనకి. ఆ కోపంతో అసలు ఆయన బుర్ర పని చేయటమే మానేసింది.

ఇల్లు చేరేక కరుణని కూడా పలుకరించ లేదు. తన గదిలోకి వెళ్లి బట్టలు మార్చుకుని అలసటగా పడుకున్నాడు అదీ కొంత సేపే.

జరిగిన కథ — 19 : హరిప్రసాద్, రమణల పెళ్లికి వచ్చిన రావును అతని కోరికపై అరుణకు పరిచయం చేస్తాడు హరి. 'గోరంత దీపం' పత్రిక ఎడిటర్ పదవి హరిప్రసాద్ చేతుల్లోకి వచ్చింది. రావు 'గోరంత దీపం' బిజినెస్ మేనేజరుగా చేరుతాడు. గర్భంతో ఉన్న రమణ కోరికపై రమణ, హరి వూళ్ళు తిరిగిరాను వెళుతారు. అరుణకి ఫోన్ చేసి పార్కుకి రమ్మని కోరుతాడు రావు. అరుణ రావును పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటుంది. కర్నూల్లో త్రీ స్టార్ హోటల్ ప్రారంభోత్సవ సందర్భంలో ఆ హోటల్ యజమానిని ఇంటర్వ్యూ చేస్తాడు హరి. విశ్వమూర్తికి గుండెపోటు వస్తే హాస్పిటల్లో చేరుస్తాడు హరి. హాస్పిటల్లో విశ్వనాథంగారు, రమణ ఒకే క్షణంలో కన్నుమూసారు. హరిప్రసాద్ కుప్పకూలిపోయాడు. పరశురాం కూడ ఈ సంఘటనతో కృశించిపోయారు. కర్నూలు సాఫ్ట్ డ్రింక్స్ ఫాక్టరీవాళ్ళు తయారుచేస్తున్న 'జాలీకోలా'లో ఆల్కహోలు మిక్స్ చేస్తున్నారని ఆ విషయం 'గోరంత దీపం'లో పబ్లిష్ చేస్తానని హరి పరశురాంకు చెపుతాడు. ఆయన దానికి అంగీకరిస్తారు. ప్లాన్ ప్రకారం చేసిన ఇన్వెస్టిగేషన్‌లో 'జాలీకోలా'లో ఆల్కహాల్ ఉన్నట్లు ఋజువవుతుంది. 'గోరంత దీపం'లో జాలీకోలా మిస్టరీ ప్రచురింపబడుతుంది. హరికి, పరశురాంకు మనస్పర్థలు వచ్చేలా చేయాలని ఆలోచిస్తాడు రావు. అతనికి అరుణంటే మోజు తీరిపోయింది. హరి, అరుణ కలసి తిరుగుతున్నారని పరశురాంగారితో చెపుతాడు రావు. హరి గదిలో అరుణని చూసి కోపోద్రేకంతో హరిని నిందిస్తాడు పరశురాం. హరి మనసు కలత చెందుతుంది.

మళ్లీ లేచి చుట్ట వెలిగించుకుని పచార్లు చేయటం మొదలు పెట్టాడు. ఇప్పటికి ఆవేశం తగ్గింది. మెల్లిగా ఆలోచన పనిచేయటం మొదలు పెట్టింది.

అప్పటికప్పుడు కూతుర్ని, హరి దగ్గర్నించీ లాక్కుని వచ్చేశాడు. అంతటితో సమస్య తీరిపోయిందా? పరిష్కారం ఏమిటి? రావు చెప్పినట్లుగా ఈ విషయం అందరికీ తెలిసిపోయి వుంటే, తను అడ్డుపడి ఆపినా ప్రయోజనం ఏమిటి? తన గౌరవానికి భంగం కలగకుండా ఉండాలంటే అరుణకి వెంటనే ఏదయినా సంబంధం చూసి పెళ్లి చెయ్యాలి. అది అంత సులభంగా సాధ్యం అయేపనేనా?

అసలు తప్పంతా తనదేనా? అనిపించింది పరశురాంకి. అరుణకి తను సంబంధాలు చూడటం మొదలు పెట్టి ఎన్నాళ్లయింది. ఇప్పటికీ ఎక్కడా కుదరలేదు. వయసొచ్చిన పిల్లకి పెళ్లి చేయకుండా ఇన్నాళ్లు ఉంచటం తన తప్పేనేమో! ఈ పిల్లకి అతని మీద మోజు ఉండబట్టే, ఆ మధ్య ఒకటి రెండు సంబంధాలు తనకి నచ్చలేదని తిప్పికొట్టేసింది కాబోలు.

ఇలా ఆలోచిస్తూ ఉంటే, ఒకప్పుడు హరిని తన అల్లుడిగా చేసుకోవాలని కోరికతో, తనే అరుణతో, అతను స్నేహంగా ఉండటానికి ప్రోత్సాహం ఇచ్చిన విషయం గుర్తొచ్చింది. తప్పు చేసిన వాడిలా ఫీలయినాడు పరశురాం ఆ ఆలోచన తలపుకి రాగానే.

అప్పటి పరిస్థితీ, ఇప్పటి పరిస్థితీ ఒకటేనా? కాకుంటే తేడా ఏమిటి? అప్పుడు అతను బుద్ధిమంతుడు, కష్టపడి పనిచేస్తాడు, అన్నిటికీ మించి తన కూతురుకి తగిన జోడీ అనిపించే కదూ తను అతడితో, అరుణని చేసుకుంటాడేమోనని సంప్రదించింది? ఇప్పుడేమయింది? తనకి అల్లుడు కాగల లక్షణాలలో దేన్ని కోల్పోయాడు అతను? ఒకసారి పెళ్ళయి భార్య పోయినవాడు అన్న పేరు తప్ప అతనికేం లోటు? అప్పటి హరి కాదూ? తన కంపెనీలో 'గోరంత దీపం' ఎడిటర్‌గా విశ్వమూర్తిస్థానాన్ని భర్తీ చేయగలిగాడనే చెప్పాలి. అప్పుడు ఆ కోపంలో ఇతని ముఖం చూడకూడదు అనుకుని ఛీత్కరించి వచ్చేసాడు కానీ నిజంగా అతనే గనుక తన సంస్థని వదిలి వెళ్ళే పరిస్థితి వస్తే తను తట్టుకోగలడా?

ఇప్పుడేం చేయాలి? ఏ విధంగా ఈ సమస్యని పరిష్కరిస్తే తన గౌరవానికి భంగం రాకుండా వుంటుంది! అని ఆలోచించాడు.

రావు చెప్పిన మాటలు విని అప్పటికప్పుడే తను హరి ఇంటికి వెళ్ళటంలో పొరపాటు చేశానేమో! అనిపించింది. నిదానంగా కూతుర్ని దగ్గర కూర్చోబెట్టుకుని విషయం ఏమిటో కనుక్కోవలసింది— అనుకున్నాడు.

అరుణ ఏం చేస్తూందో! ఏడుస్తూ పడుకుందేమో! అని కూతుర్ని తలుచుకోగానే ఆయన గుండె కరిగింది. వెళ్ళి చూద్దామా అనిపించింది. ఇంతలో మెల్లగా తలుపు దగ్గర్నించీ "డాడీ!" అన్న పిలుపు వినిపించింది. అరుణే వచ్చిందేమో అనుకున్నాడు పరశురాం. గబగబా లైటు స్విచ్ వేసాడు.

గుప్పుమని వెలిగిన ట్యూబ్‌లైటు వెలుగులో కరుణ కన్పించింది. "నువ్వా తల్లీ ఇంకా నిద్రపోలేదూ?" అని పలకరించాడు ఆశ్చర్యంగా

"ఉహు"


"రామ్మా ఇటు" అని పిలిచి మంచంమీద కూర్చుని పక్కన కూర్చోబెట్టుకున్నాడుపరశురాం

వయసులో చిన్నదయినా కరుణ తన మనసునీ, ఇష్టాన్నీ బాగా అర్థం చేసుకుని, అందుకు తగినట్లుగా ప్రవర్తిస్తుందని ఆయనకి కరుణ అంటే వాత్సల్యం ఎక్కువే.

"డాడీ! అసలేం జరిగిందో చెప్పరూ? వచ్చినప్పట్నించీ అక్కయ్యేమో ఏడుస్తూ పడుకుంది. మీరు చూస్తే ముభావంగా, కోపంగా ఉన్నారు," భయపడుతూనే అడిగింది.

"నీకెందుకు తల్లీ అవన్నీ. చిన్నపిల్లవి, పెద్దవాళ్ళ సమస్యలు తెలుసుకుని మనసు పాడు చేసుకోవటం ఎందుకు?"

"మీరు చెప్పనంతలో నాకసలేమీ తెలీదని అనుకోకండి. నేనింకా మీరనుకుంటున్నంత చిన్నపిల్లనేం కాదు. నాకు మొదట్నించీ ఆ రావుని చూస్తే అనుమానమే. ఏదో చేసి ఉంటాడని. అతనెలాంటివాడో మీకు బాగా తెలీదు డాడీ! గుడ్డిగా బాధ్యత అప్పజెపుతుంటారు."



గోరంత దీపం

ఆ అమ్మాయి ఏం చెబుతున్నదీ ఆయనకి అర్థం కాలేదు. కానీ ఆమె అన్నీ తెలుసన్నట్లుగా మాట్లాడటం చూసి, జరిగిన విషయాన్ని చెప్పేశాడు, దాచి ఉంచటం అనవసరం అని.

''అక్కయ్య రోజూ మీ మాస్టారి ఇంటికి వెళుతూఉంటుందా?'' అని అడిగాడు ఆఖరున.

వెంటనే జవాబు చెప్పలేకపోయింది కరుణ. రావు ఇంత బాగా డాడీని ఎలానమ్మించాడా అని ఆశ్చర్యపోతోంది. ఇన్నాళ్ళుగా రావుకీ, అరుణకీ మధ్య సాగుతున్న స్నేహం, వ్యవహారం కొంత వరకయినా కరుణకి తెలుసు.

అసలు మొదటి నుంచీ రావు అంటే ఆమెకి మంచి అభిప్రాయం లేదు. అతను ఏది చేసినా, ఏం మాట్లాడినా నటిస్తున్నట్లే ఉంటుంది. అక్కయ్యకేయనలో ఏం కనిపించిందో! అంత ఇష్టంతో పడిచస్తుంది అతనంటే అని ఎన్నిసార్లో అనుకుంది. అప్పుడో ఇప్పుడో డాడీని అడిగి ఇద్దరూ పెళ్లి చేసుకుంటారనుకుంది. మరి ఇప్పుడు కధ ఇలా తిరిగిందేమిటి? ఆ రావు ప్లేటు ఇలా ఫిరాయించాడేం! అసలు అక్కయ్య మాస్టారి దగ్గరికి ఎందుకు వెళ్లింది.

ఏమిటో ఏమీ అర్థం కాకుండా ఉంది అనుకుంది కరుణ.

''మీరా ప్రశ్న దాన్నే అడగాల్సింది. ఆయనెప్పుడూ అర్ధరాత్రి, అపరాత్రి దాకా ఆఫీసులోనే ఉంటాడు. రోజూ అక్కయ్య ఆయనింటికి వెళ్లి ఏంచేస్తుంది. నాకిందులో ఏదో మోసం కనిపిస్తోంది డాడీ! నేనొక మాట చెప్తాను, నమ్ముతారా! అక్కయ్య అసలు రోజూ సాయంత్రాలు ఇంట్లో వుండదు. కానీ తను వెళ్లేది రావు దగ్గరికి అనుకుంటాను. దానికి అతని మీదున్న ఇష్టం చూసి, మీకు చెప్పి పెళ్లి చేసుకుంటారేమో అనుకున్నాను.''

ఇది పరుశురాం ఊహించని విషయం!

''అయితే నీకిన్నాళ్ళూ తెలిసే నాకు చెప్పకుండా ఉన్నావన్నమాట.''

''అతన్నిగురించి మీరేమనుకుంటున్నారో నాకేంతెలుసు? వాళ్లిద్దరికీ పెళ్లి చేయటం మీకిష్టమే అవుతుందేమో అనుకున్నాను.''

ఇంకేమంటాడు పరశురాం. 'ఇంతకీ పొరపాటు అంతా నాది — ముందుచూపూ ఆలోచనా లేకుండా, ఆవేశంతో తోచింది చేసేసి, తర్వాత బాధపడతాను' అనుకున్నాడు.

''నిదానంగా అన్నీ మాట్లాడుకోవచ్చు. దాని మీద నాకేం కోపం లేదని చెప్పు అక్కయ్య లేవగానే. వెళ్లమ్మా, వెళ్లి పడుకో'' అని కరుణని పంపించేశాడు.

ఉదయం ఏడింటికి ఆఫీసుకి వెళ్ళాలని రెడీ అవుతున్నాడు. కరుణ నిద్రలేచి వచ్చింది. ''రాత్రి చెప్పటం మరిచిపోయాను. శ్యామలగారు మూడు రోజులు సెలవు పెట్టారు. మీరు రాగానే మీకీ కవర్ ఇమ్మంటే తీసిపెట్టాను డాడీ'' అంటూ ఒక బరువయిన బ్రౌన్ కవర్ అందించింది.

అదలా చేతిలోనే పట్టుకుని బయల్దేరాడు పరశురాం ఆఫీస్‌లో చూసుకోవచ్చు లెమ్మని.

కారు పార్క్ చేస్తూండగా హరి స్కూటర్ కన్పించింది. అప్పుడే ఆఫీస్‌కి వచ్చేశాడన్నమాట, అనుకున్నాడు.

తన గదికి వెళ్ళి చుట్ట అంటించుకుని, కవర్ విప్పాడు. అందులోంచి ఒక పుస్తకమూ, ఓ ఉత్తరమూ జారి టేబిల్‌మీద పడ్డాయి.

పుస్తకం మీద 'బొమ్మల కొలువు' అన్న పేరు అట్టమీదున్న పంచరంగుల చిత్రం చూసి ఉలిక్కిపడ్డాడు. వెంటనే ఉత్తరం తీసి చదువుకున్నాడు. విషయం అర్థమయిపోయింది. ఎంత ధైర్యం ఈ రావుకి, నాకు తెలీకుండా ఇంత పని చేసేందుకు తెగించాడు! ఆఖరుకి హరికి కూడా తెలియకుండా రహస్యంగా ముగించాడన్నమాట. తన ఆయిడియాలని అమలులో పెట్టే కోరిక ఇలా తీర్చుకోవాలనుకున్నాడా?

కొంపదీసి ఈ పుస్తకాలు గాని డిస్పాచ్ అయిపోయాయేమో! శ్యామల ఉత్తరం మీద తేదీ నాలుగు రోజుల నాటిది. ఏం చేయాలిప్పుడు? ఈ రావుగాడి అడ్రసూ తెలీదు, ఎక్కడుంటాడో!

అసలు వీడికెంత ధైర్యం. తనేం చేసినా చెల్లుతుందని ఎలా అనుకున్నాడు?

బయట హరి స్కూటర్ చూసిన విషయం గుర్తొచ్చింది. వెంటనే మరో ఆలోచన లేకుండా ఫోన్ ఎత్తి డయల్ చేశాడు

''హలో! హరీ. ఒకసారి నా గదికి వస్తావా? కొంచం మాట్లాడాలి'' అని చెప్పి పెట్టేశాడు

రాత్రి జరిగిన విషయం ఏమీ గుర్తులేనివాడిలా చిరునవ్వుతో లోపలికొచ్చి విష్ చేస్తున్న హరిని చూస్తే ఆశ్చర్యం వేసింది పరశురాంకి.

అతను ఎదురుగా ఒక కుర్చీలో కూర్చోగానే, చేతిలో ఉన్న పుస్తకాన్ని అతని ముందు పడేసి, ''ఇది నువ్వు చూసావా?'' అనడిగాడు.

''చూశాను. ఇప్పుడే అరగంట క్రితం.''

''అంటే...''

''నాకు ముందుగా తెలీదు ఈ విషయం. రావు ఎవరికీ తెలీకుండా ప్రింటింగ్, బైండింగ్ చేయించాడు. ఇప్పుడే పేకేజీ వర్కర్స్ వెళుతుంటే అనుమానం వచ్చి రూమ్‌కి వెళ్ళి చూశాను. పుస్తకాలు అన్నీ పార్సిల్స్ రెడీగా ఉన్నాయి. ఇవాళ పంపించాలని అనుకుంటున్నట్లున్నాడు. మీరు రావటం ఆలస్యం అవుతుందేమోనని, నేనే ఇద్దరి వర్కర్స్‌ని పిలిపించి మొత్తం పాకెట్లన్నీ విప్పి కవర్స్ చింపి కట్ట గట్టి నా గదికి తెమ్మన్నాను. తరవాత అన్నీ తగలబెడదామనుకున్నాను. ఇంకో గంటకి వాళ్ళా పని చేసుకుని వస్తారనుకుంటాను.''

''గుడ్! మంచి పని చేశావ్!'' అన్నాడు పరశురాం. సరిగ్గా తాను మనసులో ఏది చేస్తే బాగుంటుందని అనుకున్నాడో అదే హరి చేసినందుకు సంతృప్తిగా ఉంది కొంచం మనశ్శాంతిగా అనిపించింది.

ఆయన ముఖం చూసి మూడ్ గ్రహిం



చుకునే తన మనసులో ఉన్న మాటలు చెప్పడం మంచిదనుకున్నాడు హరి.

"మీకు చాలా రోజుల నుంచీ చెప్పాలనుకుని వాయిదా వేస్తున్నాను సార్! ఆ నాడు నా స్నేహితుడనే చెప్పి మిమ్మల్ని ఒప్పించి అతణ్ణి తెచ్చి ఇక్కడ పెట్టాను. అతనికీ, మీకూ ఎంత అభిప్రాయ భేదాలున్నా సర్దుకుపోతాడనుకున్నాను. కానీ మీకు తెలీకుండా ఇలా స్వతంత్రంగా నిర్ణయాలు చేసి కంపెనీ పేరునే పాడుచేయ బోతాడనుకోలేదు. అయామ్ సారీ ఫర్ దిస్... ఇంకో మాట కూడా చెప్పాలి. రాత్రి మీరు అంత కోపంగా ఎందుకు వెళ్ళారో, నాతప్పేమిటో నాకేం అర్థం కాలేదు. అరుణ రావు పంపించాడని నా దగ్గరి కొచ్చింది. నేను ఇరవయి వేలు ఇస్తే, వాళ్ళిద్దరూ ఇవాళ మద్రాసు వెళ్ళి పోవాలనుకుంటున్నారట.

నాకు రావు పెళ్ళి చేసుకుని స్థిరపడతాడని నమ్మకంలేదు. అందుకనీ, నమ్మి అతని వెంట వెళ్ళొద్దు, నిదానంగా ఆలోచించుకొమ్మని తనకి నచ్చజెబుతున్నాను ... సరిగ్గా అప్పుడే మీరొచ్చారు ... మీరు అసలు వూర్నించీ వచ్చిన విషయమే నాకు తెలీదు ..."

"ఇంకేం చెప్పద్దు హరీ! నాకంతా అర్థం అయింది. రాత్రి నిజంగానే తొందర పడ్డాను. అయామ్ సారీ. చిన్నవాడివయినా నువే నయం. చక్కగా ఆలోచించి ప్రవర్తిస్తావు. నా ఖర్మ ఏమిటో, నువ్వు నన్ను, నా ఆశయాలని ఎంత బాగా అర్థం చేసుకుంటావో, నేను నిన్ను అంత ఘోరంగా అపార్థం చేసుకుంటుంటాను ఒకోసారి ... రావు రాగానే, నువే చెప్పేసెయి మళ్ళీ ఇక ఈ ఆఫీస్‌లో అడుగు పెట్ట నక్కర్లేదని ... వాడి ముఖం చూడాలంటేనే అసహ్యంగా ఉంది. కోపంలో నేనేం చేస్తానో."

"మీ స్నేహితుడు, ఆయన కూతురూ పోయారని, నన్ను మీరు పరాయివాణ్ణి చేశారు. ఇన్నాళ్ళయినా నా మీద పూర్తిగా నమ్మకం కలగలేదు మీకు. అందుకని, ఎప్పుడూ చెప్పాలని అనిపించని విషయాన్ని ఇవాళ చెబుతున్నాను. నేను మీకు చిన్నప్పుడు దూరమయిన చెల్లెలు రాజ్యం కొడుకుని. కనీసం మీకు ఇలా సంబంధం ఉన్నవాడినే అని తెలిస్తే ఈజీగా ఫీలవుతారేమోనని చెప్పాను. కానీ మీ మేనల్లుణ్ణి అని మీరు నమ్మినా నమ్మకున్నా 'గోరంత దీపం' నా ప్రాణం అని చెబితే నమ్ముతారా ?"

అతని మాటలేవీ పరశురాం చెవికెక్కటం లేదు. రాజ్యం ... రాజ్యం ... నా చెల్లెలు ... ఎప్పుడు విడిచి వెళ్ళింది నన్ను! ఆ రాజ్యం కొడుకా ఇతను ? కానిదే ఎందుకు చెబుతాడు. అవును. నేను తన మేనమామనే అని తెలిసి ఉండబట్టే నా కోపాన్ని, తొందరపాటుని ఇంత సహనంగా భరించాడు. మరొకడయితే తన ధాటికి తట్టుకోలేక పారిపోయేవాడే నాక్కనిపించకుండా! మంచివాడే! ఇన్నాళ్ళు ఎందుకు చెప్పలేదు నాకు ? అనుకున్నాడు పరశురాం.

ఆమాటే పైకి అన్నాడు

"మొదట్లో నా స్వశక్తి సహాయంతో మీ అభిమానాన్ని సంపాదించుకున్నాను. అందుకే చెప్పలేదు. తరువాత చెప్పాల్సిన అవసరమూ, అవకాశమూ రాలేదు," చల్లగా అన్నాడు హరిప్రసాద్.

మామా అల్లుళ్ళిద్దరూ ఒక్కటయి కబుర్లు చెప్పుకుంటూ, కాఫీలు సేవిస్తుండగా, ఫోన్ మోగింది.

ఇంటి నుంచీ కరుణ మాట్లాడుతోంది గాభరాగా.

"డాడీ! మీరేనా. వెంటనే వచ్చెయ్యండి. నాకేమిటో భయంగా వుంది అక్కయ్య ఎంత పిలిచినా పలకటం లేదు."

నోటమాట రాలేదు పరశురాంకి ముఖమంతా చమటలు పట్టేస్తున్నాయి. ఆయన పరిస్థితి గమనించి చేతిలోంచి ఫోన్ లాగినట్టే అందుకున్నాడు, హరి.

విషయం తెలుసుకుని, "నువ్వేం కంగారు పడకు. మేం ఇప్పుడే వస్తున్నాం" అని చెప్పాడు దృఢంగా.

41

అరుణ పోయి ఆరునెలలయింది. ఆ దెబ్బతో జబ్బుపడిన పరశురాం మళ్ళీ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. "చూశావా హరీ! నేనెంత మొండివాణ్ణో! ప్రాణానికి ప్రాణంలా ఉన్న మిత్రుడు పోతే ఒకసారీ, కడుపున పుట్టిన కూతురు పోతే ఇంకోసారీ హార్ట్ఎటాక్ వచ్చినా, చావునుంచీ తప్పించుకుంటూనే ఉన్నాను. ఫరవాలేదు. ఇలాంటి ఘోరాలు ఎన్నయినా చూస్తూ బతికేస్తాను," అంటుంటాడు హరితో

పరశురాం బలవంతం మీద హరి ఇల్లు ఖాళీచేసి, ఇక్కడికే మకాం మార్చేశాడు. అతనికిప్పుడు మునుపటంత ఒంటరితనంగా అనిపించటంలేదు. ఆఫీస్‌లో పరశురాం అనారోగ్యంవల్ల, బాధ్యత అంతా తన మీద పడినా శ్రమగా అనిపించటంలేదు.

ఉదయం తను ఎప్పుడు బయల్దేరినా కరుణ రెడీగా వుండి వెంట వస్తుంది ఆఫీస్‌కి. పరశురాం కొంచెం కోలుకున్నప్పట్నుంచీ కరుణ ఇంట్లో ఉన్నా ఉండనివ్వటంలేదు. "సంతోషంగా, ఏక్టివ్‌గా ఉండాల్సిన పిల్లవి. ఇంట్లో నా దగ్గర కూచుని మందకొడిగా అయిపోతున్నావు. వద్దు. వెళ్ళమ్మా ఆఫీసుకి. నలుగురితో కలిసి పని చేస్తుంటే హుషారుగా ఉంటుంది," అని తరిమేస్తాడు కూతుర్ని.

ఒంటరిగా పడుకుని గంటల తరబడి ఆలోచిస్తూ గడుపుతూఉంటాడు. ఒక్కొక్కసారి భోజనం కూడా చేయాలన్పించదు ఆయనకి. అలాగే ఉండిపోతాడు. వంట మనిషికి భయం పిలిస్తే ఏమంటారోనని

కొన్నిరోజులు ఇది జరిగేక గ్రహించుకుంది కరుణ. అప్పట్నించీ రోజూ మధ్యాహ్నం ఒంటిగంటకి ఫోన్ చేస్తుంది తండ్రికి భోజనం చెయ్యమని గుర్తు చేస్తుంది

"డాడీ! భోంచేశారా ?" అనడుగుతుంది

"లేదమ్మా" అంటాడు తండ్రి

"మీరు భోంచేసి నాకు రింగ్ చెయ్యండి అప్పుడు నేను భోంచేస్తాను" అంటుంది. ఆ మాటలు వింటే పరశురాం కళ్ళు నీళ్ళతో నిండినట్లు అవుతాయి 'పిచ్చిపిల్ల! ఈ వయసుకే ఆరిందా అయిపోయింది' అనిపిస్తుంది అతనికి "ముసలివాణ్ణి అయాక, కూతురే తల్లిలా అయిపోయింది నాకు" అనుకుంటాడు


కరుణ సాయంత్రం నాలుగింటికి వచ్చేస్తుంది ఒక్కతే. తండ్రి కంపెనీలో కాఫీ, టిఫినూ తీసుకుంటూ, ఆ వేళ ఆఫీసులో విశేషాలన్నీ వల్లిస్తుంది విశ్వమూర్తి సేకరించి ఉంచిన కొన్ని వందల పుస్తకాలు హరిప్రసాద్ వెంట పరశురాం ఇంటికి వచ్చాయి పరశురాంకి పుస్తకాలు చదవటం మొదటి నుంచీ లేని అలవాటు ఇప్పుడు ఆలోచనలు, గత స్మృతులతో విసుగు పుట్టినప్పుడు పుస్తకాలే తోడవుతున్నాయి

హరి ఇల్లు చేరేటప్పటికి ఏ పది గంటలో అవుతుంది, మామూలుగా. ఒక్కొక్కసారి అంతకు పయిన కూడా. ఎప్పుడయినా కొంచెం త్వరగా వచ్చిన రోజు, ఆదివారాలు పరశురాంకి కావలసినంత కాలక్షేపం. కొత్తగా పుస్తకాలు చదవటం అలవాటు చేసుకున్న హైస్కూలు అబ్బాయిలాగ చర్చిస్తాడు పరశురాం తను చదివిన విషయాలని హరితో. అతని అభిప్రాయాలు చెప్పమంటాడు

ఒక్కొక్క రోజు కరుణనీ, హరినీ దగ్గర కూర్చోబెట్టుకుని తన చిన్ననాటి కబుర్లు ఎన్నో చెబుతాడు పరశురాం హరితోనూ అలాగే చెప్పిస్తాడు. "అయ్యో! నా ముద్దు చెల్లెలు ఇంతటి అన్నయ్య ఉండగా అన్నిబాధలు పడిందా" అని నొచ్చుకుంటాడు.

కరుణ "మాస్టారు" అని పిలవటం పరశురాంకి నచ్చలేదు. మాస్టారేమిటమ్మా. అతను మీ మేనత్త కొడుకు. చక్కగా 'బావా' అని పిలువు" అని నేర్పాడు. కొత్త పిలుపు ఇద్దరికీ ఇంకా అలవాటు అవలేదు పొరపాటున అప్పుడప్పుడు 'మాస్టారు' అంటుంది అరుణ ఒక్కొక్కసారి 'బావా' అంటే తననే అని గుర్తులేక పలుకడు హరి, రెండోసారి పిలిచేదాకా.

(ఇంకా ఉంది)



ఆశాకిరణం

వారణాసి ప్రసాదరావు

చుట్టూ చీకటి... చిక్కని స్తబ్దత...!

మధ్యగా చీల్చుకుపోతున్నదో వెలుతురు పుంజం!

జనతా ఎక్స్‌ప్రెస్‌లో. జోగుతున్న ఓ ఫస్ట్‌క్లాస్ కంపార్టుమెంటులో.. భౌతిక జీవ రసాయన శాస్త్రాల్లో టెక్సాస్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్స్ పొందిన ప్రొఫెసరు కిరణ్ ముప్ఫయ్యేళ్లకు కొద్దిగా పైబడినవాడు నిస్తేజంగా... నిర్వికారంగా చూస్తోన్న అతని కళ్లు వుండీలేనట్టే. అతను చూస్తోంది చీకటిని

కరుణ శ్రీమంతుని కూతురు. సహజ సిద్ధమైన గర్వం అహంకారం ఆమెకు తెలియవు. అందుక్కారణము ఆమె తన శ్రీమంతుడైన తండ్రి యింట పెరగకపోవడమే. కరుణ. తన ప్రగతికి సోపానమైన కరుణ...!

ఎక్స్‌ప్రెస్ చైతన్యానికి ప్రతీకలా జడత్వానికి బద్ధశత్రువులా దూసుకుపోతోంది.

స్తబ్దమైన కిరణ్ మెదడులో పెను ప్రభంజనం..! ఎన్ని కలలని...! ఎన్ని ఆశలనీ..! ఏమయినవన్నీ ?

భవిష్యత్తు గతంలమధ్య వారధి ఎంత భయానకమైనది..!

భగవాన్ ఎంత నిర్దయుడవి... కేవలం రసాయనిక సంఘటితమైన ఈ దేహంలో యిమిడ్చిన మనస్సనే శూన్యానికి ఎంత బలమిచ్చావ్. ఈ బలం ముందు కేవలం భౌతిక శక్తి ఏపాటిది...!

ఓ మనోశూన్యమా... నీవే దేవుడివా? దేవుడివయితే నిన్ను దేహీ అనడంలో మాకేం ఒరుగుతుందయ్యా..!!

* * *

శ్రీ వెంకటరమణ ధనికుల్లో ధనికుడు ఇన్‌కంటాక్సు లక్షల్లో చెల్లించే వ్యక్తి. ధనాన్నీ, పరువునీ కాపాడుకోవడానికి ప్రాణాలు సైతం

ఒడ్డేయగల శ్రీ వెంకటరమణ లీలావిలాసాలకై వేసవి విడిదిలాంటిది ఉత్తరాంధ్రలోని తనకున్న కొబ్బరితోటలమధ్య ఒదిగివుంది.

అక్కడి బోట్‌హౌస్ వినోదాల ఫలితం తోటమాలి కుమార్తె తల్లి కావడం... ఈ లోకాన్ని విడిచిపెట్టడం... నాటకీయంగా జరిగినదంతా కేవలం సూత్రధారిగా చూస్తూ మిగిలిపోయిన తోటమాలి రంగయ్య తోట యజమానిగా చేయబడటం జరిగిపోయిన గతం ..!

విశాలమైన కొబ్బరితోటలు, సెలయేటి తిన్నెలు అల్లంత దూరాన నాగావళి దరహాసాలు!

ప్రకృతిలో పుట్టి పెరిగిన కరుణకు పట్నవాసపు తళుకు బెళుకులు అంతగా తెలియవు. తెలిసిందల్లా సెలయేటి గలగల. .నిండుచంద్రుడి మిలమిల!

పదేను సంవత్సరాల కరుణ యవ్వనపు జిగిబిగి మాసేందుకు ఎవరి కళ్లయినా అదృష్టం చేసుకుని వుండాలి.

పట్నంలోని కాలేజీలో చేరినా తాతయ్యా అన్నప్పుడా తాత— పొత్తిళ్ల బిడ్డగా చూసుకున్న రంగయ్య— తన ఎదుట వున్నది ఆ బిడ్డేనా అన్న సంభ్రమంతో చూసి నిట్టూర్చాడు. నిజమే కాలం తనదికాదు.

కరుణ కాలేజీలో చేరింది.

అక్కడ .. ఆ వాతావరణం కొత్తగా అదోలా అనిపించ సాగింది.

నిజమే. అవధులు లేని ఆ లోకమెక్కడ .. నాలుగ్గోడల కాలేజీ ఎక్కడ . కానీ .. నల్ల మబ్బుల్లో మెరుపుతీగెలా.. నడివేసవిలో హిమశకలంలా అతను...!!

అవును. అతనంటే...ఏమో. !

అతనేం మాట్లాడినా అమృత ప్రాయం! ఏంచెప్పినా మురళీరవం! చివరికి— అతని కదలిక ..అతని చూపు...ఆ స్పర్శ.. కనీసం ఆ తలపు చాలు తన స్త్రీత్వపు అంతరాంతరాల్ని పులకింప చేసేందుకు.

లెక్చరర్ కిరణ్ అంటే తన కెందుకంత ఇష్టం...!?— ఆ ప్రశ్నకు జవాబుకోసం ఎన్ని వెన్నెల రాత్రుల్ని ఖర్చు చేసిందో.. ఉహుఁ. చివరికి తెలిసిందొకటే— కిరణ్ తన ప్రాణం! తన ప్రాణం పేరు కిరణ్!!

కుసుమించిన ఆ యవ్వనం ఓ నందనవనం —అందులో తామిద్దరూ.

ఒంటరి! ఆ ఒంటరిలో ఒకరి కొకరు!

అంతలో అనుకోని గ్రీష్మంలో ఆ సంఘటన...

కాలేజీ గోడల మీద నిర్చిన తమ 'ప్రేమ'— ఫలితం... ప్రయివేట్ కాలేజీ నుండి విద్యార్థిగా తను, అధ్యాపకుడిగా కిరణ్ తప్పుకోవడం జరిగింది!

కరుణా...!?

ఒడిలో. . లేతకొబ్బరి మీగడ తినిపించిన తాత చేతిలోని కొబ్బరి ముట్టకు మౌనంగా జవాబు చెప్పింది కరుణ.

అందమైన ఆ కళ్లలో... మెరుస్తోన్న హరివిల్లు! ఆ మోములో కనిపించిన నిశ్చయం రంగయ్యను ఓ క్షణం చకితం చేసాయి. ముదిమిని పడ్డ రంగయ్యను తన ఎదుటనున్నది తన చిన్నారి కరుణకాదని మరో సారనుకున్నాడు.

'పాపా నీ యిష్టం... కానీ —'

కరుణ అతన్ని చెప్పనీయలేదు.

కిరణ్... కిరణ్... కరుణ గొంతు కోటి వీణలై మ్రోగింది.

ఏడీ... ఎక్కడ నా కిరణ్...!

ఓ నెల ప్రపంచమంతా శూన్యమనిపించాక కిరణ్ నుంచి వచ్చింది లేఖ!

రీసెర్చి స్కాలరుగా యూనివర్శిటీలో చేరినట్టు. అతని లక్ష్యం ఒక్కటే. అందుకోసం అహరహమూ శ్రమించాలి. కానీ ఆ సంవత్సరంలో అతను తెలుసుకున్నదొక్కటే—శ్రమకన్నా డబ్బుకే విలువున్నదన్న పాయింటు!

తన పరిశోధనా వ్యాసాలవల్ల తన ప్రతిభా పటిమ అంచనా వేయబడినాక — టెక్సాస్ యూనివర్సిటీచే ఆహ్వానించబడ్డాడు. ఇంకో క్షణం ఇక్కడుండకూడదు. ఇంకో క్షణం వృధా కారాదు. ఒకరి వున్నతిని చూసి సహించలేని.. ఒకరి విజ్ఞాన శేముషిని ఓర్వలేని కనీసం గుర్తించ లేని ఈ సంఘం తన కొద్దు చివరికి తమ 'ప్రేమ'ను పరిహసించగలిగే ఈ సొసైటీ తన కక్కర్లేదు!

కరుణకు గాలి స్తంభించినట్టయింది!

నిజమేనా...

నిజమే తప్పదుకూడ.

ఆ క్షణం తన ఎదుట వున్నది తను పరవశించే ప్రేమమూర్తి కాదు విజ్ఞానం మూర్తీభవించిన ఓ రూపం!

కరుణ ఏడ్వసాగింది కన్నీరు రాకుండా! నవ్వింది మోహంలో వెలుగు లేకుండా.

తప్పదు రెండేళ్ల దూరం!

ఐదెకరాల కొబ్బరితోట కిరణ్ విజ్ఞాన యాత్రకు సాయం చేసింది.

భౌతిక జీవరసాయన శాస్త్రాల్లో అతి కీలకమైన పరిశోధనలు చేసాడు కిరణ్! మనిషి సమస్త జీవ వ్యాపారాలకూ, భావావేశాలకూ కీలక కేంద్రమైనట్టిది మెదడు. అది పరిపక్వమైనదై సజావుగా సాగితేనే మనిషి మనుగడ. ప్రపంచంలో కోట్లాది మంది మెదడు కొంచెం గానో పూర్తిగానో లోపభూయిష్టమై బ్రతుకులు దుర్భరం చేయబడిన వారున్నారు. కొన్ని లక్షల విషయాల్ని ఆకళింపూ... నిక్షిప్తం చేసుకోగలిగే ఆధునిక కంప్యూటర్ కూడ మానవ మేధ ముందు దిగదుడుపే. అందుకే ఆ మేధానిర్మితిలో ఏ లోపాన్నయినా సవరించేందుకు అతి సంక్లిష్టమైన జీవధాతు నిర్మాణాన్ని కృత్రిమంగా సాగించి... వీలయితే ఆ నిర్మాణ ప్రక్రియనీ, సంఘటననీ, సమన్వయాన్నీ మరింత విస్తృతమైన కంప్యూటర్‌తో సాధించగలిగితే . లేదా ఆ కంప్యూటర్ ఆవశ్యకతనే లేకుండా చేయగలిగితే .!

అహరహమూ సాగించిన పరిశోధనల్లో రెండేళ్లు రెండు క్షణాల్లో గడిపేసుకున్న కిరణ్ పూర్తిగా అలసిపోయాడు.

ఏ మేధా వైకల్యాల్ని తొలగింప జేయగలి? పరిశోధనలకు పూనుకున్నాడో ఆ మేధ విపరీతమైన గ్లానికి తనయినాక రిలాక్సయి చూసుకున్నాడు

ఆ సరికి తన ప్రతిభకు గుర్తింపుగా డాక్టరేట్స్ ఇవ్వబడినయి స్టేట్సులోని కాలిఫోర్నియా, న్యూయార్కు విశ్వవిద్యాలయాలే కాదు మరో విదేశంలోని ఆక్స్‌ఫర్డు కూడ ఆచార్య పదవుల గౌరవం ప్రకటించేయి!

విచిత్రం కళలకు కాణాచి 'రత్నగర్భ' నుండి మాత్రం ఆ ఆహ్వానంలేదు. కానీ మరో విచిత్రం తను అక్కడివాడు! కరుణ తనది ..!

రెండువేల మైళ్లదూరం నుండి ఉత్తరాల్లో కనిపిస్తూ ధైర్యాన్నీ ప్రోత్సాహాన్నీ యిచ్చిన కరుణ ఇక ముందు ఒంటరిది కాదు! అనంత జలరాశినీ ... ఆకాశాన్నీ అధిగమించి వచ్చిన ఆ రోజు

వసంతం చిగురేసింది మళ్లీ!

సెలయేళ్లు స్వాగతమిచ్చాయి!!

కౌగిట్లో ఒదిగిపోయింది కరుణ.

కరుణా ఇక్కడి వ్యవస్థ విధానం నేను అడ్జస్టు కాలేనిది ఇక్కడి సమాజం గానీ, చివరికి ప్రభుత్వంగానీ నా ఔన్నత్యాన్ని గుర్తించలేనిది. అందుకే మనం వెళ్ళిపోవాలి! శాశ్వతంగా! నేనొచ్చిందందుకే.

నీ అందమైన కళ్లు నయాగరాని చూసి చెమర్చాలి

లిబర్టీ స్టేట్యూను చూసి విప్పారాలి ..

హాలీవుడ్ డిస్నీలాండ్ మన స్వప్నాల్ని నిజం చేయాలి మిన్నంటే అంతస్తులు . . ఆ వైభవం ఓహ్ .! అందుకే — కరుణ ఆ వాక్ప్రవాహంలో కొట్టుకుపోలేదు స్థిమితంగా చూసింది. తలదించుకుంది!

ఆ స్థిమితంలోని 'నిజం' నిజంకాదని కరుణ కొన్ని నెలల్లోనే తెలుసుకుంది. ఆ నెలల్లోనే తన బాధ్యత తీరిన తాతయ్య నిష్క్రమించాక కరుణ స్వేచ్ఛగా నిట్టూర్చింది!

మిగిలిన ఆ ఐదెకరాల తోట కరుణా కిరణ్‌ల దాంపత్య జీవితంలోని మధురిమల్ని చవి చూపాక —

ఆ క్షణం గుండెలనిండుగా రోదించింది. తప్పదు ఎంతయినా మాతృభూమి!

కరుణ విషయంలో తప్ప మరో సెంటిమెంటు లేని కిరణ్ నెమ్మదిగా అనునయించాడు.



నూతన యవ్వనం పొందండి ! సంతానవంతులు కండి. చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి. హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్కలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టుద్వారా చికిత్స కలదు.

"క్యాంపులు" :— ప్రతి ఆదివారం 'భీమవరం' షణ్ముఖ లాడ్జిలో ఉదయం 8 గం. నుండి సాయంత్రం 6–30 గం. వరకు. ప్రతినెల 1 మరియు 16 తేదీలలో 'రాజమండ్రి' హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం నుండి రాత్రి 9 గం. వరకు.

డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేద భిషక్,

సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్, పార్కురోడ్, *గుడివాడ*-521301 ★ ఫోన్స్ : 522 & 540.

నిరోధ్‌తో...
మలి బిడ్డ పుట్టేముందు,
తొలి బిడ్డ అవశ్యకతలను
నిశ్చింతగా తీర్చుకోండి



మీ బిడ్డకు తగినంత
అనురాగం, శ్రద్ధ.
పరిరక్షణతో
వృద్ధిలోనికి తీసుకు
రావలసింది మీ
ప్రథమ కర్తవ్యం
దీనికి తగినంత ఆర్థిక
స్తోమత అవశ్యం
తొలి బిడ్డ అవశ్యకత
లను తీర్చేలోపల మలి
బిడ్డను కనటం అంత
శ్రేయస్కరం కాదు
ఈ ప్రత్యామ్నాయాన్ని
నిరోధ్ మీకు
సమకూర్చగలదు.



నిరోధ్ వాడండి
సుఖప్రదమైన, నిశ్చింతయైన
వైవాహిక జీవితానికి

డిస్ట్రిబ్యూటర్లు బ్రూక్ బాండ్ లిప్టన్ హిందూస్థాన్
లీవర్ ఐ టి సి, టాటా ఆయిల్ మిల్స్
యూనియన్ కార్బైడ్ ఐడిపిఎల్ స్మిత్ స్టాని స్ట్రీట్
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్
పెట్రోలియం మరియు అరసన్ మ్యాచ్ ఇండస్ట్రీస్

davp 83/222

ఆ శా కి ర ణం

ఆ రోజే – ట్రెయిన్‌లో బొంబాయి ప్రయాణం !

అక్కడినుండి పసిఫిక్ ఆవల అమెరికా !!

* * *

కరుణా .

పిచ్చిగా అరిచిన కిరణ్‌ను ఉలిక్కిపడి చూసింది కరుణ... !

ముగ్ధమోహనంగా తెల్లగా మెరిసిపోయే కరుణ... !

ఆ ప్రశాంతతలో డిస్టర్బ్ అయిన కరుణ అడుగుతోంది. . ఏమండీ ఏమయిందండీ... !

నతింగ్... నతింగ్ కరుణా ప్లీజ్ పడుకో.

కరుణ నవ్వింది.

ఆ నవ్వులో అర్థం కిరణ్‌కు తెలుసు !

చివరిసారిగా చెప్పివస్తానని తన చిన్ననాటి గురువు, ఆత్మీయులయిన వారింటికి వెళ్లివుండక పోతే...ఆ సాయంత్రం కుంభవృష్టి లేకుంటే... తనకోసం... చీకటిని ఎదిరిస్తూ తనకోసం రాకపోయివుంటే.. తమ కుటీరం ఫెన్సింగ్ వెదురుబొంగులు జారిపడిన కరుణ కళ్లను బలితీసుకోకుండా వుంటే .. వుంటే. .

అనంత గగనంలో... వెండిమబ్బుల్లో తమ స్వప్న సామ్రాజ్యంలో విహరిస్తూవుండేది.. వుండేది ! !

ప్రభుత్వాసుపత్రులు ... పేరు పొందిన ప్రయివేట్ క్లినిక్‌లూ చేతగానివైనాయి. తమ అశక్తతని నవ్వుతూ ఒప్పుకొన్నాయి !

కానీ

అక్కడ – తప్పకుండా నయమవుతుందట... ! తమ జీవితాలకు వెలుగునిస్తుందట !!

ఒక్కటే... ఆ ఒక్కటే ఆశాకిరణం !

ఆ ఆశాకిరణమే సోంపేటకు దారి చూపుతోంది !

ఎక్కడిదా సోంపేట .. ? !

ఉత్తరాంధ్రలో ఓ చివర – వెనుకబడిన శ్రీకాకుళంజిల్లాలో ఓ మూల... అన్నివిధాలా వెనుకబడిన ఆ ప్రాంతం అనేక రుగ్మతల అనేక జాఢ్యాల పరివేష్టితం ! అమాయక కూలినాలి జనం...ఆ జనంపై పెత్తందార్లు కొందరితో... బెంగాల్ బే ఒడ్డున ఓ మూలగా అభివృద్ధికి ఆమడదూరాన్నున్న ఆ వూళ్లో...

కొన్నివేల మైళ్ళ దూరంలో వున్న కెనడా దేశపు సౌభ్రాతృత్వం సహకారంతో డాక్టర్ ఆర్. బెన్‌గెల్లిసన్ అధినేతృత్వంలో కొన్ని లక్షల మందికి నేత్రదానం చేసివున్న అంధుల పాలిట కల్పతరువు ఆరోగ్యవరం వెలసి వుంది !

అలాంటి అక్కడ తిష్టవేసుకున్న ఆధునిక వైద్య విజ్ఞానం తన కరుణకు దృష్టి ప్రసాదించబోతుందా... వండర్ ! రియల్లీ వండర్!! కిరణ్

ఆలోచనలు క్రమంగా నెగటివ్‌ఫాలో నుండి పాజిటివ్ ఫాలోకు మారుతున్నయి !

కరుణ కళ్లకు ఆపరేషన్ చేయబడింది.

1911 వ సం.లో ఆ పల్లెల్లోని రోగార్తులకు వైద్య సౌకర్యాలను ప్రసాదించే 'ఆరోగ్య వరం'గా మొదలయి 1959 వ సం.లో కంటి ఆస్పత్రిగా రూపుదాల్చింది. అలా...నాటి నుండి నేటికి– అత్యంత ఆధునిక శస్త్రచికిత్సా పరికరాలతో అతి సంక్లిష్టమైన కంటి ఆపరేషన్లను సైతం సమర్థవంతంగా నిర్వహించగలిగే స్థాయి కెదిగి... అనేక దేశాల... మతాల స్వచ్ఛంద సంస్థల నుండి విరాళాలనందుకుంటూ పురోగమిస్తోంది

అంతేకాదు... తాము పుట్టి పెరిగిన ఈ విశ్వమెటువంటిదో చూసుకోలేని లక్షలాది దురదృష్టవంతులయిన నిరుపేద అంధులకు దృష్టిని ప్రసాదించేందుకు . 'ఆపరేషన్ ఐ సైట్ యూనివర్సల్' ప్రణాళిక సిద్ధం చేయబడింది. ఆ ప్రణాళిక తన మహత్తర లక్ష్యసాధన దిశగా.. ఆ ప్రాంతానికి [సోంపేట] సుదూర పరిధిలో గల అనేక మారుమూల పల్లెల్లోనూ, గిరిజన గ్రామాల్లోనూ ఐ కేంప్సు నిర్వహిస్తోంది ! కొన్నివేల .. లక్షల చీకటి నయనాల్లో వెలుగును నింపుతూ ఇంకా !

డా. జాన్‌కోప్లెయి [అప్పటి ప్రధాన వైద్యులు] చెప్తోన్న అనేక విషయాల్ని మైమరచి వింటోన్న కిరణ్ కదంతా స్వప్నంలో జరిగినట్టనిపిస్తోంది ! ఏ గడ్డపై పుట్టి తాత్కాలిక పరిస్థితులకు విసిగి తన జ్ఞానసంపదను ఏ పశ్చిమ దేశాల్లో వెదజల్లేందుకు సిద్ధమయ్యాడో ఆ పశ్చిమ దేశాల వారే అనేక సంవత్సరాల క్రితమే.. ఆ గడ్డకు వచ్చి కనీస అవసరాలు కూడ తీరని... తీర్చలేని ప్రదేశాల్లో హేమ్‌లెట్ లాంటి ఈ ప్రాంతంలో కాలు మోపారు ! వారి ఏకైక లక్ష్యం ...? మానవ సేవ !

మరి తనో ...

నిరంతరం–అంతర్బహిర్సంఘర్షణల్లో . . అజ్ఞానం పేదరికపు సమ్మెట పోటుల్తో చితికిన జనంనుండి వాటి కతీతమైన తావు కోసమై వెతుక్కుంటూ పారిపోతున్నాడు !

కోట్లాది మనో వికలుర బారినుండి దూరంగా తప్పించుకుపోతున్నాడు. ఆ దేశాలే తన లక్ష్యమా... ?!

* * *

అతి క్లిష్టమైన ఆ కంటి ఆపరేషన్ నిర్వహించబడిన తర్వాత రెండు వారాల నిశీధి నుండి బయటపడబోతోంది కరుణ !

కిరణ్ ...నీవే కనబడాలి ముందుగా !

కట్లు నెమ్మదిగా విడిపోయాక కళ్లు తెరిచి చూడబోయింది కరుణ. కళ్ల ముందర తెల్లగా ..మరింత తెల్లగా ఆ ఆకారం కళ్లను నెమ్మదిగా స్పృశిస్తూ.. !

కరుణా నీ దృష్టి కారకులు వీరే – వెనుక నుండి చెప్పిన కిరణ్ ముందుకు వచ్చాడు. అప్రయత్నంగా నమస్కరించింది కరుణ. అశ్రుపూరితాలయిన ఆ కళ్లనుండి చిందిన రెండు జలముత్యాలు డా. కోప్లెయి పాదకుసుమాలుగా పల్లవించాయి !

నెమ్మదిగా అన్నారాయన 'గాడ్ బ్లెస్ యూ !'

ఆ మరుక్షణం–ఆ రెటీనా నెమ్మదిగా కిరణ్ ప్రతి ఫలించాడు !

కరుణ తన రూపాన్ని కిరణ్ కళ్లలోంచి చూసుకొంది !

ఆ ఆనందానుభూతినీ...ఉద్వేగాన్నీ విడమర్చడానికి భాషన్నది లేదు !!

* * *

హాస్పిటల్ వెనుకనున్న గార్డెన్‌లో –

ఆహ్లాదకరమైన వాతావరణం... ! ప్రశాంతత పవిత్రత నెలకొన్న ఆ ప్రదేశం కనులకింపుగా...గుండెనిండుగా వుంది.

నయాగరా – నయగారం

లిబర్టీ – ఠీవి

మొనాలిసా – సౌందర్యం

డిస్నీలాండ్ – కృతిమ స్వప్నం !

హు! కరుణా నీవెంత అదృష్టవంతురాలివి. కాదు కాదు నేనే. ఏవేవో అనుకున్నాను. ఆ 'కేయాన్'లో ఏవేవో ఊహించుకున్నాను. కానీ ఆ 'అనుకున్నదీ'...'ఊహించుకున్నదీ' గెరసొప్పలోనూ వుంది !

కోణార్క...అజంతా శిల్పాల్లోనూ వుంది!

ఆంధ్రపత్రిక

చందా వివరాలు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా
1 మాసం	15–40	17–30
3 మాసములు	46–20	51–90
6 మాసములు	92–40	103–80
1 సంవత్సరం	184–80	207–60

తెల్ల మచ్చలకు చికిత్స



తీవ్రమైన ఒక పరిశోధన తరువాత తెల్ల మచ్చలను బాగు చేసేందుకు గాను మా మందు కనిపెట్టబడింది చికిత్సను గనుక పూర్తిగా పొందుతే మచ్చల రంగు మారి శరీరానికి మునుపటి రంగు తిరిగి వస్తుంది జబ్బు మొదళ్ళలో నుండి కూడా పూర్తిగా నయమౌతుంది మీరు నిరాశ చెందినట్లయితే తప్పకుండా ఈ చికిత్సను పొందండి మా చికిత్సను పూర్తిగా పొందినట్లయితే ప్రచారంకై ఒక ఫైల్ ఉచితంగా ఇవ్వబడుతుంది రోగుల వయస్సుతో సహా జబ్బు పూర్తి వివరాలను వ్రాయండి

దాంపత్య జీవితాన్ని ఆనందించండి




బాల్యంలో చేసిన పొరపాట్లకు లేక మరి ఏ ఇతర కారణాలకు గాని లోనై సిగ్గుతో మీ బలహీనతను ప్రదర్శించలేక దాంపత్య జీవితంలో ఎటువంటి ఆనందభరితమైన సుఖాన్ని అనుభవించలేక పోతున్నారా అయితే రహస్యమైన మీ జబ్బు యొక్క పూర్తి వివరాలను వ్రాయండి దాంపత్య జీవితంలో గల నిజమైన సుఖాన్ని అనుభవించేందుకు సలహాలను పొందండి

తెల్ల వెంట్రుకలు మరియు వెంట్రుకలు రాలిపోవుట

జుట్టుకు డై చెయ్యనవసరం లేదు మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్ల వెంట్రుకలు మామూలు నలుపు రంగులోనికి మారి స్థిరంగా నిలుస్తాయి జుట్టు రాలిపోకుండా కాపాడి జుట్టు రాలిన ప్రదేశాన కొత్త జుట్టు వస్తుంది. ఇది మెదడుకు చల్లదనమిస్తుంది ఒక కోర్సులో 3 సైల్స్ ధర రూ 35/- పోస్టేజి మరియు ప్యాకింగ్ అదనం

SHYAM AYURVED BHAVAN (AP)



ఇటీవల తెలుగు సాహితి (ఢిల్లీ) వారు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును అందుకోవడానికి వచ్చిన డా. రావూరి భరద్వాజని సన్మానించారు. కేంద్రమంత్రి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య తెలుగు సాహితి తరపున శ్రీ రావూరి భరద్వాజకి మొమెంటోని అందజేస్తున్న దృశ్యం. డా. ఐ. పాండురంగారావునికూడా చిత్రంలో చూడవచ్చు.

ఆ శా కి ర ణం

బృందావన కాశ్మీరాల్లోనూ ఒదిగివుంది! అంతేకాదు... చరిత్ర కెక్కిన శిథిలాల్లో... చివరికి శ్రమైక జీవుల్లోనూ వుంది. అందుకే.. అందుకే — ఆవేశంగా చెప్తోన్న కిరణ్ ను విచిత్రంగా చూసింది కరుణ. చిత్రంగా కను రెప్పల్ని కదిలించింది!

ఆ కదలిక అడిగిన ప్రశ్నకు కిరణ్ అధరాలు బదులు చెప్పాయి!! ★


అంకితం

లక్షలాది బ్రతుకుల్లో వెలుగు నింపిన డా. బెన్‌గెల్లిసన్ దంపతులు మరియు డా. కోప్లాయి దంపతులకూ, (అ, ఆ లకు ముందు 'వికలమ'యిన ఓ చేయి తనవలన ఈనాడు 'కలమై' తనగురించి వ్రాస్తోన్న దనే విషయం డా. గెల్లిసన్‌గారికి తెలియక పోవచ్చు) ఇంకా... నాలాంటి ఎందరో ఉన్న "నా దేశం"లోని కొందరే వున్న "కిరణ్"లకు.


—రచయిత

బాదల్ ఫ్యానులు


చల్లని పవనాల ప్రశాంతతకు



దీప్ డీలక్స్




దీప్



ప్రిన్సెస్

ప్రముఖ ఫ్యాన్ డీలర్లందరివద్ద లభించును

Jaisons/AMA/18/84 TEL



20-4-1984 శుక్రవారం మొదలు 26-4-1984 గురువారం వరకు

♈ మేషం: సుఖ శాంతులకు లోపం లేని వారం. రాజకీయంగా మేలు జరుగుతుంది. ఆదాయంలో అభివృద్ధి గలదు. బంధు మిత్రులతో సన్నిహిత సంబంధాలు అభివృద్ధి నందగలవు. స్త్రీలకు: ఉద్యోగ వృత్తులందు ప్రగతి, శుభ కార్య తత్పరతకు అవకాశం గలదు.

♉ వృషభం: నూతన విషయాలు గ్రహింపగలరు. మిత్ర వర్గం మూలాన లాభించే అవకాశం గలవారం. మీ శ్రద్ధాసక్తుల మూలాన ఒకానొక విషయంలో అనుకూలత ఏర్పడుతుంది. అవకాశ వాదులను మాత్రం దాపునకు రానీయకండి స్త్రీలకు: ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. ధన లబ్ధి గలవారం.

♊ మిధునం: లలిత కళావకాశాలు లభిస్తాయి, తద్వారా ధనాదాయమున్నది. పత్రికా ప్రకటనం, చిత్ర నిర్మాణాలకు సదవకాశాలు లభిస్తాయి. గృహ నిర్మాణ కార్యక్రమం కొందరు చేపడుతారు. గృహ ప్రవేశం కొందరకున్నది. స్త్రీలకు. నాలుగు విధాలా ధనలబ్ధి, యత్న కార్య సిద్ధి.

♋ కర్కాటుకం: పొరుగూరికి పోయే ప్రయత్నాలు కొందర విషయంలో చెప్పదగిన అంశం. ప్రత్యర్థులతో గొడవలు రావచ్చు. స్తోత్ర పాఠకులను దాపునకు రానీయకూడని వారం. నూతనాంశాలు గ్రహిస్తారు. స్త్రీలకు: రాజకీయంగా మేలు చేకూరటం, వివిధ వస్తువులు సేకరించుకొనుటకు అవకాశమున్నది.

♌ సింహం: నూతనాంశాలు గ్రహిస్తారు. స్త్రీల మూలంగా యిబ్బందులేర్పడుతాయి. ప్రతిభ రాణించే అవకాశం ఉన్నది. పెద్దల మూలాన మేలు చేకూరుతుంది వస్తు సేకరణకు అవకాశాలున్నాయి. రాకపోకల్లో వస్తువులు పోగొట్టుకోగలరు. స్త్రీలకు: ప్రముఖుల పరిచయం ఏర్పడుతుంది. ఆదాయమున్నది.

♍ కన్య: దూర ప్రయాణావకాశాలు, కళారంగాన ప్రసిద్ధి, నూతనాంశాలు గ్రహించటం, అమూల్య వస్తు సేకరణకు అవకాశం, భూ సంపద అభివృద్ధి నందించుకొనే మార్గం, రంగస్థలమందు నటనా ప్రసిద్ధి, ఏర్పడే అవకాశాలు కొందరకు చెప్పదగిన అంశం. స్త్రీలకు: దూర ప్రాంతాలకు ప్రయాణించే అవకాశాలు, నూతన మిత్ర సంపదాభివృద్ధికి అవకాశం గలవారం.

♎ తుల: రాజకియంగా మీరు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు రానున్నవి. విరోధి వర్గం వారి హడావుడి అధికం కానున్నది. అసాధ్యమైన వ్యవహారంలో తల దూర్చవలసి రావచ్చు, జాగ్రత్త! స్త్రీలకు: నూతనాంశాలు గ్రహిస్తారు. పత్రికా ప్రకటనయందు, రచనా విధానమందు మీకు మేలున్నది

♏ వృశ్చికం: పత్రికా రచనయందు గాని, గ్రంథ కర్తృత్వమందు గాని, వ్యాపార విస్తరణయందు గాని, గృహ నిర్మాణ కార్యక్రమమందు గాని మీకు అనంతమైన మేలు చేకూరుతుంది. ఇటీవల పోగొట్టుకొన్న వస్తువుల భోగట్టా తెలిసికొంటారు. స్త్రీలకు. వివిధ రంగాలలో మేలు చేకూరుతుందని గ్రహించండి.

♐ ధనుస్సు. ఇటీవల మీతో విభేదించి పోయిన వారు మరలా యింటికి రానున్నారు. వస్తువులు అధిక వెలకైనా కొనక తప్పదు. నూతన వ్యక్తులతో కూడ పరిచయమేర్పడుతుంది. శుభ కార్య విషయాలలో తర్జన భర్జనలుంటాయి. స్త్రీలకు. ఉద్యోగ రీత్యా మీకు మేలు చేకూరుతుంది.

♑ మకరం: గ్రహించండి. పెద్దల వలన జరుగవలసిన పనులు సులువుగా సానుకూలం కాగలవు. పెద్దల వలన ధనాదాయం, ఆలోచనానుకూలత, చెకూర గల వారం. 'బుధగురు' వారాలందు అనుకొనని విధంగా మేలు చెకూరుతుంది. స్త్రీలకు రాజకీయంగా, రచనా విధానం మూలంగా, మేలు చేకూరుతుంది.

♒ కుంభం: నూతన మిత్రులు చేరుతారు, నూతనాంశాలు గ్రహిస్తారు. ఆశించినట్లే గృహ మార్పు సంభవం. అనుకొన్నట్లే వ్యాపార లాభ సంసిద్ధి. 'శని' వారం సర్వానుకూలంగా ఉన్నట్లు గ్రహింపగలరు.

♓ మీనం: ప్రయత్నించిన కార్యమందు జయమున్నది. బంధు మిత్రులతో కలయిక చెప్పదగిన అంశం సూర్యరశ్మికి మంచు విడి విడినట్లు, యిటీవలి యిబ్బందులను దాటుకోగలుగుతారు. వ్యాపారమందు లాభించే మార్గమున్నది చుట్టుప్రక్కల వారి నిగమనించి మెలగటం న్యాయం. స్త్రీలకు: ధన లాభం, కొందరకు ఉద్యోగ రీత్యా 'ప్రమోషన్', బంధు ప్రీతికి అవకాశం గలవారం, గ్రహించండి.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి*

వ్యక్తిగతం



బాబ్ ధాక్కర్ వయసు 22 బరువు 447 పవునుల చిల్లర ఛాతీ 58 అంగుళాలు, నడుము 54 అంగుళాలు, ఎత్తు 6 అడుగుల 5 అంగుళాలు నార్త్ కెరోలినా విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. అతను కుస్తీ పయిల్మాను ఇంతదాకా ఒక్క పోటీకూడా ఓడిపోలేదు

1986 నుంచి అమెరికాలో 275 పవునులమీద ఉన్న కుస్తీ పయిల్మానులని పోటీలో పాలుగొనరివ్వరుట



ఆస్ట్రియా అధ్యక్షుడు డా ఫ్రెడ్ సినోవాట్జ మార్చి 26న సతీ సమేతంగా ఢిల్లీ వచ్చారు. అణ్వాస్త్ర యుద్ధాన్ని నివారించడానికి, అమెరికా — రష్యాల మధ్య సమైాధ్యకి ఐటస్థ దేశాల సభ కృషిచెయ్యాలని ఆయన అన్నారు. ఆయన తమ భారతదేశ పర్యటనలో ప్రధానంగా మదర్ థెరెసాని దర్శించి, పేదప్రజల ఉపయోగంకోసం ఒక టన్ను బరువుగల ఔషధాలని ఆమెకి కానుకగా సమర్పించారు



అస్గర్ అలీ ఎంజినీర్ "బోరా" మహమ్మదీయ శాఖలోసంస్కరణల కోసం నిర్విరామంగా కృషి చేసేవారిలో ఒకరు ఆయన కృషిని వ్యతిరేకించే బోరా మత నాయకుడి అనుచరులు శ్రీ ఎంజనీర్‌ని ఎన్నోవిధాలుగా హింస పెడుతున్నా ఆయన లెక్క చెయ్యరు. (ఆగాఖాన్ ఒక ఇస్మయిలీ మహమ్మదీయ తెగకి అధిపతి. బోరా మతాధిపతి సైదేనా కూడా ఆగాఖాన్‌లాగే చాలా ధనవంతుడు..)

ఎమెస్కో ఇటీవలి విడుదలలు

వసుంధర
రాజు వెలసె రవియింట ... 10.00

'బిందు'
జీవనధార ... 12.00

కవనశర్మ
మారే మారని మనుష్యులు ... 12.00

కోమలాదేవి
ఉషస్సమయం సమీపించింది ... 12.00

త్రివేణి-శర్వాణి
తామరకొలను ... 12.00

వసుంధర
అమ్మ 12.00

మునిమాణిక్యం నరసింహారావు
దాంపత్యోపనిషత్తు ... 12.00

ఉమాశశి
రసవిపంచి ... 12.00

నండూరి పార్థసారథి
అనగనగా ఓ కథ ... 12.00

భానుమతీ రామకృష్ణ
అత్తగారి కథలు-1 ... 10.00
(పునర్ముద్రణ)

దగ్గరలోని పుస్తకవిక్రేతను అడగండి లేకుంటే తెప్పించమని చెప్పండి. వీలుకాదంటే మీకు కావలసిన పుస్తకాల ధరలో ఒక రూపాయి తగ్గించి M.O. చేయండి ఆ 1 రూ.కి వి.పి. పెట్టి పంపుతాము!

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
3237, రాష్ట్రపతి రోడ్,
సికింద్రాబాద్-3

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

జి. పి. ఎస్. – ఆదోని

పత్రికలో సమాధానాలు యిస్తున్నప్పటి నుంచి మీ రచనలు మార్కెట్‌లో కనబడడం లేదు. అవునా?

★ ఏం అలా అనుకుంటున్నారా ? ! అనారోగ్యంగా వుండి స్పీడు తగ్గించాను. ఆడాళ్లకీ హార్టు వుంటుందని కాస్త భయపెట్టాను.

మీ పొద్దు తిరుగుడు పూలుపై మీ అభిప్రాయం ?

★ ఇది మరీ బాగుంది ! ఎవరేనా తను రాసింది బాగులేదని అనుకోడం విన్నావా ?!

గణేశ్ – ఆదోని

మనిషికొక పార్టీ పెట్టుకుంటూ పోతున్నారు. పాలించడానికా ? భక్షించడానికా ?

★ పబ్బంగడుపుకొందుకు. ఎవరి సంస్థలు వారు పెట్టుకుని – సాహిత్య సేవలూ, సంఘ సేవలూ చేయగా లేనిది – రాజకీయ పార్టీ పెట్టి స్వంతానికి కాస్త అధికారం సంపాదించుకోవాలని ఆత్రపడడంలో తప్పేముంది ?

ఇ. పి. ఆర్. – పందిళ్ళపల్లి

ఆరుద్రగారు లండన్ వెళ్లారట ఎందుకు ?

★ రాణిగారిని చూడాలని కాదు! ఇండియా హౌస్ లైబ్రరీని హోలు మొత్తంగా జెరాక్సు చేసి తెద్దామని !

కె. ఎమ్. ఆర్. – బొమ్మనపల్లి

ఆడవాళ్లకు పెళ్లయేంత వరకు తండ్రి తరువాత భర్త, వృద్ధాప్యంలో పిల్లలు కవచంలా వుంటారెందుకు ?

★ ఆమె స్వేచ్ఛగా వూపిరి తీసుకుంటుందేమోనని కనిపెట్టి చూడడానికై వుంటుంది!

పి.ఎమ్. – కొటాలి

స్త్రీని నమ్మకు. స్త్రీని నమ్మినట్టు నటించు సుఖపడతావు అంటూంటాను. తప్పంటారా ?

★ తప్పకాదు. మిమ్మల్ని మీరు మోసగించుకోవడమే అవుతుందది! నమ్మడం/నమ్మించినట్లు నటించడంలో తేడా ఆడది గ్రహించలేదనుకోవడం – మీ అమాయకత్వం.

ఎమ్.ఆర్. – అక్కుపల్లి

నేను, యిటు సమాజంలోను, అటు ఇంటిలోను బాగా మోసపోయిన వ్యక్తిని...

★ అలా అని నిన్ను నువ్వు నమ్మించుకోవాలని చూస్తున్నావు తమ్ముడూ అంతే.

ఎల్.పి.ఆర్. – హైదరాబాదు

ఈ లంచాలయుగంలో ఇచ్చినవాడిది తప్పా? పుచ్చుకున్నవాడిది తప్పా ?

★ ఇద్దరిదీకాదు – ఎలా ఇవ్వాలో చేతకానివాడిది తప్పు !

ఎమ్. వి. కె. – ఉరవకొండ

మీరు ప్రశ్నలకు సమాధానాలు యిచ్చేవల్ల మీ అభిప్రాయం ?

★ ఏంలేదు. చదువుతూ – మీరు కాస్త పళ్లు కొరుకుతారని !

బి.ఎస్.ఎన్ ఆర్. – సీతారామపురం

ప్రేమకు చిరునామా, చెప్తారా ?

★ సింపుల్. కేరాఫ్ ప్రేమ !

నక్షత్రానికి నక్షత్రానికి నడుమ ఆకాశం ఎందుకండీ ?

★ నక్షత్రం మెరుపు నల్లని ఆకాశం లేకపోతే ఎలా తెలుస్తుంది ?

పి. ఎస్. ఎమ్. – బొంబాయి

నాకు మదర్ థెరెసాగారి చిరునామా కావాలి

★ మదర్ థెరెస్సా చిరునామా – ఎలా రాసినా అందుతుంది కేర్– సిస్టర్ ఆఫ్ ఛారిటీ కలకత్తా – అని రాసినా చేరుతుంది.

ఎస్. ఎస్. – భువనేశ్వర్

ఉద్యోగం పురుష లక్షణమా ? మరి అది లేనప్పుడు ?

★ అది వున్న అమ్మాయిని చూసి కట్నంతో సహా పెళ్లాడుదామని తయారవడం– కూడా పురుష లక్షణం కాదు

జి. ఎమ్. ఆర్. – హైదరాబాదు

'రాక్షసుడు' ఎలావుంది పేరు ?

★ గొప్ప హీరో కధ పేరులా వుంది. ఈసరికి బొంబాయిలో ఎవరో రిజిస్టరు చేసి వుంటారు !

ఎ. జి. – కరీంనగరు

నేను జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నాను. బాధలు పడుతున్నాను. నేను ఎవరినీ బాధపెట్టను. హాని చెయ్యను. కాని నన్నెందుకు అర్థం చేసుకోరు ?

★ పిల్లి కూడా ఎవరికీ హాని చేయదు. కాని ఉష్ అనరా ? రాయి విసరరా ? మెత్తని వాడిని చూస్తేనే–మొత్తబుద్ధి ! ★




కోల్గేట్ తాలూకు నమ్మకమైన ఫార్ములా మీ నోటి శ్వాస శుభ్రంగా, తాజాగా వుండేలా చేస్తుంది...
మీ పళ్లు ఆరోగ్యంగా, దృఢంగా వుండేలా చేస్తుంది.


ఎలాగో చూడండి:



మీ పళ్లలో ఇరుక్కుపోయిన ఆహారపు తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే సూక్ష్మజీవులు పెరుగుతాయి.



కోల్గేట్‌లోని అద్వితీయమైన శక్తి గల నురుగు లోతుగా చొచ్చుకుపోయి, హానికరమైన ఆహారపు తునకలనీ, సూక్ష్మజీవులనీ తొలగిస్తుంది.




ఫలితం: ఆత్మవిశ్వాసాన్నిచ్చే తాజా శ్వాస, దంతక్షయం నుండి రక్షణ, ఆరోగ్యమైన గట్టి పళ్లు.

గుర్తుంచుకోండి, ప్రతిసారీ భోజనం కాగానే కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో పళ్లు బ్రష్ చేసుకోండి. నోటి దుర్వాసన పోగొట్టుకోండి...దంతక్షయాన్ని ఎదుర్కోండి.

GK&E B82 86 TL,

దీని తాజా పిప్పరమెంట్ రుచి మీ కెంతో నచ్చుతుంది!



kiron/apco/84 g6